





తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

7-1-2024 ఆదివారం సంపుటి : 29 సంచిక : 338 పేజీలు : 10+4 వెల : 8.00



జమిలి ఎన్నికలపై సూచనలు ఇలివ్వండి: కోవింద్ కమిటీ 5లో

రాహుల్ యాత్ర లోగో.. స్లోగన్ ఆవిష్కరణ







# 3 క్లస్టర్లుగా తెలంగాణ

## 3వేల ఎకరాలకు ఒక ఫార్మా విలేజ్

## కొత్తగా సోలార్ పవర్ విధానం

## పెట్టుబడులను ఆహ్వానించేందుకు ఫ్రెండ్లీ పాలసీ

## పారిశ్రామిక వృద్ధికి మెగా పాలసీ రూపకల్పన

### సిఐఐ ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ సమావేశం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి6:** 2050 నాటికి తెలంగాణ అంతటా పారిశ్రామిక వృద్ధి జరగాలనే భవి ష్యత్తు లక్ష్యంతో మెగా మెస్టార్ పాలసీ రూపకల్పన చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. శనివారం సెక్రటేరియట్‌లో భారత పారిశ్రామిక సమాఖ్య(సిఐఐ) ప్రతిని ధులతో ఆయన సమావేశమయ్యారు. తెలంగాణ ప్రాంతం లో 1994 నుంచి 2004 వరకు పరిశ్రమల అభివృద్ధికి అనుసరించిన ఫార్ములా ఒక తీరుగా ఉంటే 2004 నుంచి 2014 వరకు అది మరో మెట్టుకు చేరుకుందని తెలిపారు. రాబోయే రోజుల్లో ఇది అత్యున్నత వృద్ధి దశకు(నెక్స్ట్ లెవల్ డెవలప్‌మెంట్) చేరుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందన్నారు.పరిశ్రమల అభివృద్ధికి..పెట్టుబడులను ఆహ్వా నించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త ఫ్రెండీ పాలసీని అనుసరిస్తుందన్నారు. పారిశ్రామిక అభివృద్ధి విషయంలో అపోహలు, అనుమానాలకు తావు లేదని అన్నారు. పారిశ్రా మికవేత్తలు తెలంగాణలో పెట్టే ప్రతి పైసా పెట్టుబడికి రక్షణ కల్పిస్తామని,అంతకంతకు విలువకూడా ఉంటుందని ముఖ్య మంత్రి భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ ప్రజల సంక్షేమం,గ్రామీణ ప్రాంతాల ప్రయోజనాలకే పెద్ద పీట వేస్తుందనే ఆలోచనలకు భిన్నంగా కొత్త పాలసీని తమ ప్రభుత్వం అనుసరిస్తుందని స్పష్టం చేశారు. హైదరాబాద్ ఒక్కచోటే పారిశ్రామిక అభివృద్ధి కేంద్రీకృతం కాకుండా తెలంగాణలోని అన్ని ప్రాంతాలు హైదరాబాద్ తరహాలోనే అభివృద్ధి చెందాలనే ఆకాంక్షను వ్యక్తపరిచారు. గ్రామీణ ప్రాంతాలకు పరిశ్రమలు విస్తరించాలనేది తమ లక్ష్యమని అన్నారు. నగరాలు,పట్టణాల్లో అభివృద్ధి ఫలాలు,పెట్టుబడు లతోనే గ్రామాలు,గ్రామీణ ప్రాంతాల సౌభాగ్యం, సంక్షేమం కూడా ముడిపడి ఉంటుందని అన్నారు. పారి శ్రామికంగా అన్ని రంగాలు అభివృద్ధి చెందేలా ≫2



# లాగ్రాంజ్ పాయింట్‌కు ఆదిత్య ఎల్-1

## శ్రీహరికోట నుంచి 127 రోజుల సుదీర్ఘ ప్రయాణం

## 15 లక్షల కిలోమీటర్లు ప్రయాణించి ఎల్1 పాయింట్‌కు..

## ఇది శాస్త్రవేత్తల పనితీరుకు గీటురాయి: ప్రధాని మోడీ

**శ్రీహరికోట (తడ), జనవరి 6 ప్రభాతవార్త:** ఆదిత్య ఎల్1 సూర్య పరిశోధనల కోసం ఇక ముందు తన ప్రతిభ చూపించనుంది. శనివారం సాయంత్రం లాగ్రాంజ్-1 పాయింట్‌కు ఆదిత్య ఎల్1 ఉపగ్రహం చేరుకుంది. ఇస్రో చరిత్రలో ఇది మరొక మైలురాయిగా జాతి మొత్తం శాస్త్రవేత్తలకు అభినందనలు చెబుతున్నారు. ఏకంగా 15 లక్షల కిలోమీటర్లు ప్రయాణించిన ఆదిత్య ఎల్1 127 రోజులు ప్రయాణించి శాస్త్రవేత్తలు నిర్దేశించిన ప్రదేశానికి చేరుకుంది. ఇక ఇది పరిశోధనలు చేయడమే మిగిలింది. సూర్య పరిశోధనల కోసం అంతరిక్ష శాస్త్రవేత్తలు రూపొందించిన ఆదిత్య ఎల్1 ఉపగ్రహాన్ని సెప్టెంబర్ 2న మన తెలుగు నేల శ్రీహరికోట నుంచి పిఎస్‌ఎల్‌వి సి57 రాకెట్ ద్వారా ప్రయోగించారు. ఆ రోజున భూమికి దగ్గర దూరం 235 కిలోమీటర్లు, భూమికి ఎక్కువ దూరం 19 వేల 530 కిలోమీటర్ల దూరంలోని దీర్ఘ వృత్తాకార కక్ష్యలో ఈ ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టారు. 1475 కిలోల బరువు ఉన్న ఆదిత్య ఎల్1లో ఏడు అత్యంత ఆధునిక శక్తివంతమైన ఉపకరణాలు అమర్చారు. ఈ ఏడు పేలోడ్ల బరువు 244 కిలోలు మాత్రమే. అయితే ≫2



### గోదావరి, కావేరి అనుసంధానికి

# అంచనా వ్యయం 74 వేల కోట్లు

## కేంద్రమంత్రి అధ్యక్షతన వచ్చే నెలలో సిఎంల సమావేశం

**హైదరాబాద్, జనవరి 6,ప్రభాతవార్త:** గోదావరి-కావేరి రెండు నదుల అనుసంధానికి రూ.74329 కోట్లు వ్యయం కాగలదని జాతీయ నీటి అభివృద్ధి సంస్థ ప్రాథమికంగా అంచనా వ్యయంను లెక్కగట్టింది. గోదావరి-కావేరి నది పరివాహక ప్రాంతాల రాష్ట్ర ముఖ్యమంత్రులతో కేంద్ర ≫2

# ఖజానాకు రూ.1.49 లక్షల కోట్ల రాబడి

## గత ఏడాది కంటే 15 శాతం పెరిగిన ఆదాయం

## బడ్జెట్ అంచనాల్లో 57.46% సాధన

## ప్రభుత్వానికి కాగ్ నివేదిక



**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఎనిమిది నెలల కాలానికి గాను తెలంగాణ రాష్ట్రం మిశ్రమ ఆర్థిక పనితీరును కనపర చింది. ఈ విధంగా రాబడి, మూలధనాన్ని కలిపి తెలంగాణ ప్రభుత్వ ఖజానాకు మొత్తంగా ≫2

# వచ్చే నెల నుంచి తెలంగాణ భవన్‌కు కెసిఆర్: హరీష్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి6:** బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు వచ్చే నెల(ఫిబ్రవరి)లో రోజూ తెలంగాణ భవన్‌కు వచ్చి కార్యకర్తలను కలుస్తారని, త్వరలోనే జిల్లాల్లోనూ పర్యటిస్తారని మాజీ మంత్రి హరీశ్‌రావు వెల్లడించారు. శనివారం హైదరాబాద్‌లో పెద్దపల్లి లోక్‌సభ నియోజకవర్గ ≫2





E-BOOK* TODAY AT WWW.MARUTISUZUKI.COM OR VISIT YOUR NEAREST MARUTI SUZUKI ARENA DEALERSHIP

AUTHORISED DEALERS: HYDERABAD: ACER: (TIRUMALGIRI) CALL: 9154073240. AUTOFIN: (BOWENPALLY) CALL: 040-67292222. JAYABHERI: (GACHIBOWLI) CALL: 8100823456, (UPPAL) CALL: 9281105815. PAVAN: (SERILINGAMPALLY) CALL: 7093711199. VARUN: (BEGUMPET) CALL: 040-44607676, (BANJARA HILLS) CALL: 040-44887676, (KUKATPALLY) CALL: 040-44587676, (VANASTHALIPURAM) CALL: 040-24029979, (GACHIBOWLI) CALL: 040-49497676. RKS: (SOMAJIGUDA) CALL: 9848898488, (MALAKPET) CALL: 9848898488, (SECUNDERABAD) CALL: 9848898488, (KUSHAIGUDA) CALL: 9848898488. MITHRA: (HIMAYATHNAGAR) CALL: 040-27634444, (MEHDIPATNAM) CALL: 7799884949. SAI SERVICE: (ERRAGADDA) CALL: 7331168888, (MIYAPUR) CALL: 7331168888. ADARSHA: (ATTAPUR) CALL: 8897973366, (KARMANGHAT) CALL: 8297576633. KALYANI MOTORS: (NACHARAM) CALL: 9100102157, (LB NAGAR) CALL: 9100102157. GEM MOTORS: (KONDAPUR) CALL: 9272506060. E-OUTLETS: SAI SERVICE: (SANGAREDDY) CALL: 7331168888. ADARSHA: (SIDDIPET) CALL: 9581656633. VARUN: (MEDAK) CALL: 9703656111. AUTOFIN: (MEDCHAL) CALL: 8885040034. PAVAN: (IBRAHIMPATNAM) CALL: 7093711199. TELANGANA STATE: SRI JAYARAMA: (MEHABUBNAGAR) CALL: 8096998841. WIN MOTORS: (WARANGAL) CALL: 8688828002. ADARSHA: (KARIMNAGAR) CALL: 9133308022, (WARANGAL) CALL: 7799790501. VARUN: (NIZAMBAD) CALL: 8462236236, (KARIMNAGAR) CALL: 0878- 2950555. PAVAN: (NALGONDA) CALL: 8790902131. E-OUTLETS: ADARSHA: (MANCHERIAL) CALL: 8886006633, (NIRMAL) CALL: 9133307720, (JAGITYAL) CALL: 8886776633, (GODAVARIKHANI) CALL: 8886556633, (ADILABAD) CALL: 7799784536, (JANGAON) CALL: 8886256633, (SIDDIPET) CALL: 9581656633. VARUN: (KAMAREDDY) CALL: 9966111132, (ARMUR) CALL: 9052022990, (KOTTAGUDEM) CALL: 9885260333. PAVAN: (MIRYALAGUDA) CALL: 8790902154, (KODADA) CALL: 8790902135. SRI JAYARAMA: (SHADNAGAR) CALL: 8096998841, (WANAPARTHY) CALL: 8096998841. MITHRA AUTO: (KHAMMAM) CALL: 8886063524. SAI SERVICE: (ZAHEERABAD) CALL: 7331168888.

*Terms and conditions apply. Creative Visualization. Black Glass on the vehicle is due to lighting effect. Features and accessories shown may not be part of standard fitment. Images used are for illustration purposes only **Ex – Showroom Price Delhi.



గుజరాత్ దేవభూమి ద్వారకా జిల్లాలోని ద్వారక ఆలయాన్ని శనివారం సందర్శించిన సుప్రీం చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ దంపతులు

# రూ.1.49 లక్షల కోట్ల రాబడి

≫ 1,49,316 కోట్ల రూపాయలు సమకూరాయి. వ్యయానికి సంబంధించి 1,14,746 కోట్ల రూపాయలుగా ఉంది. ఆదాయానికి సంబంధించి గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ప్రస్తుత సంవత్సరానికి ఏప్రిల్ నుండి నవంబరు నెల చివరి నాటికి రాష్ట్ర ఆదాయంలో 15 శాతం మేర పెరుగుదల నమోదైంది. గత 2022-23 ఆర్థిక సంవత్సరంలో నవంబరుకు 96,615.19 కోట్ల రూపాయలుగా ఉన్న రెవెన్యూ రాబడులు ప్రస్తుత 2023-24 సంవత్సరం ఇదే కాలానికి 1,11,141 కోట్ల రూపాయలకు పెరిగాయి. నెలలో రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర సర్కార్‌కు 14,526 కోట్ల రూపాయల మేర ఆదాయం సమకూరింది.

ఈ మేరకు కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నవంబరు నెలాఖరు వరకూ ఆర్థిక పరిస్థితులకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వానికి తాజాగా ఒక నివేదికను సమర్పించింది. ఈ నివేదికలోని అంశాలను పరిశీలిస్తే రాష్ట్ర మిశ్రమ ఆర్థిక తీరును ప్రతిబింబిస్తోంది. ఈ కాలానికి రాబాడి వసూళ్లు 50 శాతం మార్కు కంటే కొంచెం ఎక్కువగా ఉన్నాయి. అయితే బడ్జెట్ అంచనాల కంటే 88.17 శాతానికి చేరిన మూధనం అంచనాలను అధిగమించింది. ముఖ్యంగా ఆర్థిక రంగంలో మూలధన వ్యయంపై ప్రభుత్వం దృష్టి సారించినట్లు కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదికలో స్పష్టమైంది. నివేదిక ప్రకారం పన్ను రాబడి, గణనీయమైన పెరుగుదలతో 87,083 కోట్ల రూపాయలు, గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్ కింద 30,047.59 కోట్ల రూపాయలతో అగ్రస్థానంలో ఉన్నాయి. ఇక పన్నేతర ఆదాయం విషయానికి వస్తే గ్రాంట్స్ ఇన్ ఎయిడ్ కింద 19,524 కోట్ల రూపాయలు, విరాళాలుగా 4,532 కోట్ల రూపాయలుగా ఉన్నాయి. మూలధన వసూళ్లు 38,175 కోట్ల రూపాయలు సమకూరాయి. బడ్జెట్ అంచనాల్లో 88.17 శాతం, రుణాలు మరియు అడ్వాన్సుల రికరీ 4.03 కోట్ల రూపాయలు, రుణాలు, ఇతర అప్పులు రూపేణా 38,151 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం సేకరించింది. ఈ విధంగా రాబడి, మూలధనాన్ని కలిపి తెలంగాణ ప్రభుత్వ ఖజానాకు మొత్తంగా 1,49,316 కోట్ల రూపాయలు సమకూరాయి. బడ్జెట్ అంచనాల్లో దాదాపు 57.46 శాతం సాధించాయి.

గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో బడ్జెట్ అంచనాల్లో 50.22 శాతం మాత్రమే సాధించగా, ఈ సారి దాని కంటే 7.20 శాతం ఎక్కువ అధిగమించింది. కాగా ఖర్చుకు సంబంధించి రెవెన్యూ వ్యయం 1,14,746 కోట్ల రూపాయలుగా ఉంది. ఇందులో ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలు, తెచ్చిన అప్పులు, వాటి వడ్డీలు, పెన్షన్లు తదితర ముఖ్యమైన ఖర్చులు ఉన్నాయి. మూలధన వ్యయం 29,288 కోట్ల రూపాయలు కాగా, మూలధన ఖాతాపై వ్యయం 28,815 కోట్ల రూపాయలకు చేరుకుంది.

# అంచనా వ్యయం 74 వేల కోట్లు

≫ జలశక్తి మంత్రి గజేంద్ర షెకావత్ అధ్యక్షతన ఫిబ్రవరిలో సమావేశం జరపాలని సూత్రపాయంగా నిర్ణయించారు. జాతీయ నీటి అభివృద్ధి సంస్థ గోదావరి, కావేరి నదుల అనుసంధానంకు సంబంధించిన డిటేల్డ్ ప్రాజెక్టు రిపోర్టు త్వరలోనే ప్రభావిత రాష్ట్రాలకు పంపుతామని వర్తమానం ఆయా రాష్ట్రాలకు పంపింది. గోదావరి కావేరి అనుసంధానంపై డిపిఆర్ అద్యయనం చేయడానికి రాష్ట్రప్రభుత్వంకు తగిన గడువు ఇచ్చి జనవరి నెల చివరలో తొలుత రాష్ట్ర నీటి పారుదల ముఖ్యకార్యదర్శులులతో సమావేశం నిర్వహించబోతున్నట్లు కేంద్ర జలశక్తిశాఖ సంకేతాలు పంపారు. జాతీయ నీటి అభివృద్ధి సంస్థ హైదరాబాద్ విభాగంకు చేరిన డిపిఆర్‌లు త్వరలోనే ఆయా రాష్ట్రాలకు బట్వాడా చేసే అవకాశంవుంది. గోదావరి కావేరిల అనుసంధాన ప్రక్రియ ఐదేళ్ళలో ముగించాలనే లక్ష్యంతో కేంద్రజలశక్తి ఉంది. గోదావరినది కావేరితో అనుసంధానం చేయడం వల్ల ప్రతియేడు ప్రస్తుత కాలమానం ప్రకారం రూ.9824.49 కోట్ల మేరకు ఆదాయం సమకూరుతుందని అంచనా వేశారు. ఇచ్చంపల్లి వద్ద బ్యారేజీని నిర్మించడంతో కావేరి గోదావరి అనుసంధానం ప్రక్రియ షురూ అవుతుంది. దీనికి గాను రూ. 3381 కోట్లు వ్యయం చేయాల్సి వుంటుందని నీటిరంగ నిపుణులు అంచనకట్టారు. ఇక చత్తీస్‌ఘడ్ వినియోగించుకోని149 టిఎంసిల నీటిని కూడా కావేరికి తరలించాలని కేంద్రం ఆలోచిస్తున్నది.

ఒకవేళ చత్తీస్‌ఘడ్ 140 టిఎంసిలను వినియోగించుకుంటే మహానది నుంచి 230 టిఎంసిల నీటిని వయా గోదావరి ద్వారా కావేరికి తరలించాలని కార్యచరణ రూపొందించారు. గోదావరికావేరి అనుసంధానం సమావేశంకు ముందు గోదావరి యాజమాన్య బోర్డు సమావేశం కూడా జరుపాలని భావిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం గోదావరిపై నిర్మిస్తున్న ప్రాజెక్టుల వివరాల సమాచారం అందులో చేర్చి సమావేశంలో చర్చించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డిమాండ్‌చేస్తున్నది. ఎల్లంపల్లి బ్యారేజి పరిసర ప్రాంతాల్లో ఎత్తిపోతల పథకాలు, కుప్తి, ఎస్సారెస్పీ రెండో దశ వినియోగం, ఇందిరమ్మ వరద కాలువ, కాళేశ్వరం అదనపు టిఎంసిల నీటి వినియోగంపై చర్చించాలని ఆంధ్రప్రదేశ్ పట్టుబడుతోన్నది. గోదావరి నది యాజమాన్య బోర్డు కూడా తెలంగాణను ఈ సమాచారం ఇవ్వాలని ఆదేశించింది.

# ఎపికి ఎన్ఎస్‌పి నీరు విడుదల

## తాగునీటి అవసరాలకు 5 టిఎంసిలు

### కృష్ణా బోర్డు నిర్ణయంతో సాగర్ కుడికాలువకు జలకళ

**హైదరాబాద్,జనవరి6,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ తాగునీటి అవసరాల కోసం ఎన్ఎస్‌పి నుంచి ఐదు టిఎంసిల నీటిని విడుదల చేసేందుకు కృష్ణానది యాజమాన్య బోర్డు నిర్ణయించింది. కృష్ణానది యాజమాన్య బోర్డు గత అక్టోబర్‌లో 45 టిఎంసి నీటిని ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించినది. తెలంగాకు 35 టిఎంసిల నీటిని కేటాయించారు. త్రిసభకమిటీ సమావేశం లో అందుబాటులో వున్న నీటిని పంపిణీ చేయడంతో రెండు రాష్ట్రాల ఇంజనీర్ ఇన్ చీఫ్‌ల సంప్రదించిన తరువాత ఈ నిర్ణయం పై కెఆర్ఎంబి ఉత్తర్వులు జారీచేసింది. నవంబర్ నాటికే ఆంధ్రప్రదేశ్ తనకు కేటాయించిన వాటాను వాడుకోవడంతో నీటి విడుదల నిలిపివేశారు. దీనితో నవంబర్ 29 అర్థరాత్రి ఆంధ్రప్రదేశ్ పోలీసులు ఇరిగేషన్ అధికారులు ఎన్ఎస్‌పి డ్యామ్ సగం మేరకు ఆక్రమించి నీటిని విడుదల చేసుకున్నారు. ఐతే ఎన్ఎస్‌పి వద్ద పరిస్థితి అదుపు తప్పకుండా కేంద్ర ప్రభుత్వం సిఆర్‌పి బలగాలు మోహరించింది. టిఎస్ పోలీసులు కూడా ఎపి ప్రభుత్వంపై కేసుపెట్టింది.

శ్రీశైలం కోటాను సాగర్‌కు మళ్లించింది. ఉమ్మడి జలాశయాల నుంచి తెలంగాణకు ఆంధ్రప్రదేశ్‌లకు 80 టిఎంసిల నీటిని కేటాయించారు. శ్రీశైలం కేటాయించిన నీటిని వినియోగించుకోలేకపోయామని అందువల్ల నాగార్జున సాగర్ కుడి కాలువ నుంచి ఐదు టిఎంసి నీటిని విడుదల చేయాలని ఏపి కోరిక మేరకు బోర్డు అనుమతిఇచ్చింది. బోర్డు ఆర్థిక పరిస్థితిపై ఈనెల 12వ తేదిన అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి బోర్డు బడ్జెట్ 23.5కోట్ల రూపాయలు వ్యయం చేశారు. అందులో రూ.12.7కోట్లు వేతనాల కోసం చెల్లించారు.

ప్రస్తుతం బోర్డు వద్ద 22లక్షల రూపాయలు మాత్రమే ఉన్నాయి. కృష్ణానది యాజమాన్యం జనవరి వేతనాలు చెల్లించేందుకు నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్నది. నెలకు కోటి రూపాయలకు పైగా జీతాల కోసం వ్యయం చేయాల్సి వుంటుంది. కృష్ణా రివర్‌బోర్డు ఏర్పాటైన నాటి నుంచి ఇప్పటి వరకు రూ.45.63కోట్లు నిధులు రెండు రాష్ట్రాల నుంచి పొందింది. ఇప్పటి వరకు కెఆర్ఎంబి 45.45 కోట్ల రూపాయలు ఖర్చుచేశారు. ఇందులో ఏపి ఇచ్చింది రూ.24.91కోట్లు తెలంగాణ ఇచ్చింది రూ,19.71కోట్లు. ఈ సవంవత్సరం తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు కెఆర్ఎంబికి సకాలంలో నిధులు సమకూర్చడంలేదు. ఫలితంగా నిర్వహణ కష్టమైపోతున్నది. తెలంగాణ రూ.13.61కోట్లు, ఏపి రూ11.75కోట్ల రూపాయలు బోర్డుకు ఇవాల్సి వున్నా ఇవ్వలేదు. తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ ఇవ్వాల్సిన నిధులపై కూడా కెఆర్ఎంబి ఈనెల 12జరిగే వీడియోకాన్ఫరెన్స్ సమావేశంలో ప్రస్తావించే అవకాశం వుంది.

# లాగ్రాంజ్ పాయింట్‌కు ఆదిత్య ఎల్-1

≫ మిగిలిన ఉపగ్రహంలోని బరువు ఎక్కువ ద్రవ ఇంధనం. అంత ఎక్కువ ఇంధనం సమకూర్చడం వల్లనే అంతరిక్షంలో సూర్యుడి వైపు సుదీర్ఘ ప్రయాణం చేసే అవకాశం ఏర్పడింది. మొదట భూమి చుట్టూ, ఆ తర్వాత సూర్యుడి వైపు ఉపగ్రహం దూసుకెళ్లడానికి ఎప్పటికప్పుడు శాస్త్రవేత్తలు భూకేంద్రాల నుంచి ద్రవ ఇంజన్ మోటార్లను మండిస్తూ దూరం పెంచుకుంటూ పోయారు. అప్పట్లో ఈ ప్రయోగం తర్వాత ఏకంగా 15 లక్షల కిలోమీటర్ల సూర్య యానం సాధ్యమవుతుందా అన్న అనుమానాలు లేకపోలేదు. అయితే శాస్త్రవేత్తలు వీటన్నింటినీ అధిగమించి మరో సూపర్ సక్సెస్ సాధించారు. 2008లో మొదటి చంద్రయాన్, 2013లో మంగళయాన్, 2019లో రెండవ చంద్రయాన్ ప్రయోగించిన ఇస్రో గత ఏడాది జూలైలో చంద్రయాన్-3ని దిగ్విజయం చేసి ప్రపంచ రికార్డు సాధించారు. ఇప్పుడు ఆదిత్య ఎల్1తో మరోసారి ప్రపంచ అంతరిక్ష శాస్త్రవేత్తల దృష్టిని ఆకర్షించారు.

ఇస్రో తన ప్రయోగాలలో అతిపెద్ద అంతరిక్ష పరిశోధన సంస్థలకు ఏమాత్రం తీసిపోదని ఆదిత్య ఎల్1 ఇంకోసారి నిరూపించింది. ఈ నెల 1న పిఎస్ఎల్‌వి సి-58ను విజయవంతంగా ప్రయోగించిన ఇస్రో, వారంరోజులు తిరగకముందే ఆదిత్య ఎల్1ను క్షేమంగా లాగ్రాంజ్1 పాయింట్‌కు చేర్చి శభాష్ అనిపించుకుంది.

**భూకేంద్రాల నుంచి సక్రమంగా రైజింగ్ ఆపరేషన్లు**

శ్రీహరికోట నుంచి చంద్రయాన్-3ని గాని, ఆదిత్య ఎల్1 గాని విజయవంతంగా మన రాకెట్ల ద్వారా ప్రయోగించినప్పటికీ ఆ తర్వాత బెంగళూరు సమీపంలో ఉన్న అంతరిక్ష ప్రయోగశాలల నుంచి వాటి నియంత్రణ చర్యలు విజయవంతంగా చేపట్టారు. ఆదిత్య ఎల్1కు సంబంధించి కూడా ఈ 127 రోజుల సుదీర్ఘ ప్రయాణంలో ఎన్నో మార్లు పరిశోధనలు చేసి దిశ మారకుండా సూర్యుడి వైపు మళ్లించారు. అయితే అసలు సిసలైన లాగ్రాంజ్ పాయింట్‌కు చేర్చడానికి మరింత ఎక్కువగా శ్రమపడ్డారు. శనివారం సాయంత్రం అపోజి ద్రవ ఇంధన మోటార్‌ని మండించి లాగ్రాంజ్ పాయింట్ చుట్టూ ఉపగ్రహం పరిభ్రమించేలా చేయగలిగారు.

అక్కడ ఏమాత్రం సెకన్ల వ్యవధిలో తేడా జరిగినా ఈ ఉపగ్రహం నేరుగా సూర్యుడి వైపే దూసుకెళ్లి అక్కడి కాంతి ప్రభావానికి దగ్ధమయ్యే ప్రమాదం ఏర్పడి ఉండేది. అలా కాకుండా సూర్య పరిశోధనల కోసం ఒక పాయింట్ తీసుకొని అక్కడ ఉపగ్రహాన్ని చేర్చి దాని ద్వారా పరిశోధనలకు ఇస్రో శ్రీకారంచుట్టింది. ఇకపై ఈ ఉపగ్రహం, అందులోని శక్తివంతమైన ఉపకరణాలు ఐదేళ్ల పాటు సూర్య పరిశోధనలు చేస్తాయి. వాటిలో సౌర తుపాను సమయాన వెలువడే రేణువుల వల్ల భూమి మీద సమాచార వ్యవస్థకు అవరోధాలు ఏర్పడేటప్పుడు ముందుగా పసిగట్టి శాస్త్రవేత్తలకు అందిస్తుంది. ఫొటోస్ఫియర్, క్రోమోస్ఫియర్, సూర్యుడి వెలుపలి వలయంలోని కరోనాపై కూడా ఆదిత్య ఎల్1 సరికొత్త అధ్యయనాలు చేసి ప్రపంచ శాస్త్రవేత్తలకు కొత్త పాఠాలు నేర్పనుంది.

**ఇస్రో శాస్త్రవేత్తలకు ప్రధాని మోడీ అభినందనలు**

ఆదిత్య ఎల్1 నిర్ణీత లాగ్రాంజ్-1 పాయింట్‌కు చేరుకోవడంతో ప్రధాని నరేంద్రమోడీ ఇస్రో శాస్త్రవేత్తలను అభినందించారు. ఈ సూపర్ సక్సెస్‌కు కారణమైన ఇస్రో ఛైర్మన్‌తో పాటు ఇతర శాస్త్రవేత్తలను కూడా ఆయన ప్రశంసల జల్లులతో ముంచెత్తారు.

ఇస్రోకు ఇది ఒక మరపురాని ప్రయాణమని ఆయన పేర్కొంటూ భవిష్యత్‌లో సూర్యుడిపై విస్తారమైన పరిశోధనలు ఈ ఉపగ్రహం ద్వారా అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదిలావుంటే భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోటలో శనివారం సాయంత్రం శాస్త్రవేత్తలు ఆదిత్య ఎల్1 ప్రయోగ విజయాన్ని ఆస్వాదించారు. ప్రసార మాధ్యమాలకు అతుక్కుపోయి అది క్షేమంగా నిర్ణీత కక్ష్యకు చేరిన తర్వాత ఒకరినొకరు అభినందించుకున్నారు. వరుస విజయాలతో షార్ హుషారుగా మారింది.

# 3 క్లస్టర్లుగా తెలంగాణ

≫ ఫ్రెండ్లీ పాలసీని అమలు చేసేందుకు ఔత్సాహికులు, పారిశ్రామివేత్తలు సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ పాలసీలో భాగంగా తెలంగాణను మూడు క్లస్టర్లుగా విభజించనున్నట్లు తెలిపారు. హైదరాబాద్ అవుటర్ రింగ్ రోడ్డు(ఓఆర్ఆర్) లోపల అర్బన్ క్లస్టర్, ఓఆర్ఆర్ తర్వాత రీజినల్ రింగ్ రోడ్డు వరకు మధ్యలో ఉన్న ప్రాంత సెమీ అర్బన్ క్లస్టర్‌గా, రీజనల్‌రింగ్ రోడ్డు తర్వాత చుట్టూరా ఉన్న ప్రాంతాన్ని రూరల్ క్లస్టర్‌గా గుర్తించి పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. ఫార్మాసిటీ విషయంలో ప్రభుత్వానికి స్పష్టమైన ఆలోచనలు ఉన్నాయని తెలిపారు. ఫార్మాసిటీగా కాకుండా పార్మా విలేజీలను డెవలప్ చేస్తామన్నారు. ఓఆర్ఆర్‌పై 14 రేడియల్ రోడ్లు ఉన్నాయని, వీటికి 12 జాతీయ రహదారులు కనెక్టివిటీ ఉందని.. వీటికి అందుబాటులో ఉండేలా దాదాపు వెయ్యి నుంచి 3వేల ఎకరాలకో ఫార్మా విలేజీని అభివృద్ధి చేస్తామని అన్నారు. ప్రజల జీవనానికి ఇబ్బంది లేకుండా కాలుష్యం లేకుండా పరిశ్రమలతో పాటు స్కూల్స్, హాస్పిటల్స్, అన్ని మౌలిక సదుపాయాలుండేలా వీటిని డెవలప్ చేసే ప్రణాళికలను తమ ప్రభుత్వం రూపొందిస్తుందని అన్నారు. తెలంగాణలో ఐటీ, పార్మా, హెల్త్‌తో పాటు ఫుడ్ ప్రాసెసింగ్, స్పోర్ట్స్, అటోమొబైల్, ఆర్గానిక్ క్లస్టర్లుగా అక్కడ పరిశ్రమల ఏర్పాటు జరగాలని అన్నారు. రక్షణ రంగం, నావికా రంగానికి అవసరమైన పరికరాల తయారీ, ఉత్పత్తికి హైదరాబాద్‌లో అపారమైన అవకాశాలు ఉన్నాయని, పారిశ్రామికవేత్తలు వీటిపై దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. కొత్తగా సోలార్ పవర్ పాలసీని రూపొందిస్తామని, సోలార్ ఎనర్జి పరిశ్రమలకు తగిన ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు.

**ఎన్నికలు... రాజకీయాలు వేరు...**

అభివృద్ధిని వేరని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. దార్శనికతతో పారదర్శకమైన అభివృద్ధి తమ లక్ష్యంగా ఎంచుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పరిశ్రమల అభివృద్ధికి సహకరించదని, అపోహలు అవసరం లేదని ఎవరికి వారుగా తమకున్న అభిప్రాయాలు ఇతరులపై రుద్దవద్దని హితవు పలికారు. 24 గంటల పాటు తాను అఫీసు లేదా క్యాంపు కార్యాలయంలో అందరికీ అందుబాటులో ఉంటానని, తనతో మాట్లాడి నిర్ణయాలు తీసుకోవాలని పారిశ్రామికవేత్తలను, పెట్టుబడిదారులను ఆహ్వానించారు. తమతోనూ ప్రభుత్వ ప్రతినిధులు అయిన అధికారులతో మాట్లాడకుండానే తొందరపడి ఒక అభిప్రాయానికో, నిర్ణయానికో రావద్దని అన్నారు. రాష్ట్రంలో సుమారు 35లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారని, గత ప్రభుత్వం తరహాలో వీరిని తాము భారంగా భావించటం లేదని అన్నారు. వీరందరినీ పరిశ్రమల అభివృద్ధిలో పాలుపంచుకునే మానవ వనరులుగా భావిస్తున్నామని తెలిపారు. యువతీ యువకులకు స్కిల్స్ నేర్పించేందుకు స్కిల్ యూనివర్సిటీలను నెలకొల్పుతామని అన్నారు. స్కిల్ యూనివర్సిటీల్లో డిగ్రీలు పొందిన యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయని, పోటీ ప్రపంచంలో ఎక్కడైనా నిలదొక్కుకునే సామర్థ్యం వాళ్ల సొంతమవుతుందని అన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, ఐటి ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్, సిఎం స్పెషల్ సెక్రటరీ అజిత్‌రెడ్డి, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ ప్రతినిధులు సి.శేఖర్‌రెడ్డి, అనిల్‌కుమార్, డాక్టర్ మోహన్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, సుచిత్రా కె ఎల్లా, వనిత దాట్ల, రాజు, సంజయ్‌సింగ్, ప్రదీప్ ధోబాలే, శక్తిసాగర్, వై హరీష్ చంద్రప్రసాద్, గౌతమ్‌రెడ్డి, వంశీకృష్ణ గడ్డం, శివప్రసాద్ రెడ్డి రాచమల్లు, రామ్, చక్రవర్తి, షైక్ షామి ఉద్దీన్, వెంకటగిరి, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.



శనివారం రాజ్‌భవన్‌లో మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన సిఎం రేవంత్

## వారం - వర్జ్యం

తేది : 07-01-2024, ఆదివారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
బ.ఏకాదశి రా.12.47,విశాఖ రా.10.07
వ.రా.2.07-3.42
దు.సా.4.22-5.07, ఉత్తరాషాఢ కార్తె
శుభసమయం - ఉ.7.00-7.40
రాహుకాలం - సా.4.30-6.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** దీర్ఘకాలిక కోర్టుకేసుల నుండి బయటపడతారు. వృత్తి వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

**వృషభం:** కళా, రాజకీయ రంగాల వారు సన్మనాలు సత్కారాలు పొందుతారు. ధన,వస్తులాభాలు.

**మిథునం:** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. దూరప్రాంతాల నుండి విలువైన సమాచారం అందుతుంది.

**కర్కాటకం:** ఎంతోకాలంగా వేధిస్తున్న సమస్యలు తీరి, మానసిక ప్రశాంతత పొందుతారు. దైవదర్శనం.

**సింహం:** కీలక నిర్ణయాలలో స్వంత ఆలోచనలు శ్రేయస్కరం. ఉద్యోగులలో ఇంక్రిమెంట్లు పొందుతారు.

**కన్య:** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తిచేస్తారు. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది.

**తుల:** వృత్తివ్యాపారాలలో ఆటుపోట్లు ఎదురై చికాకులు పెడతాయి. ప్రయాణాలు వద్దు.

**వృశ్చికం:** అన్ని పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్విఘ్నంగా జరుగుతాయి. వస్తు కొనుగోలు.

**ధనుస్సు:** ఆర్థికపరమైన ఇబ్బందులు తొలుగుతాయి. నూతన అవకాశాలు లభిస్తాయి.

**మకరం:** దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడతారు. రుణ వత్తిడులు తొలుగుతాయి.

**కుంభం:** సోదరుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. వాహన కొనుగోలు యత్నాలు ఫలిస్తాయి.

**మీనం:** ప్రముఖులతో ముఖ్య విషయాలపై ఉత్తర ప్రత్యుత్తరాలు సాగిస్తారు. ధనలాభం పొందుతారు

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోం, హైదరాబాద్

# వచ్చే నెల నుంచి తెలంగాణ భవన్‌కు కెసిఆర్

≫ సన్నాహక సమావేశం నిర్వహించారు. శాసనసభ ఎన్నికల్లో పార్టీ ఓటమిని సమీక్షిస్తూనే లోక్‌సభ ఎన్నికల సన్నద్దత, కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా హరీశ్ మాట్లాడుతూ కెసిఆర్ కోలుకుంటున్నారని, త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజల మధ్యలోకి వస్తారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం రద్దులు, వాయిదాలు అన్నట్టుగా నడుస్తోందని, బిఆర్ఎస్ కార్యకర్తలపై కక్ష సాధింపు చర్యలకు దిగితే ఊరుకోమని, ఎమ్మెల్యేలమంతా బాధితుల వద్దకు వెళ్లి ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని, తెలంగాణ ఉద్యమంలో రాజీనామాలు చేశామే తప్ప రాజీపడలేదన్నారు. ప్రభుత్వ తీరు చూస్తుంటే ఏడాదిలోనే ప్రజల నుంచి తిరుగుబాటు తప్పదనిపిస్తోందన్నారు. ఇంకా రైతుబంధు వేయలేదని, ఇలా అయితే రైతు వ్యవసాయం ఎలా చేయాలని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల ఓటమి స్పీడ్ బ్రేకర్ మాత్రమేనని, తొలిసారి ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నామన్నారు. మన సత్తా ఏమిటో చూపిద్దామని, పెద్దపల్లి పార్లమెంట్ స్థానాన్ని కైవసం చేసుకునేందుకు కార్యకర్తలు సమిష్టిగా పని చేయాలన్నారు. ఎవరూ అధైర్యపడొద్దని, మున్ముందు మళ్లీ మంచి రోజులు వస్తాయన్నారు. కార్యకర్తల మనోభావాలకు అనుగుణంగా పార్టీ నడుస్తుందని వెల్లడించారు. కార్యక్రమంలో కడియం శ్రీహరి, ప్రశాంత్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, జగదీశ్‌రెడ్డితో పాటు పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలోని ప్రజాప్రతినిధులు, నేతలు పాల్గొన్నారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:06/01/24

DAY - SINGAM SERIES Dr No:220
1st Prize Rs.100000/- 875595
2nd Prize Rs.7000/- 38018
3rd Prize Rs.3500/-
14042 20951 30931 48377 62925
67543 67617 70343 79669 89047
4th Prize Rs.200/-
0668 2200 2227 2766 2818 3878 3897
4810 6938 9328
5th Prize Rs.100/-
0420 1041 2069 3813 4290 4300 5193
5517 5572 7634
6th Prize Rs.50/-
0068 1253 2905 3653 5183 6825 8883
0072 1287 3018 3690 5399 6859 8939
0094 1488 3022 3723 5438 7244 8967
0104 1696 3063 3953 5461 7715 9003
0121 1985 3070 4025 5477 7843 9160
0122 2057 3074 4436 5480 7967 9238
0221 2127 3086 4482 5531 8324 9339
0605 2170 3120 4509 6068 8467 9353
0611 2299 3134 4584 6392 8538 9361
0647 2387 3152 4642 6401 8711 9994
0698 2515 3283 4687 6456 8712
0760 2643 3306 4886 6488 8811
0780 2698 3426 5017 6601 8833
0781 2739 3446 5018 6642 8850
1247 2827 3581 5164 6677 8851

DAY - KUIL SERIES Dr No:220
1st Prize Rs.100000/- 936145
2nd Prize Rs.7000/- 94878
3rd Prize Rs.3500/-
01568 11244 13243 25615 36379
64986 70757 91391 97025 98096
4th Prize Rs.200/-
0016 0068 0566 1023 1508 2426 2897
4007 6517 8462
5th Prize Rs.100/-
0342 0427 1923 2125 2718 2900 4891
5549 7210 7264
6th Prize Rs.50/-
0232 1460 3454 4479 6836 8297 9303
0235 1537 3490 4822 7083 8359 9333
0239 1629 3699 4902 7184 8361 9375
0318 1774 3807 4942 7211 8490 9416
0547 1892 3817 4953 7245 8514 9518
0562 1994 4014 4970 7357 8580 9568
0704 1996 4020 5043 7613 8583 9594
0726 2055 4105 5096 7644 8629 9688
0862 2309 4238 5130 7658 8642 9719
0895 2761 4239 5135 7862 8771 9812
0898 2840 4343 5679 7903 8794
1045 2993 4368 5787 7944 8861
1121 3267 4421 6230 8132 9004
1151 3345 4469 6440 8254 9229
1227 3387 4478 6504 8272 9266

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:06/01/24

DAY - ROSA SERIES Dr No:220
1st Prize Rs.100000/- 328270
2nd Prize Rs.7000/- 46233
3rd Prize Rs.3500/-
04264 09183 31779 33166 44844
47925 57457 60746 66545 78376
4th Prize Rs.200/-
1951 2695 5044 5566 6007 6521 7320
8130 9374 9892
5th Prize Rs.100/-
0330 2454 2903 3099 4599 5630 6862
8533 9096 9852
6th Prize Rs.50/-
0206 1562 3089 4884 6763 7970 8945
0321 1567 3232 5024 6777 8024 8964
0559 1609 3304 5045 6803 8036 9483
0678 1617 3314 5157 6846 8063 9524
0688 1870 3368 5234 6859 8133 9603
0721 1954 3677 5312 6897 8158 9638
0740 2054 3736 5457 7091 8163 9745
0760 2100 3823 5642 7226 8396 9775
0799 2112 3938 5976 7336 8434 9849
0878 2252 4079 6068 7433 8458 9974
1033 2389 4149 6082 7510 8473
1124 2791 4369 6277 7575 8511
1262 2877 4615 6297 7596 8691
1317 3044 4625 6347 7608 8692
1560 3058 4804 6658 7809 8932

DAY - DEAR SERIES Dr No:220
1st Prize Rs.100000/- 283399
2nd Prize Rs.7000/- 08474
3rd Prize Rs.3500/-
15604 22459 32602 36166 40022
50457 52793 67999 87351 96440
4th Prize Rs.200/-
0132 0767 0780 1957 2664 2849 5883
6952 7014 8398
5th Prize Rs.100/-
0209 0710 0801 1889 4081 4883 5301
6808 8009 8619
6th Prize Rs.50/-
0148 1512 2605 4511 5978 7649 9267
0227 1609 2846 4575 6225 7714 9278
0352 1842 2865 4758 6340 7800 9342
0379 1853 2923 4761 6388 7869 9433
0399 1887 2948 4820 6422 7960 9655
0423 1918 2995 4881 6667 8088 9661
0651 1934 3131 4982 6668 8247 9732
0756 2002 3193 5024 6816 8434 9787
0792 2099 3625 5095 6923 8460 9815
0968 2135 3698 5127 7034 8640 9943
1060 2307 3804 5228 7162 8665
1265 2348 3842 5293 7190 8917
1335 2372 4040 5464 7229 8946
1350 2409 4359 5534 7362 9069
1446 2572 4420 5935 7519 9200

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:06/01/24

DAY - THANGAM SERIES Dr No:220
1st Prize Rs.100000/- 727728
2nd Prize Rs.7000/- 04764
3rd Prize Rs.3500/-
11199 24124 27611 35095 35600
42161 45439 60017 70250 99106
4th Prize Rs.200/-
0254 0563 1209 3881 6492 7119 7719
7940 8113 8186
5th Prize Rs.100/-
0124 1086 4726 7331 7578 8244 8314
8611 9303 9362
6th Prize Rs.50/-
0130 1817 3027 5329 6556 7941 9218
0252 1842 3233 5445 6562 8125 9449
0284 1982 3471 5736 6634 8177 9490
0296 2056 3544 5797 6679 8198 9649
0331 2234 3652 5860 6873 8253 9709
0516 2453 4157 5873 7005 8265 9727
0814 2486 4221 5972 7058 8380 9768
0861 2490 4423 6028 7088 8516 9882
0887 2495 4441 6057 7269 8565 9922
0950 2612 4486 6059 7304 8838 9978
1028 2678 4584 6065 7419 8850
1235 2766 4616 6342 7437 8855
1333 2792 4663 6362 7826 8933
1743 2895 4713 6372 7832 8967
1804 2930 4755 6421 7926 9195

DAY - VAIRAM SERIES Dr No:79
1st Prize Rs.50000/- 532602
2nd Prize Rs.7000/- 64732
3rd Prize Rs.3500/-
28647 34586 36101 36183 44913
52521 57795 69451 84115 99267
4th Prize Rs.200/-
2478 5279 5461 5637 6025 6897 7155
8348 8908 9376
5th Prize Rs.100/-
0458 2751 3184 3433 4111 6407 6723
8297 8929 9103
6th Prize Rs.50/-
0054 1606 3627 4949 6602 7981 9063
0114 2070 3816 5039 6639 7990 9129
0181 2088 3925 5081 6754 8016 9201
0382 2387 3961 5137 6884 8069 9378
0441 2462 3970 5300 6913 8164 9425
0444 2493 4069 5325 7009 8196 9439
0450 2574 4071 5465 7266 8564 9708
0901 2612 4107 5585 7313 8590 9765
0960 2807 4188 5610 7437 8629 9766
1057 2903 4358 5922 7439 8784 9835
1189 2946 4396 5932 7506 8903
1247 2973 4467 6008 7598 8924
1266 3086 4660 6239 7646 8996
1347 3410 4780 6405 7679 9045
1423 3416 4845 6427 7744 9059

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:06/01/24

DAY - NALLANERAM SERIES Dr No:220
1st Prize Rs.50000/- 155100
2nd Prize Rs.7000/- 29327
3rd Prize Rs.3500/-
05187 15977 33837 38615 58192
70746 74968 86301 90783 94012
4th Prize Rs.200/-
0258 0441 0782 1812 2606 4579 6069
6207 6966 9819
5th Prize Rs.100/-
0671 2106 3485 3704 3935 4502 4550
6346 7773 9318
6th Prize Rs.50/-
0014 0793 2179 3656 6127 7425 8848
0073 0880 2232 3767 6208 7568 8893
0101 0934 2239 3844 6269 7640 9091
0142 1180 2294 4037 6336 7793 9230
0163 1266 2414 4192 6375 7880 9468
0189 1312 2473 4300 6473 8238 9710
0266 1343 2701 4407 6488 8243 9727
0295 1344 2938 4601 6655 8295 9893
0408 1517 3021 4641 6865 8319 9912
0416 1543 3051 4749 6876 8343 9931
0431 1599 3131 4877 7037 8428
0481 1603 3330 5024 7190 8670
0556 2030 3447 5101 7194 8673
0605 2103 3478 5564 7232 8710
0734 2125 3536 5680 7394 8718

DAY - MANI SERIES Dr No:79
1st Prize Rs.50000/- 468588
2nd Prize Rs.7000/- 51174
3rd Prize Rs.3500/-
15556 26221 56108 58273 60069
60428 61611 72011 77644 95369
4th Prize Rs.200/-
1151 2816 2849 4961 5520 6762 7425
7539 7821 9667
5th Prize Rs.100/-
0619 2319 2719 3017 3737 3758 4127
5469 8015 8611
6th Prize Rs.50/-
0003 1284 2353 4781 5954 7483 8991
0005 1326 2452 4829 6076 7515 9212
0054 1378 2490 4966 6321 7550 9229
0159 1500 3116 4997 6329 7866 9245
0162 1528 3126 5009 6405 7969 9300
0198 1554 3253 5147 6407 8261 9320
0393 1636 3260 5298 6419 8316 9409
0512 1710 3289 5354 6421 8377 9441
0640 1711 3455 5386 6436 8410 9625
0641 1744 3720 5576 6595 8492 9709
0713 1772 3729 5680 7004 8527
0785 1823 4099 5738 7190 8630
0813 2032 4422 5742 7227 8771
0876 2085 4424 5801 7289 8875
1009 2213 4554 5946 7472 8958

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:06/01/24

DAY - KUMARAN SERIES Dr No:220
1st Prize Rs.50000/- 653823
2nd Prize Rs.7000/- 73724
3rd Prize Rs.3500/-
20475 30308 40786 44707 45717
60805 62954 77056 78020 91203
4th Prize Rs.200/-
1345 2583 3391 3572 3754 4763 6038
7312 7564 9171
5th Prize Rs.100/-
0107 0376 1033 1094 1817 3085 4000
6074 6617 9724
6th Prize Rs.50/-
0142 2034 3781 5755 6787 8038 8893
0221 2059 3948 5864 7057 8040 9022
0270 2281 4040 5880 7143 8041 9109
0484 2346 4223 6046 7200 8042 9152
0598 2646 4343 6132 7301 8089 9298
0892 2779 4547 6212 7455 8240 9368
0953 2829 4632 6280 7491 8266 9652
1200 2981 4812 6312 7519 8289 9728
1216 3020 4846 6401 7635 8325 9952
1296 3339 4974 6493 7788 8333 9975
1502 3464 5076 6522 7843 8348
1553 3574 5438 6525 7858 8392
1598 3680 5513 6580 7910 8394
1757 3713 5531 6676 7974 8702
1857 3726 5577 6773 8007 8755

DAY - VISHNU SERIES Dr No:220
1st Prize Rs.50000/- 248390
2nd Prize Rs.7000/- 76317
3rd Prize Rs.3500/-
07421 08293 20627 28750 30130
38846 66392 70624 72023 76366
4th Prize Rs.200/-
2479 2500 4191 4743 5786 5917 6692
8374 8485 9969
5th Prize Rs.100/-
1866 2868 3175 4213 5210 5505 5983
7275 8185 9425
6th Prize Rs.50/-
0056 1395 3220 4786 6042 7337 9124
0061 1744 3259 4832 6096 7439 9175
0329 1872 3284 4955 6194 7468 9214
0357 2068 3325 5007 6209 7648 9421
0403 2105 3426 5138 6324 7844 9438
0442 2180 3604 5157 6442 8061 9588
0460 2184 3633 5188 6491 8203 9680
0743 2215 3645 5360 6530 8308 9913
0779 2286 3654 5506 6637 8442 9933
0781 2292 3782 5606 6786 8571 9980
1067 2474 4120 5738 6960 8649
1206 2514 4373 5755 7164 8754
1276 2601 4376 5823 7187 8811
1286 2716 4514 5982 7225 8883
1370 3042 4677 6028 7291 8890

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:06/01/24

SWARNALAXMI SERIES Dr No:220
1st Prize Rs.50000/- 657292
2nd Prize Rs.7000/- 68939
3rd Prize Rs.3500/-
13234 13715 24309 24926 35791
46153 57866 79412 81739 92490
4th Prize Rs.200/-
0040 0882 2716 3031 3087 3354 3672
5812 7823 8063
5th Prize Rs.100/-
2031 3987 4175 6679 7235 7745 8259
8478 9272 9783
6th Prize Rs.50/-
0051 1676 3369 5097 5959 7968 8808
0167 1850 3498 5102 5996 7985 8815
0266 1897 3530 5147 6028 8033 8940
0288 2020 3598 5208 6049 8065 9179
0507 2142 3674 5290 6286 8204 9558
0538 2206 3717 5313 6563 8326 9574
0590 2262 3881 5332 6653 8338 9599
0658 2579 4057 5420 6715 8365 9655
0662 2644 4342 5424 6780 8472 9945
0839 2674 4346 5538 6954 8494 9965
0950 2958 4415 5558 7414 8505
1033 3004 4430 5636 7757 8703
1324 3006 4821 5789 7759 8732
1370 3053 4913 5877 7801 8759
1487 3335 5020 5933 7939 8797

DAY - LION SERIES Dr No:79
1st Prize Rs.50000/- 256517
2nd Prize Rs.7000/- 45865
3rd Prize Rs.3500/-
12736 23547 34172 45640 56299
56942 67267 78430 89438 91570
4th Prize Rs.200/-
0536 2940 4440 4640 4709 5663 5948
7461 7544 9257
5th Prize Rs.100/-
0210 1330 4739 4968 5730 7000 7519
9466 9565 9605
6th Prize Rs.50/-
0181 1571 3277 4526 6278 7977 9260
0262 1685 3312 4592 6321 8063 9266
0460 1822 3498 4729 6337 8099 9393
0612 1846 3610 4838 6509 8133 9446
0765 2386 3720 4876 6637 8164 9515
0886 2420 3991 4935 6714 8290 9521
1080 2522 4024 5007 6808 8313 9615
1133 2534 4030 5019 6946 8365 9621
1232 2590 4070 5366 7206 8839 9640
1312 2781 4146 5472 7490 8856 9784
1400 2943 4303 5551 7532 8954
1412 3091 4317 5569 7567 9074
1420 3139 4397 5579 7638 9109
1444 3192 4415 5684 7712 9168
1564 3259 4496 5875 7730 9188

# గచ్చిబౌలిలో అపహరణకు గురైన సురేందర్ క్షేమం

## పోలీసుల అదుపులో ముగ్గురు కిడ్నాపర్లు?

## కిడ్నాప్‌లో బాధితుడి చెల్లెలి పాత్రపై అనుమానాలు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), జనవరి 6, ప్రభాతవార్త:** గచ్చిబౌలిలో కిడ్నాప్‌నకు గురైన ప్రైవేటు ఉద్యోగి సురేందర్ క్షేమంగా కిడ్నాపర్ల నుంచి బయటపడ్డాడు. శుక్రవారం సాయంత్రం కర్నూలు జిల్లా ఆత్మకూరు వద్ద అటవీ శాఖ సిబ్బంది సహాయంతో సురేందర్ కిడ్నాపర్ల చెర నుంచి ప్రాణాలతో బయటపడ్డాడు. అనుమానిత కారును ఆటవీ సిబ్బంది ఆపి తనిఖీ చేస్తుండగా, సురేందర్ హెల్ప్ అని అరవడంతో కారులోని సురేందర్‌ను వారు రక్షించారు. ముగ్గురు కిడ్నాపర్లు సైతం పోలీసుల చేతికి చిక్కినట్లుగా తెలుస్తోంది. మరోవైపు సురేందర్ సోదరిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం. రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ ఘటన వివరాలిలా ఉన్నాయి. నల్గొండ జిల్లాకు చెందిన గుర్రం సురేందర్(35) నగరంలోని కెపిహెచ్‌బి 6వ ఫేజ్‌లో ఉంటూ సాఫ్ట్‌వేర్ సంస్థలకు బ్యాక్‌ఎండ్‌లో పనిచేస్తున్నాడు. గురువారం సాయంత్రం తన సోదరి నిఖితను కలిసేందుకు ఖాజాగూడ చెరువువద్దకు వచ్చిన సురేందర్‌ను కారులో వచ్చిన నలుగురు కిడ్నాప్ చేశారు. రాత్రి 7గంటలకు నిఖిత రాయదుర్గం పోలీసులకు పిర్యాదు చేయడంతో కిడ్నాప్ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. దీంతో పోలీసులు 6 ప్రత్యేక బృందాలతో సురేందర్ కోసం గాలింపు చేపట్టారు. మరోవైపు సురేందర్ ఖమ్మంలో ఉన్న భార్య మణికి వాట్సాప్ కాల్‌చేసి పిర్యాదును వెనక్కు తీసుకోవాలని, లేదంటే తాను ఇంటికి రానని చెప్పినట్లు వార్తలు బయటకు రావడంతో ఈ విషయం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కిడ్నాపర్లు సురేందర్ భార్యకు ఫోన్ చేసి 2 కోట్లు డిమాండ్ చేసిన విషయం తీవ్రచర్చనీయాంశంగా మారింది. సురేందర్‌ను కిడ్నాప్ చేసిన నలుగురు వ్యక్తులు శుక్రవారం సాయంత్రం శ్రీశైలం రహదారిలో కారులో తీసుకువెళ్తుండగా, ఆట సిబ్బంది కారును అడ్డుకుని ఆనుమానస్పదంగా కనిపించడంతో నిలిపివేశారు. అదే సమయంలో కారులో నుంచి సురేందర్ హెల్ప్ అని అరవడంతో ఆటవీ సిబ్బంది అప్రమత్తమై సురేందర్‌ను రక్షించారు. ఇప్పటికే సురేందర్ క్షేమంగా ఇంటికి చేరగా, కిడ్నాపర్లలో ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకొని నగరానికి తీసుకువచ్చారు. పారిపోయిన మరొకరి కోసం పోలీసులు గాలింపు ముమ్మరంచేశారు. సురేందర్ సోదరి నిఖితను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లుగా విశ్వసనీయ సమాచారం.కిడ్నాప్ వ్యవహారంలో నిఖిత కీలకపాత్రపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సురేందర్ కిడ్నాప్ విషయంలో పోలీసులు వివరాలు బయట పెట్టకపోగా, ఆదివారం మీడియా సమావేశం ఏర్పాటుచేసి పూర్తివివరాలు వెల్లడించే అవకాశం ఉం దని తెలుస్తుంది.

# ప్రజాసంక్షేమానికే పాటుపడుతున్న కాంగ్రెస్ సర్కారు

## రాజకీయాలకతీతంగా అభివృద్ధికి సహకరించాలి

## విద్య, వైద్యంపైనే ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

## వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ


రుస్తుంపేటలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి దామోదర రాజనర్సింహా తదితరులు

**నర్సాపూర్, జనవరి 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శనివారం నర్సాపూర్ మండల పరిధిలోని రుస్తుంపేటలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరు కాగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ రమేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ఆరు గ్యారంటీ పథకాలను ప్రవేశ పెట్టిందన్నారు. ఈపథకాలకు అర్హులైన అభ్యర్థుల కోసం ప్రజా పాలన కార్యక్రమాన్ని గత నెల 28 నుండి ఈ నెల 6 వరకు నిర్వహించి అర్హులైన ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఒక కోటి 8 లక్షల పైచిలుకు దరకాస్తులు స్వీకరించినట్లు తెలిపారు.ప్రభుత్వ యంత్రాంగం. జిల్లా కలెక్టర్లు పార్టీల కతీతంగా అర్హులైన లబ్దిదారులందరికి సంక్షేమ పథకాలు అందించేం దుకు కృషి చేయాలన్నారు.ఈ వ్యవస్థలో పార్టీలు మారుతున్న ప్రభుత్వ వ్యవస్థ అలాగే ఉంటుందన్నారు. అందుకోసం ప్రతి ఒక్కరు పార్టీల కతీతంగా అభివృద్ధికి సహకరించాలన్నారు. ముఖ్యంగా ప్రజలకు విద్య వైద్యం అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుం టుందని ఆయన తెలియ జేశారు.ప్రజల సంక్షేమం కోసం ఈ ఆరు గ్యారంటీ పథకాల నిరంతర ప్రక్రియలా కొనసాగుతుందన్నారు. అభయ హస్తం కింద మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి, గృహలక్ష్మి వంటి పథకాలు కచ్చితంగా అమలు చేసి తీరుతామన్నారు. అయితే మెదక్ జిల్లాను సిరిసిల్లా జోన్‌లో కలపడం వల్ల ఇక్కడి ప్రాంత ఉద్యోగులకు, నిరుద్యోగులకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఈ జోన్‌ను మార్చి వేసి మెదక్ జిల్లాను చార్మినార్ జోన్‌లో కలుపాలని అనేక వినతులు వచ్చాయన్నారు. మెదక్ జిల్లాను చార్మినార్ జోన్‌లో కలిపేందుకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చూస్తానన్నారు. అనంతరం ఎమ్మెల్యే సునీతారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రజల సంక్షేమ కార్యక్రమాలకు తన వంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందని అన్నారు. ఈ మేరకు నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంక్, డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ఆమె మంత్రిని కోరారు. కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ ఇప్పటి వరకు వచ్చిన దరఖా స్తులను ఆన్‌లైన్‌లో పొందుపరుస్తామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలోఎంపిపి జ్యోతి సురేశ్‌నాయక్, జడ్పిటీసి బాబ్యానాయక్, జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మాజీ గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్,ఆర్డీవో శ్రీనివాసులు, డిఆర్‌డివో శ్రీనివాస్,తహశీల్దార్ కమలాద్రి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# రైతుబంధుతో సబ్సిడీలు బంద్.. అన్నదాతకు మోసం

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** రైతుబంధు పథంక పేరుతో రైతులకు అందిచే వివిధ సబ్సిడీలను ఆధునిక యంత్రపనిముట్లను సరఫరా చేయకుండా గత టిఆర్‌ఎస్ పాలకులు అన్నదాతను మోసగించారని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర చైర్మన్ అన్వేష్‌రెడ్డి ఆరోపించారు గాంధీభవన్‌లో విలేఖ రులతో ఆయన మాట్లాడుతూ పంటబీమా పథకం అమలు చేయకపోవడంతో ప్రకృతి వైపరిత్యాలు సంభవించి రైతులు అన్యాయంకు గురైనరోజున ఒక్కనాడు కూడా అటువైపు కన్నెతి వారి బాధలు చూడని కెటిఆర్, నిరంజన్‌రెడ్డిలు ఇప్పుడు నీతులు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. రుణమాఫి గురించి ఇప్పుడు మాట్లాడుతున్న ఆనాటి మాజీమంత్రులు గడిచిన ఐదు సంవత్సరాలుగా మీ నిర్వాకం వల్ల రైతులు వడ్డీలు పెరిగి ఇబ్బంది పడ్డ విషయం మరిచారా అని అన్వేష్‌రెడ్డి నిలదీశారు. దేశవ్యాప్తంగా ఏకకాలంలో రైతులకు రుణమాఫి చేసిన ఘనత కాంగ్రెస్‌దేనని ఆయన చెప్పారు. దేశంలో వ్యవవసాయం బాగుపరిచేందుకు మొదటి పంచవర్షప్రణాళిక జవహర్‌లాల్ నెహ్రూ అమలు పరిచారు. హరితవిప్లవం తీసుకొని రావడానికి నాణ్యతకలిగిన డ్యామ్‌లు బాక్రానంగల్ నుంచి పోచంపాడు వరకు కట్టింది కాంగ్రెస్ పార్టీయే నేటికి మన కళ్ళ ముందు నాగార్జునసాగర్, పోచంపాడు, శ్రీపాద ఎల్లంపల్లి వంటి కాంగ్రెస్ ప్రాజెక్టులు చెక్కుచెదరకుండా దుర్గంలా వున్నాయి. మీరు కట్టిన కాళేశ్వరం పేకమేడలా కూలిపోతున్నది కాంగ్రెస్ అంటేనే నాణ్యతకు ట్రేడ్‌మార్క్ అని ఆయన అన్నారు. రైతులపై ప్రేమ వుంటే లిక్కర్ టెండర్ ముందే పిలిచి మూడు నెలల ముందే రైతుబంధు ఎందుకు బ్యాంకు ఖాతాలో వేయలేదని ఆయన ప్రశ్నించారు.

## రైతుకు మొండిచెయ్యి చూపింది బిఆర్‌ఎస్ ప్రభుత్వమే

## దేశవ్యాప్తంగా ఏకకాలంలో రైతు రుణమాఫీ ఘనత కాంగ్రెస్‌దే: కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర చైర్మన్ అన్వేష్‌రెడ్డి


BEFORE THE HONE'BLE DEBTS RECOVERY TRIBUNAL-II
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad
**O.A. No. 267 of 2023**
HDFC Bank Limited ...Applicant
AND
G Amit Reddy ...Defendant
**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**
To,
1. **G Amit Reddy,** S/o. Venkat Reddy Gurram, Age 37 Years; Occ: Private Service, Plot No. 17, SP Lane 3, Bhishma Nagar Colony, Badangpet, Hyderabad, Telangana - 500058, Mobile No.: 9000813218. **Also at: G Amit Reddy,** S/o. Venkat Reddy Gurram, Age 37 Years; Occ: Private Service, C/o. Invesco India Private Limited, 15th Floor, Block 6, North Tower Divya Sree Orion Sez Raidurgam, Hyderabad, Telangana - 500032. Mobile No. 90008 13218. ...Defendants
2. **Vaidehi Mritunjay Roy,** D/o. Girijanand Kishore Kumar Sharma Mithilesh, Age: 40 Years, Occ: Pvt Service, F. No. 605, Vijetha Midas Touch, White Field, Kondapur, Hyderabad, Telangana - 500081. Mobile No. 95337 53377. ...Defendants
Please take the summons in the above **O.A. No. 267 of 2023** filed by the Applicant for Recovery of money of **Rs. 26,67,266.05 Ps/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"Vaartha"** Telugu Daily news paper and posted the matter to **19-02-2024.**
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security is created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on **19.02.2024 at 10.30 a.m.** at Debts Recovery Tribunal–II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001 in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this Day of 28th December 2023.
(By order of the Court)
Asst Registrar
Debts Recovery Tribunal - II
Hyderabad.



BEFORE THE HONE'BLE DEBTS RECOVERY TRIBUNAL-II
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad
**O.A. No. 759 of 2022**
HDFC Bank Limited ...Applicant
AND
Ms. Voruganti Shailaja & Another ...Defendants
**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**
To,
1. **Voruganti Shailaja,** D/W/o. Pagala Malla Reddy, R/o. Plot No. 75, Padma Rao Nagar, Yella Reddy Guda Kapra, Secunderabad, ECIL, Hyderabad, Telangana - 500062.
2. **M/s. Shailaja Food Court, Rep by its Proprietor Voruganti Shailja,** R/o. Plot No. 10, Chakripuram, Nagarujuna Nagar Colony, Nagaram Keesara, Hyderabad, Telangana - 500083.
Please take the summons in the above **O.A. No. 759/2022** filed by the Applicant for Recovery of money of **Rs. 22,04,878.65/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"Vaartha Telugu Daily"** news paper and posted the matter to **12-02-2024.**
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the application, pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security is created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on **12.02.2024 at 10.30 a.m.** at Debts Recovery Tribunal–II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001 in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this Day of 27th November, 2023.
(By order of the Tribunal)
Registrar
Debts Recovery Tribunal - II
Hyderabad.



BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL -II
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad
**O.A. No. 25 of 2023**
Between
HDFC Bank Ltd., ...Applicant
AND
Samakura Venkatesh & Others ...Defendants
**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**
To,
1. **Samakura Venkatesh,** S/o. Ramulu, R/o. 2-5-277/1, Plot No. 230, Nuvvula Banda, Jaipuram Colony, Nagole, Hyderabad, Telangana - 500068.
2. **Samakura Neelamma,** R/o. 2-5-277/1, Plot No. 230, Nuvvula Banda, Jaipuram Colony, Nagole, Hyderabad, Telangana - 500068.
3. **Santosh Dornala,** H/o. 2-159/2, Plot No. 161, Vijayapuri Colony, Chouderguda, Narepalle, Hyderabad, Telangana-500088.
Please take the summons in the above **O. A. No. 25/2023** filed by the Applicant for Recovery of money of **Rs. 26,58,215.47/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"Vartha Telugu Daily"** and posted the matter in **16-02-2024.**
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on **16.02.2024 at 10.30 a.m** at Debts Recovery Tribunal–II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad - 500001 in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence
Given under my hand and seal of this Tribunal on this the **26th day of December, 2023.**
(By order of the Tribunal)
Registrar
Debts Recovery Tribunal - II
Hyderabad



BEFORE THE HONE'BLE DEBTS RECOVERY TRIBUNAL-II
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad
**O.A. No. 265 of 2023**
HDFC Bank Limited ...Applicant
AND
Mritunjay Kumar ...Defendant
**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**
To,
1. **Mritunjay Kumar,** S/o. Ramjeet Roy, Age 37 years; Occ: Private Service, F. No. 605, Vijetha Midas Touch, White Field, Kondapur, Hyderabad, Telangana - 500081, Mobile No. 95337 53377. **Also at: Mr. Mritunjay Kumar,** S/o. Ramjeet Roy, Age: 37 Years; Occ: Private Service, C/o. Roybojin Surgical Tools Pvt Ltd, Plot No. 1-109/20, Bikshapati Nagar, Kondapur, Hyderabad, Telangana - 500081. Mobile No. 9533753377.
2. **Vaidehi Mritunjay Roy,** D/o. Girijanand Kishore Kumar Sharma Mithilesh, Age: 40 Years, Occ: Pvt Service, F. No. 605, Vijetha Midas Touch, White Field, Kondapur, Hyderabad, Telangana - 500081. Mobile No. 95337 53377. ...Defendants
Please take the summons in the above in **O.A. No. 265 of 2023** filed by the Applicant for Recovery of money of **Rs. 40,22,713.88/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"Vaartha"** Telugu Daily news paper and posted the matter to **19-02-2024.**
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security is created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on **19.02.2024 at 10.30 a.m.** at Debts Recovery Tribunal–II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001 in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this Day of 28th December 2023.
(By order of the Court)
Asst Registrar
Debts Recovery Tribunal - II
Hyderabad.


# రాష్ట్రంలో పెరిగిన విద్యుత్ డిమాండ్

## మూడు రోజుల్లో 10,000 మెగావాట్ల పెరుగుదల

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** తెలంగాణలో విద్యుత్‌కు డిమాండ్ పెరుగుతోంది. గతీ మూడు రోజులుగా దాదాపు 10000 మెగావాట్ల మేర విద్యుత్ వినియోగం పెరగడం విశేషం. దాదాపు 12 వేల మెగావాట్ల ఉండగా, మూడు రోజుల నుండి అది 13 వేల మెగావాట్లకు చేరింది. ఇక రాష్ట్ర వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు కనిష్ట స్థాయి నుంది క్రమేపీ సాధారణ స్థాయికి చేరుకుంటుండటంతో ఆ మేరకు కరెంటు వినియోగంలో కూడా పెరుగుదల చోటు చేసుకుంటోంది. మరోపక్క యాసంగి సీజను నాట్లు వేయడం ముమ్మరమైన నేపథ్యంలో వాటి నిమిత్తం బోరు బావుల వద్ద విద్యుత్ వినియోగం కూడా పెరిగింది. రాష్ట్రంలో యాసంగి సాగు జోరందుకోవడంతో గత డిసెంబరు నెల మూడో వరం వరకూ 11000 వేల మెగావాట్ల వినియోగం జరిగే విద్యుత్ తదుపరి 12000 మెగావాట్లకు పెరిగింది. డిసెంబరు 19న 11,960 మెగావాట్ల మేర విద్యుత్ వినియోగం జరగ్గా, 20వ తేదీకి అది 12,120 మెగావాట్లకు పెరిగింది. 31వ తేదీ నాటికి 12,170 మెగావాట్ల విద్యుత్ వినియోగం జరిగింది. అది ఈ నెల 1వ తేదీన 12660 మెగావాట్లకు పెరగగా, 2వ తేదీన 12698 మెగావాట్లు, 3వ తదేఈన 13035 మెగావాట్లు, 4వ తేదీన 13166 మెగావాట్లు, 5వ తేదీన 13460 మెగావాట్ల చొప్పున రాష్ట్రంలో విద్యుత్ వినియోగం జరిగింది.

# బంగాళాఖాతంలో ఉపరితల ద్రోణి

## తమిళనాడు, ఎపిలకు వర్ష సూచన

## తెలంగాణలో చిరుజల్లులకు అవకాశం

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** దక్షిణ శ్రీలంక నుండి నైరుతి బంగాళాఖాతం మీదుగా ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. ఈ ద్రోణికి అనుబంధంగా సముద్ర మట్టంపై 1.5 మీటర్ల ఎత్తులో ఆవర్తనం కొనసాగుతున్నట్లు భారత వాతావరణ శాఖ వెల్లడించింది. దీని ప్రభావంతో తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ, దక్షిణ కోస్తా జిల్లాల్లోని వివిధ ప్రాంతాల్లో తేలిక పాటి నుండి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఇదే సమయంలో దీని ప్రభావంతో తెలంగాణలోనూ అక్కడక్కడ చిరు జల్లులు పడే వీలుందని పేర్కొంది. కాగా తెలుగు రాష్ట్రాల్లో చలి తీవ్రత కొనసాగుతోంది. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి. ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరు జిల్లా లంబసింగిలో ఏకంగా 7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అలాగే చింతపల్లిలో 8 డిగ్రీలు, అరకు లోయలో 10 డిగ్రీల సెల్సియస్ చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇక తెలంగాణలోనూ చలి తీవ్రత ఒకింత తగ్గుముఖం పట్టింది. అయితే పొగ మంచు మాత్రం ఉదయం 9 గంటలు అయినా వీడటం లేదు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో గత నాలుగు రోజుల క్రితం సింగిల్ డిజిట్‌కు పరిమితమైన కనిష్ట ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుదల చోటు చేసుకుంటోంది. తాజాగా రెండు డిగ్రీలకు పెరిగాయి. ఈ నేపథ్యంలోనే గడచిన 24 గంటల్లోనకనిష్ట ఉష్ణోగ్రతల్లో రాష్ట్రంలోని కొత్తగూడెం జిల్లాలో 12.6 డిగ్రీలు నమోదైంది. సంగారెడ్డిలో 12.7 డిగ్రీలు, ఆసిఫాబాద్, నిర్మల్ లో 13.4 డిగ్రీలు, భూపాలపల్లిలో 13.6 డిగ్రీలు, భువనగిరిలో 13.8 డిగ్రీలు, వికారాబాద్, జనగామ్‌లో 13.9 డిగ్రీలు, ములుగు, రంగారెడ్డిలో 14 డిగ్రీలు, కామారెడ్డిలో 14.1 డిగ్రీలు, ఖమ్మంలో 14.2 డిగ్రీలు, గద్వాల, మెదక్, జగిత్యాల, ఆదిలాబాద్‌లో 14.3 డిగ్రీలు, కరీంనగర్, నల్లగొండలో 14.4 డిగ్రీలు, సూర్యాపేట్, మంచిర్యాలలో 14.6 డిగ్రీలు, మహబూబాబాద్, సిరిసిల్లా, పెద్దపల్లిలో 14.7 డిగ్రీలు, నిజామాబాద్, మల్కాజిగిరిలో 14.8 డిగ్రీలు, వనపర్తి, సిద్దిపేట్‌లో 15.1 డిగ్రీలు, మహబూబ్‌నగర్‌లో 15.3 డిగ్రీలు, నారాయణ్‌ఫేట్‌లో 15.4 డిగ్రీలు, నాగర్‌కర్నూల్‌లో 15.5 డిగ్రీలు, వరంగల్‌లో 16.2 డిగ్రీలు, హైదరాబాద్‌లో 16.6 డిగ్రీలు, హన్మకొండ జిల్లాలో 17 డిగ్రీల చొప్పున కనిష్ట ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి.

# రేసులతో పెట్టుబడులు వస్తాయనడం కెటిఆర్ తెలివితక్కుతనం

## ఫార్ములా రేస్ రద్దు చేయడం సరైన నిర్ణయం

## ఉత్తరప్రదేశ్‌లో ఎమ్మెల్సీ ఎన్నికలు విడివిడిగా జరిగాయి

## టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్



**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** ఫార్ములా రేస్ వల్ల ట్రాఫిక్ జామ్‌తో నగర ప్రజలు ఇబ్బంది పడుతారని గతంలో ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఇప్పుడు ఈ రేసులను తెలంగాణ ప్రభుత్వం అనుమతించకపోవడం హర్షణీయమని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్ అన్నారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ ట్రాఫిక్ స్థంబింపచేసే అవివేక నిర్ణయం గత ప్రభుత్వం తీసుకొందని విమర్శించారు. ఈ రేసుల వల్ల ప్రజలకు ఏమాత్రం ఉపయోగం లేదని అన్నారు. ఈ రేస్‌ల వల్ల పెట్టబడులు వస్తాయని మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కెటిఆర్ చెప్పడం తెలివితక్కువతనమని ఆయన అన్నారు. ఫార్ములా రేస్‌కు ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోవడం విశాల తెలంగాణ ప్రజలు ఆదేవిధంగా కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తున్నదని తెలిపారు. ఎమ్మెల్సీ కోటా కింద రెండు స్థానాలు ఖాళీ గా ఉన్నా ఎన్నికలు వేరు వేరుగా జరుగు తాయని ఎన్నికల కమీషన్ స్పష్టం చేసిందన్నారు. గతంలో ఉత్తంప్రదేశ్‌లో కూడా ఇలాగే జరిగాయన్నారు. ఇప్పుడు జరిగే ఎమ్మె ల్సీ ఉపఎన్నిక అని సాధా రణ ఎన్నిక కాదని ఆయన వివరిం చారు. ఎన్నికల కమిషన్ నిబంధనలమేరకు ఎన్నికలు జరుగు తా యని నిరంజన్ పేర్కొన్నారు.


తెలంగాణ ప్రభుత్వం
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం, సెంట్రల్ బిల్డింగ్స్ డివిజన్, హైదరాబాద్
ఇ-ప్రొక్యూర్‌మెంట్
నిట్ నెం.041/E.E(R&B)/CBD/DB/HD/ e-proc./23-24/907, తేది: 06.01.2024
హైదరాబాద్‌లో భవన నిర్వహణ పనుల సంఖ్య (2) నం.లు. (మొత్తం ECV: 7,33,763). 1: క్వార్టర్ BH-4/8, బంజారాహిల్స్ రూ.4,14,443. 2. బ్లాక్ T-7/1 కుందన్‌బాగ్ రూ.3,19,320. బిడ్ దాఖలు ప్రారంభ తేదీ: 6.01.2024 మ.1.45గం. బిడ్ దాఖలు ముగింపు తేదీ: 10.01.2024 మ.1.45గం. తదుపరి వివరాలు https://tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (R&B) సెంట్రల్ బిల్డింగ్స్ డివిజన్, హైదరాబాద్.
DIPR.No. 2415-DP/CL/Advt/1/2023-24
తేదీ: 06.01.2024



GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
RFP Tender Notice No.: 72/2023-24/SE-II/EE-III/DB/GVMC/ Dt: 02.01.2024
Number of Works : 1 - (one), Value of Works (ECV) : R.F.P. Tender
Downloading Starting Date : 02.01.2024 @ 3.00 P.M.,
Downloading End Date : 09.01.2024 @ 3.00 P.M.,
Last Date for Submission of bid : 09.01.2024 @ 4.00 P.M.,
Further details at http://www.apeprocurement.gov.in,
O/o the Executive Engineer (PW-III) Division, Ph: 98489 33239. For Commissioner



సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ
భారత ప్రభుత్వం

సామాజిక న్యాయం మరియు సాధికారతా విభాగం వారు 69 లక్షల షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు '2023-24 సంవత్సరానికి ఎస్.సి విద్యార్థుల, పోస్ట్-మెట్రిక్ విద్యార్థి ఉపకార వేతనముల పథకం' క్రింద ఉన్నత విద్య అభ్యసించడానికి విద్యార్థి ఉపకార వేతనాలు ప్రకటిస్తున్నారు

| అర్హత | పరిధి | పొందే హక్కులు |
|---|---|---|
| • 'తల్లిదండ్రులు'/ 'సంరక్షకులు' వార్షిక ఆదాయం రూ.2.50 లక్షలు మించకూడదు.<br>• గుర్తింపు పొందిన కాలేజీలు/ స్కూల్స్‌లో కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థులకు | • 11వ తరగతి నుండి ఆపై అన్ని గుర్తింపు పొందిన కోర్సులకు<br>• దరఖాస్తులు రాష్ట్రప్రభుత్వం / కేంద్రపాలిత ప్రాంతాలచే నిజమని నిరూపించబడి మరియు అంగీకరించ బడవలెను<br>• అతి నిరుపేద కుటుంబాల యొక్క కవరేజ్ | • తిరిగి ఇవ్వవలసిన అవసరం లేని కంపల్సరీగా ఫీజుల సొకర్యం (ట్యూషన్ ఫీజుతో సహా)<br>• వార్షికంగా రూ.2500 నుండి రూ.13,500 రేంజ్‌లో విద్యాసంబంధిత ఎలవన్స్ సొమ్ము<br>• దివ్యాంగ (ప్రత్యేక సమర్థులు) విద్యార్థులకు 10% అదనపు ఎలవన్స్ |

• విద్యార్థులు, వారికి సంబంధిత రాష్ట్ర స్కాలర్‌షిప్ పోర్టల్స్ పై దరఖాస్తు చేసుకొనవచ్చును.
• విద్యార్థి, చెల్లుబాటులోవున్న మొబైల్ నంబర్, ఆధార్ నంబర్ (UID) ఆధార్ సంధానం కలిగిన బ్యాంక్ ఖాతా, ఆదాయధృవీకరణ పత్రం, మరియు కులధృవీకరణ పత్రం తప్పక కలిగి వుండవలెను

• పథకం యొక్క మార్గదర్శకాలు మరియు సవివర అర్హతా ప్రమాణాలు http://socialjustice.gov.in/schemes/25 పై అందుబాటులో ఉన్నాయి

cbc 38101/11/0057/2324

# సిట్టింగ్‌ల మార్పుతో రసవత్తర రాజకీయం

**విజయకుమార్ ఘంటా**

ఆంధ్రప్రదేశ్ రాజకీయం రంజుమీద ఉంది. సార్వత్రిక ఎన్నికలు రానున్న నేపథ్యంలో ఏ రాజకీయ పార్టీలో చూసిన బ్యాలెట్ మీట నొక్కుడు పోటీకి సన్నద్ధత, సందడి కన్పిస్తోంది. కీలకంగా అధికార వైకాంగ్రెస్‌పార్టీ గెలుపుపై అత్యంత ఆత్మవిశ్వాస ంతో. 175అసె ంబ్లీ స్థానాలపై గురి పెట్టి అడుగులు ముందుకు వేస్తోంది. ఆ పార్టీకి జవం, జీవమైన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పకడ్బంది వ్యూహంతో ఎన్నికలపై దృష్టిసారించారు. మెజార్టీ అసెంబ్లీ స్థానాలను గెలిచే దిశలో ఆయన అభ్యర్థులను పోటీకి సిద్ధం చేస్తున్నారు. ఈ క్రమంలో అభ్యర్థుల ఎంపికలో ఆయన ఏ నిర్ణయం తీసుకుంటారో, ఎవరికి వచ్చే ఎన్నికల్లో టిక్కెట్టు ఇవ్వరో అనే అంశంపై ఎంఎల్‌ఏల నుంచి మంత్రుల వరకు టెన్షన్ వాతావరణం నెలకుంది. ఇప్పటికి ఆయన అయిదు మం త్రులకు స్థానచలనం అంటే వారు ప్రస్తుతం ఉన్న చోటు నుంచి మరో నియోజకవర్గానికి బదలాయించారు. ఏడుగురు ఎంఎల్‌ఏలకు మళ్ళీ టిక్కెట్టు ఇచ్చేది లేదని స్పష్టం చేసారు. ఈ నిర్ణయాన్ని 96శాతం మంది గౌరవిస్తుంటే, కొందరు తిరుగుబాటు చేస్తున్నారు. వ్యతిరేకతలను, సానుకూలతను లెకి ్కంచక సీఎం జగన్ తనపనిలో తాను నిమగ్నమయ్యారు. ప్రజల మధ్యకు ఈ నెల నుంచి రూ. మూడువేలకు పెంచి పెన్షన్ మొత్తం, ఇతర ప్రజాసంక్షేమ కార్యక్రమాలకు సంబం ధించి ముందుకు సాగుతున్నారు. దాదాపుగా రెండేళ్ల నుంచి ఆయన ఎంఎల్‌ఏలను, ఎంపీలను, నియోజకవర్గాల ఇన్‌చార్జీని పార్టీ క్యాడర్‌ను సన్నద్ధం చేస్తు న్నారు. చాలా స్పష్టంగా ఎంఎల్‌ఏలు ప్రజల మధ్యకు గడప గడప కార్యక్రమం ద్వారా ముందుకు వెళ్ళాలని, వారి సమస్య లు తెలుసుకోవాలని, తమ పరిపాలనలో 55 నెలల కాలంలో సుమారు రూ.3లక్షకోట్ల లబ్ధిని వివిధ పథకాల ద్వారా సుమారు 1.40కోట్ల కుటుంబాలకు ప్రయోజనం జరిగిందని వివరించాలని స్పష్టం చేసారు. జనంతో మమైకం కాని వారికి వారు ఏ స్థితిలో ఉన్నా వారికి వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లు దక్కవని ఆయన వెల్లడించారు. గడప, గడపకు అనుసరణగా జగనన్నకు చెబుదాం, జగనన్న సురక్ష, జగనన్న ఆరోగ్య సురక్ష, వైఏపీ నీడ్స్ జగన్ వంటి పలుకార్యక్రమాలను నిర్వహించా రు. పార్టీ క్యాడర్ నుంచి, తాను ప్రత్యేక ఏర్పాటు చేసుకున్న నిఘా వర్గాలను నివేదికలను తెప్పించుకున్నారు. ఈ నివేదిక లను అనుసరించి ఆయన వచ్చేఎన్నికలపై పూర్తి దృష్టి పెట్టారు. పార్టీ అభ్యర్థులను ఆయా నియోజకవర్గాల నుంచి ఎంపిక చేసే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఎంఎల్



ఏలను మంత్రులను సీఎంఒ కార్యాలయానికి పిలిపించిఆయన వారితో మాట్లాడుతున్నారు. వారిలో టిక్కెట్టు ఇవ్వని వారి విషయం స్పష్టంగా చెబుతున్నారు. నియోజకవర్గాల్లో ఇన్‌చార్జీల మార్పుపై సీఎం జగన్ కసరత్తు కొనసాగిస్తునే ఉన్నారు. తొలి జాబితాలో 11మంది ఎంఎల్‌ఏలకు స్థాన చలనం చేసిన జగన్ ఆదేశాలకు అనుగుణంగా వైకాంగ్రెస్ పార్టీ అధిష్టానం కొందరిని తప్పించింది. ఇంకొందరిని మరోచోటికి పంపించే ఆదేశాలు ఇచ్చింది. ఈ క్రమంలో మంత్రులు ఆదిమూలపు సురేష్, మెరుగ నాగార్జున, విడదల రజనీలకు ఆయన స్థాన చలనం కల్పించారు. ఈ సందర్భంలో ఆదిమూలపు సురేష్‌కు కేటాయించి కొండేపిలో అధికార పార్టీ సెకండ్‌క్యాడర్ లీడరు షిప్పు ప్రతిఘటించినా, సీఎం జగన్ స్పందించలేదు. అయితే అక్కడి క్యాడర్ ఆయనకు బ్రహ ్మరథం పట్టింది. సంతనూతల పాడు నియోజకవర్గంలో మంత్రి నాగార్జున, గుంటూరు పశ్చిమలో విడుదల రజనీలకు క్రమేపి సానుకూల పరిస్థితుల నెలకుంటున్నాయి. ఇవన్ని పాజిటీవ్ వైబ్స్‌గా జగన్ అభిప్రా యపడుతున్నారు. ఆయా నియోజకవర్గాలో అభ్యర్థుల ఎన్నిక కసరత్తు కొనసాగుతుంది. రెండో విడుతలో అయిదుగురికి స్థానచలనం, ఒకరి పూర్తిసీటు కేటాయించక పోవడం అనే విష యంలో సీఎం జగన్ ఒకనిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. ఈ క్రమంలో రెండవ జాబితా తయారీక్రమంలో ఆయనపలువురు ఎంఎల్‌ఎలను తన దగ్గరకు పిలిపించుకున్నారు. విశాఖ సౌత్ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్, పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజు, ఏలూరుజిల్లా దెందు లూరు ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, కర్నూలు జిల్లా ఎమ్మిగ నూరు ఎమ్మెల్యే చెన్న కేశవ రెడ్డి సీఎం క్యాంపు కార్యాలయా నికి వెళ్ళి వచ్చారు. రీజినల్ కో ఆర్డినేటర్ పెద్దిరెడ్డి వంటి వారిని ఆయన తన నిర్ణయాలు పంచుకున్నారు. సీటు మార్పుల విషయంపై సీఎం జగన్‌ను వైసీపీ ముఖ్య నేతలు, ఎమ్మెల్యేలు కలుస్తున్నారు. ఎమ్మెల్యేల గ్రాఫ్, సీట్ల మార్పుకు గల కారణాలు వారికి పార్టీసీనియర్లు జగన్‌కు తెలియజేస్తున్నా రు. ఈసందర్భంలోనే విశాఖ ఎంఎల్‌సీ వంశీకృష్ణ జనసేనలో చేరడం, కొందరు ఎంఎల్‌ఏలు టిక్కెట్లు రాలేదని అలగడం, అసంతృప్తితో దాడి వీరభద్రరావు వంటి వారు టీడీపీ సీఎం జగన్ దృష్టిలో పార్టీ నాయకులు పెట్టినట్లు సమాచారం. తన చెల్లెలు షర్మిలకాంగ్రెస్‌లో చేరడం, ఆమెకు మద్దతుగా ఇటీవల పార్టీలో అసమ్మతి గళం విప్పిన మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి (ఆర్కే)పై ఆయన దృష్టి పెట్టారు. మనం వారికి ద్రోహం చేయలేదు. స్థానిక పరిస్థి తులను ప్రజాభిప్రాయాలు గౌరవిస్తున్నాం, ఇక వారి నిర్ణయం వారు తీసుకున్నప్పుడు ఎందుకు వారిని బుజ్జ గించాలని జగన్ వ్యాఖ్యానించినట్లు సమాచారం. స్థానికంగా ఉండే పార్టీ లోని సహా నాయకులపై అసంతృప్తిని పార్టీపై చూపేవారు, అధిష్టానం నిర్ణయం తీసుకునే లోపలే స్పాట్ డెసియన్ తీసుకుంటే మనం ఏమీ చేయలేమనిజగన్ ఇప్పటికే వ్యాఖ్యానించారంటున్నారు. పార్టీ ముఖ్యం, నన్ను నమ్మి వచ్చిన వారికి నేను అన్యాయం చేయను, ఆ విషయం గ్రహించని వారికి ఏమీ చెప్పగలమని ఆయన అసహనం ప్రదర్శించినట్లు చెబుతున్నారు. ఈక్రమంలో మరో జాబితాను సీఎంఅధికారికంగా విడుదల చేసారు. ఇద్దరు ఎంపీ అభ్యర్థులను మార్చింది. ఈ జాబితాల్లో అయిదుగురిని ప్రస్తుత ఎంఎల్ఏ అభ్యర్థులకు, 16మంది కొత్తవారికి కేటాయిం చింది. సుదీర్ఘ కస రత్తు తరువాత ఈజాబితా విడుదల సీఎం మంగళవారం రాత్రి అనుమతించారు. ఈ జాబితాను విడుదల చేసే ముందు జగన్ రీజినల్ కోఆర్డినేటర్లుతో చర్చించారు. అనంతరం వైకాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంత్రి బొత్స సత్యనారాయణ, వైకాం గ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి సజ్జలరామాకృష్ణారెడ్డి మీడియావిడుదలచేసా రు. అన్ని కోణాల్లో చర్చించిన తరువాతనే తాము ఈజాబితాను విడుదల చేస్తున్నామన్నారు. 175స్థానాల్లో తమపార్టీ అభ్యర్థులను ఎంపిక చేసారు. ఈ రోజు విడుదల చేసిన జాబితాల్లో మంత్రిగుడివాడ అమర్నాధ్‌రెడ్డికి చోటు దక్కలేదు. సమాచార శాఖామంత్రి చెల్లుబోయిన వేణు గోపాల్‌కృష్ణ(వేణు), మరో మంత్రి ఉషాశ్రీ చరణ్‌లకు స్థానచలనం జరి గింది. తిరుపతిలో భూమ అభినయరెడ్డి, పిఠాపురం నుంచి ఎంపీ వంగాగీత, రాజ మండ్రి సిటీనుంచి మార్గా ని భరత్, పత్తిపాడు నుంచివరపుల సుబ్బారావు, రామచంద్రాపు రం నుంచి పిల్లిసూర్యాప్రకాశ్, మచిలిపట్టణం నుంచి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు), రాజాం నుంచి తాళ్ళ రాజేష్, అనకా పల్లినుంచి మలసాని భరత్‌కుమార్, పాయకరావుపేట నుంచి కంబాల జోగులు, పి. వేణుగోపాల్, రాజమండ్రి గ్రామీణం నుంచి చెల్లుబోయిన వేణు, పోలవరం తెల్లం రాజ్యలక్ష్మి, కదిరి మక్బూల్ అహ్మద్, చంద్రగిరి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, పెనుగొండ నుంచి మంత్రి కెవిఉషాచరణ్, కల్యాణదుర్గం నుంచితలారిరంగ య్య, అరకునుంచి గొడ్డేటి మాధవి, పాడేరు నుంచి విశ్వేశ్వర రావు, విజయవాడ సెం ట్రల్ నుంచి వెల్లంపల్లి శ్రీనివాస్, విజ యవాడ వెస్టునుంచి షేక్‌ఆసిఫ్, జగ్గంపేట తోటనరసింహం. యర్ర గొండపాలెం ఎస్సీ నియోజకవర్గం నుంచి తాటిపత్రి చంద్రశేఖర్, ఎమ్మిగనూరు మాచాని వెంకటేష్, గుంటూరు ఈస్ట్ షేక్ నూరిపాతిమాలకు సమన్వయకర్తలుగా ఆహ్వానం కల్పించారు. దాదాపుగా వీరే వచ్చే ఎన్నికల్లో అభ్యర్థులుగా ఉంటారని మంత్రి బొత్స తెలిపారు. ఈ జాబితా పేర్నినాని, పిల్లి సుభాష్ చంద్ర బోస్, చిప్‌విప్ చెవిరెడ్డిభాస్కరరెడ్డి, గుంటూరు ఎంఎల్‌ఏగా పాతిమాలకు వారసులుగా టిక్కెట్లులభించాయి.

ఇక అనంతపురం ఎంపీగా లక్ష్మినారాయణ స్థానంలో మాలగుండ్ల శంకర నారాయణకు, హిందుపురం ఎంపీ అభ్యర్థిగా జోలదరాశి శాంతలకు అవకాశం కల్పించారు. ఈ జాబితా వాస్తవానికి డిసెంబరు మాసాంతంలో వెల్లడి కావాల్సి ఉంది. అయితే ఒక కీలక సామాజిక వర్గనాయకుడు ముద్రగడ పద్మనాభం, వంగవీటి రంగాకుమారుడు రాధా కృష్ణలు చేరిక స్పష్టత కోసం ఎదురుచూసిన సీఎం జగన్ నేడు జాబితాను ప్రకటించారు. ఒక వేళ ముద్రగడ వైకాంగ్రెస్ పార్టీలోకి వస్తే ఆయనకు కాకినాడ ఎంపీ స్థానం, ఆయన కుమారునికి తుని స్థానం, వంగవీటి రాధా పార్టీలోకి వస్తే బందరు పార్లమెంటులేదా అవనిగడ్డ ఎంఎల్‌ఏ అభ్యర్థిత్వం ఇచ్చే అవకాశం ఉందంటున్నారు. తొలి జాబితాలో11మంది అభ్యర్థులు. ఈ జాబితాలో 25 మంది అంట 36 మంది అభ ్యర్థులను ప్రకటించింది. మరో మూడు, నాలుగు రోజుల్లో మరో 15మందితో కూడిన జాబితా విడుదల అయ్యే అవకాశం ఉంది. మరో జాబితా విడుదలయ్యేలోపు సీఎం వోనుంచి పిలుపు వచ్చిన ఎంఎల్‌ఏలు బల ప్రదర్శనతో అక్కడికి వెళ్తున్నారు. కార్లు ర్యాలీ నిర్వహిస్తున్నారు. సీఎం జగన్ పార్టీ అంతర్గత అంశాలపై దృష్టిసారిస్తునే విపక్షాలపై దృష్టి పెట్టారు. ఆ పార్టీలపై పదునైన విమర్శలు చేస్తున్నారు. వ్యూహాత్మకంగా ఆయన వ్యవహ రిస్తున్నారు. తాను మంచి చేసాననుంటేనే ఓటు వేసి గెలిపించమని ఆయన నిర్భయంగా ఓట్లు అభ్యర్థిస్తున్నారు. రూ. 25లక్షల వరకు ఉచిత వైద్యసేవలందించే దిశలో అమలు చేస్తు న్న ఆరోగ్ ్యశ్రీ, ప్రభుత్వ పాఠశాలలో నాడు, నేడు ద్వారా జరిగిన అభివృద్ధి, మహిళా సంక్షేమ పథకాలు, అన్నింటికి మించి 32లక్షల మందికి ఇళ్ళస్థలాల కేటాయింపు. జగనన్న కాలనీలతో సహా కీలక పథకాల అబ్ధిదారులు తనకు అండగా ఉంటారనే నమ్మకంతో ఆయన ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్ళీ గెలుస్తాననే నమ్మకంతో ముందుకు

---

ఈశాన్యం
అసోం

# శాంతికి బాటలు..

**ఎ.వి.వి ప్రసాద్**

ఈశాన్యం శాంతించింది. ఎట్టకేలకు ఉల్ఫా ఉద్యమకారులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య త్రైపాక్షిక ఒప్పందం కుదిరింది. ఇది నాలుగు దశాబ్దాల కల. ఇంతకుముందు అనేకసార్లు చర్చలు జరిగినా, ఏదో ఒక దశలో అవి విఫలమవుతూనే వచ్చాయి. అయితే ఈసారి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక దృఢసంకల్పంతో ఉల్ఫా ఆందోళనకారులతో చర్చలు జరిపి వారిని శాంతిబాట వైపు నడిపించారు. ఇక ఉల్ఫాతో ఎలాంటి ఇబ్బందులు రావనీ, వారంతా ఇక ప్రజాస్వామ్య వాదులేననీ చర్చల అనంతరం కేంద్రహోం మంత్రి అమిత్‌షా చేసిన ప్రకటన చేస్తే అసోం ఇక శాంతివనంగా మారుతుందనే అభిప్రాయమే కలుగుతుంది. అసోం చరిత్రలో ఇది ఒక కీలక ఘట్టంగా మిగిలిపోతుందనడంలో కూడా సందేహం లేదు. గత శుక్రవారం(29, డిసెంబరు) సంవత్సరాంతం అసోంలో ఒక కొత్త ఉషోదయానికి నాంది పలికింది. 'యునైటెడ్ లిబరేషన్ ఫ్రంట్ ఆఫ్ అసోం(ఉల్ఫా) పేరిట గత నాలుగు దశాబ్దాలుగా హింసాత్మకమైన ఆందోళనే కొనసాగింది. 1979 నుంచి ఇప్పటిదాకా 10వేల మందిపైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. 'స్వతంత్ర సార్వభౌమ అసోం' కోసం పోరాటం సాగించిన ఉల్ఫాలోని చర్చల అనుకూల వర్గంతో ఈ శాంతి ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం ఇక ఎలాంటి హింసాత్మక కార్యకలాపాలకు పాల్పడబోమనీ, ఉల్ఫాను రద్దు చేసి ప్రజా స్వామిక ప్రక్రియలో కలిసి ముందు సాగుతామనీ సంస్థ నాయకత్వం అంగీకరించింది. కేంద్రం తరఫున అమిత్‌షా, అసోం తరఫున హిమంత బిశ్వశర్మ, ఉల్ఫాతరఫున 16 మంది, పౌరసమా జంలోని 13 మంది సభ్యులు కలసి మొత్తం 29 మంది ఢిల్లీలో ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. దీనితో అసోంలో ఒక కొత్త చరిత్ర మొదలయింది. సార్వభౌమ అసోం డిమాండ్‌తో 1979లో ఏర్పాటైన ఉల్ఫా విధ్వంసక చర్యలకు పాల్పడుతూండడంతో 1990లో కేంద్రం ఆ సంస్థపై నిషేధం విధించింది. తర్వాత 2011లో ఆ సంస్థ రెండుగా చీలిపోయింది. వారిలో అరబింద రాజ్ ఖోవా వర్గం కొంత సానుకూల వైఖరితో ప్రభుత్వంతో చర్చలకు ముందుకు వచ్చింది. అప్పటి నుంచి అనేక దఫాలుగా చర్చలు జరిగినా అవి ఇప్పటికి ఫలించాయి. ఒప్పందం ప్రకారం, కేంద్ర హోంశాఖ ఆధ్వర్యం లో ఒక కమిటీ ఏర్పాటవుతుంది. ఒప్పందంలోని ప్రతి అంశాన్ని నిర్ణీత వ్యవధిలో అమలు చేయ డానికి కేంద్రం అంగీకరించింది గనుక, ఉల్ఫాను రద్దు చేశారు గనుక ఇక ఎలాంటి అశాంతికి తావుండదనే భావించాలి. ఒప్పందంలోని అంశా లను నెరవేర్చడానికి ఆ కమిటీ రాష్ట్ర ప్రభుత్వం తో కలిసి పనిచేస్తుంది.



అరబిందరాజ్ ఖోవా

అసోంకు భారీ అభివృద్ధి ప్యాకేజీని ఇస్తామని కూడా ఆ సందర్భంలో అమిత్‌షా ప్రకటించారు. మోడీ ప్రధాని అయిన అనంతరం ఈశాన్యంలోని సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యమివ్వడంతో, ఇతర ఈశాన్య రాష్ట్రాలలోని అపరిష్కృత అంశాలను కూడా చర్చల ద్వారా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవడంతో గత ఐదేళ్లలో 9 శాంతి ఒప్పందాలు కుదిరాయి. దాదాపు తొమ్మిదివేల మంది ఆందోళనకారులు కూడా ప్రభుత్వానికి లొంగిపోయారు. దీనితో మొత్తం ఈశాన్య రాష్ట్రాల్లో అలజడులు అన్నీ శాంతించినట్లే భావించాలి. ఉల్ఫా-పిటిఎఫ్, ఉల్ఫా-ఎటిఎఫ్ అని రెండు వర్గాలుగా చీలిపోయిన ఉల్ఫాలో అరబిందరాజ్ ఖోవా నేతృత్వం వహించిన వర్గం పరేష్‌బారువా వర్గాన్ని బహిష్కరించింది. 2011 లో ఆ రెండు వర్గాల మధ్య వచ్చిన భేదాభిప్రా యాలే ఈ చీలికకు కారణమయ్యాయి. హింసా మార్గంలోనే సార్వభౌమ అసోం సాధించాలనే పరేష్ బారువా వర్గంతో శాంతిచర్చలు జరుపు దామన్న రాజ్ ఖోవా వర్గం విభేదించడంతో ఉల్ఫా రెండు ముక్కలైంది. ఉద్యమం బలహీన పడిందన్న అభిప్రాయానికి వచ్చిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అప్పటి నుంచి చర్చలను ముమ్మరం చేసినా, మోడీ ప్రధాని అయిన తర్వాత అవి సానుకూల దిశగా సాగాయి. అయితే ఇక్కడ గమనించవలసిన మరో విషయం పరేష్ బారువా నేతృత్వంలో ఉల్ఫా-ఎటిఎఫ్ వర్గం ఈ చర్చలలో పాల్గొనకపోవడం. బారువాను కూడా ఒప్పందంలోకి తీసుకురావాలని కేంద్రం గత ఆరు నెలలుగా ప్రయత్నిస్తూనే ఉంది. కానీ అతడు చర్చలకు ఎంతమాత్రం ముందుకురాక పోవడంతో రాజ్‌ఖోవా వర్గంతోనే కేంద్రం ఒప్పందం కుదుర్చుకొంది. పరేష్ బారువా ప్రస్తుతం చైనా, మయన్మార్ సరిహద్దులలో గల ఓ గ్రామంలో నివసిస్తున్నట్లు తెలుస్తోంది. ఉల్ఫాతో శాంతి ఒప్పందం కుదుర్చుకొనడానికి 1985లో రాజీవ్ గాంధీ ప్రభుత్వం కూడా ఎంతో ప్రయత్నించింది. అప్పట్లో రాజ్‌ఖోవా, పరేష్ కలిసే ఉండడంతో ఆ ఒప్పందం కుదిరి ఉంటే ఇంకా పటిష్టంగా శాంతిమార్గం ఏర్పడి ఉండేదనిపిస్తుంది. తాజా ఒప్పందం ప్రకారం కేంద్రం, రాష్ట్రం కలిసి లక్షన్నర కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపడతాయి. రాష్ట్రానికి కేంద్రం ప్రత్యేకంగా ఐదువేల కోట్ల రూపాయల ప్రత్యేక ప్యాకేజీ ఇస్తుంది. డీలిమిటేషన్‌సహా అన్ని విషయాల్లోను భవిష్యత్తులో సైతం స్థానికుల ప్రయోజనాలు దెబ్బతినకుండా కేంద్రం జాగ్రత్తలు తీసుకొంటుంది. అయితే పరేష్‌బారువా వర్గం ఈ ఒప్పందంలో భాగం కానందువల్ల వారితో ముందు ముందు ముప్పుతలెత్తే ప్రమాదం కూడా లేకపోలేదు. గతంలో బోడోలాండ్ విషయంలో కూడా కేంద్రం ఇలాంటి త్రైపాక్షిక ఒప్పందమే చేసుకొన్నా, అది సక్రమంగా అమలు కావడం లేదనే వార్తలు వినబడుతూంటాయి. ఉల్ఫా ఒప్పందం అలా కాక సక్రమంగా అమలు చేసి, పరేష్ వర్గాన్ని కూడా దారికి తేవడానికి కేంద్రం ప్రయత్నించాలి. అప్పుడే పూర్తి శాంతి చేకూరుతుంది. ఉల్ఫా చీలికవర్గం ఉనికిలో ఉన్నంతకాలం శాంతికి ముప్పు ఏదో ఒక రూపంలో పొంచి ఉంటుందని గ్రహించాలి.


---

ఈశాన్యం
అమెరికా

# అమెరికాను వణికిస్తున్న జెఫ్రీఎప్‌స్టీన్!

**గన్ని మోహన్**

అగ్రరాజ్యం అమెరికాను ఒక అజ్ఞాత వ్యక్తి వద్ద లభించిన రహస్యపత్రాలు కుదిపేస్తున్నాయి. ఒకప్పుడు సెలబ్రిటీలు, రాజకీయ నాయకులు, చట్టసభల్లో అత్యున్నత స్థాయిలో ఉన్నవారితో స్నేహబంధం కొనసాగిస్తూ తన పరపతిని పెంచుకున్నాడన్న ఆరోపణలున్నాయి. మైనార్టీ తీరని బాలికలను ఈ సెలబ్రిటీలకు ఎరవేసి తన అవసరాలను తీర్చుకునేవాడన్న అభియోగాలు ఈ వ్యక్తిపై ఉన్నాయి. చివరకు జైలులోనే చనిపోయినప్పటికీ అతని పేరు ఇప్పుడు అమెరికాలో మారుమోగిపోతోంది. ఎవరావ్యక్తి? ఏమా కథ అంటే ఆతని వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న 1000పేజీల భాగోతం బయటకు రావడంతో ఈ అజ్ఞాత వ్యక్తి చరిత్ర మొత్తం వెలుగులోకి వచ్చింది. అతడే జెఫ్రీ ఎప్‌స్టీన్. స్వతహాగా సంపన్నుడయిన ఈ ఎప్‌స్టీన్ వ్యవహారం మొత్తం 2005నుంచి బయ టకు వచ్చింది. తన లైంగిక వాంఛలు తీర్చుకో డానికయితేనేమి సెలబ్రిటీలను ప్రసన్నం చేసు కోడానికి అయితేనేమి 15 ఏళ్లలోపు బాలికలను ఎరవేసేవాడని అతనిపై అభియోగాలు నమోదయ్యాయి. చివరకు ఒక బాలికచేసిన ఫిర్యాదు ఆధారంగా జైలుపాలయ్యాడు. 13 నెలలపాటు జైలులోగడిపిన ఎప్‌స్టీన్ ఖాతాలో అనేకమంది సెలబ్రిటీల పేర్లున్నాయి. ఏకంగా అమెరికా మాజీ అధ్యక్షులు బిల్‌క్లింటన్, డొనాల్డ్‌ట్రంప్‌ల పేర్లుకూడా బయటకు వచ్చాయంటే ఎప్‌స్టీన్ ఏస్థాయిలో పైరవీలు చేశాడాన్నది తెలుస్తోంది. కార్పొరేట్లు, దిగ్గజ బలియనీర్ టైకూన్‌లతోపాటు ప్రముఖ పాప్ సింగర్ మైఖేల్ జాక్సన్ వంటి వారు కూడా ఉన్నారు. బ్రిటన్ యువరాజు దగ్గర్నుంచి అతని జాబితాలో వీరందరిపేర్లు ఉన్నాయి. దాదాపుగా 200 మంది ప్రముఖుల పేర్లు ఈ జాబితాలో ఉన్నాయంటే ఎప్‌స్టీన్ చిత్తచాంచల్యం ఎలా ఉందో అందరికీ తెలిసింది. చివరకుఎ ప్‌స్టీన్‌పై 2019లో న్యూయార్క్ ప్రాసిక్యూటర్లు సెక్స్‌ట్రాఫికింగ్ అభియోగాలు నమోదు చేసారు. ఒక్కసారిగా తనపై ఉన్న ఆరోపణలన్నీ రుజువవుతాయనుకున్నాడో ఏమోకానీ జెఫ్రీ ఎప్‌స్టీన్‌జైలులోనే తనువుచాలించాడు. అయితే అక్కడితో ఆగలేదు. మన్‌హట్టన్ అటార్ని ఎప్‌స్టీన్ మాజీప్రేయసి ఘిస్లేన్ మ్యాక్స్‌వెల్‌ను విచారించి మొత్తం కూపీలాగారు. ఎప్‌స్టీన్‌వద్దకు పిన్నవయసు బాలికలను రప్పించడంలో ఆమె కీలకంగా పనిచేసిందని అభియోగాలు రుజువు కావడంతో ఆమెకు 20 ఏళ్లజైలు పడింది. విచారణలో మ్యాక్స్‌వెల్ కూడా ఎప్‌స్టీన్ ఎక్కువగా తన ఫ్లోరిడా, న్యూయార్క్, యుఎస్ వర్జిన్ ఐల్యాండ్స్, న్యూమెక్సికో నివాసాల్లోనే మైనర్ బాలికలపై లైంగిక హింసకు పాల్పడేవాడని తేలింది.



జెఫ్రీఎప్‌స్టీన్


ఎప్‌స్టీన్ అక్కడితో ఆగకుండా తన హైప్రొఫైల్ మిత్రులందరితోను లైంగిక చర్యలకు సహకరించాలని ఒత్తిడి తెచ్చేవాడని ప్రాసిక్యూషన్‌లో నిందితులు అంగీకరించారు. బ్రిటన్ ప్రిన్స్ ఆండ్రూ, మాజీ మెక్సికో గవర్నర్ బిల్ రిచర్డ్‌సన్, మాజీ యుఎస్ సెనేటర్ జార్జిమిఛెల్, బలియనీర్ గ్లెన్‌డ్యూబిన్ ఇలా చెప్పుకుంటూపోతుంటే లెక్కలేనన్ని పేర్లు బయటకు వచ్చాయి. మొత్తం వెయ్యి పేజీల్లో కేవలం 40 పత్రాలు మాత్రమే బయటకు వచ్చాయి. మరో 250 పత్రాలుకూడా వెలుగులోకి వస్తాయని తెలుస్తోంది. మొత్తంగా చూస్తే ఇప్పుడు అమెరికా సెలబ్రిటీలకు ఎప్‌స్టీన్ కంటిలో నలుసుగా మారాడని చెప్పాలి. ఏ నిమిషంలో ఏపత్రం విడుదలవుతుందో? ఎవరెవరి పేర్లు బయటకు వస్తాయోనన్న ఆదుర్దా, ఆందోళన పెరిగిపోయింది. స్వతహాగా మిలియనీర్ అయిన జెఫ్రీ సెలబ్రిటీలతో పరిచయాలు పెంచుకునేందుకు ఇలా పిన్న వయ సు బాలికలను ఎరవేసేవాడన్నది అమెరికాలో బహిరంగ రహస్యమే. తన వ్యాపార అవసరాల కోసం అయితేనేమి, వాణిజ్యపరంగా తన చిక్కులు పరిష్కరించుకోడానికి అయితేనేమీ ఈ దారిని ఎంచుకున్న ఎప్‌స్టీన్ చివరకు జైలులోనే తనువు చాలించాడు. చనిపోయాడని అక్కడితో ఆగని అమెరికా ప్రాసిక్యూటర్లు అతడి ప్రేయసిలను అదుపులోకి తీసుకుని విచారించడంతో మొత్తం భాగోతం బయటపడింది. ఎవరెవరికి ఎప్పుడు ఎక్కడ ఎలా పరిచయంచేసిందీ కూడా వారంతా పూస గుచ్చినట్లు వివరించారు. మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్‌తో ఎప్‌స్టీన్ నివాసంలోను, ట్రంప్‌తో హెలికాప్టర్ పయనంలోను తనను తాకరానిచోట తాకినట్లు బాధితురాళ్లు వెల్లడించారు. ఇక ఎప్‌స్టీన్ అయితే మ్యాక్స్‌వెల్ ద్వారా తనవద్దకు వచ్చిన పిన్నవయసు బాలికలను తన నివాసాల్లోనే అత్యంత హేయకరంగా లైంగిక హింసకుపాల్పడేవాడని విచారణలో వెల్లడించడంతో ఎప్‌స్టీన్ గురించి తెలుసుకోవాలన్న ఆసక్తి బాహ్య ప్రపంచానికి మరింత పెరిగింది. చనిపోయినా కూడా ఇప్పుడు ఎప్‌స్టీన్ రహస్యపత్రాలు అమెరికా అగ్ర నేతలను వెంటాడుతున్నాయి. ప్రధానంగా ఎన్నికల బరిలోకి దిగుతున్న మాజీఅధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఇప్పుడు ప్రధాన అడ్డంకిగా మారింది. ఇప్పటికే ట్రంప్‌పై ఎన్నికల్లో పోటీచేయకుండా వేటుపడింది. సుప్రీంలో విచారణ జరుగుతున్న ఈపెండింగ్ అప్పీలు తీర్పు వెలువడే లోపే ఇప్పుడు ఎప్‌స్టీన్ రూపంలో మరోముప్పు ట్రంప్‌ను వెంటాడుతోంది. రాజకీయ నేతల్లో ఇద్దరు మాత్రమే కాకుండా మరికొందరి పేర్లు కూడా ఉన్నాయి. అయితే వీటన్నింటినీ బ్లాక్ చేసామని, ముందు లైంగికంగా వేధింపులకు గురయిన బాధితులను గుర్తించాల్సి ఉన్నందున ఆపేర్లు బయటికి వెల్లడించడానికి వీల్లేదని జడ్జి ప్రకటించారు. మిగిలిన పత్రాలు అలాగే మిగిలి ఉన్న సెలబ్రిటీల పేర్లను ఎప్పుడు విడుదలచేయాలన్న దానికి న్యాయమూర్తిప్రత్యేక టార్గెట్ అంటూ ఏది విధించలేదు. కానీ రానున్న కొద్దిరోజుల్లోనే ఈ రహస్యపత్రాలు మరికొన్ని విడుదలవుతాయన్న వార్తలు ఇప్పుడు అమెరికాలో హోరెత్తిపోతున్నాయి. ఇదేవిధంగా పలువురు కార్పొరేట్లు పేర్లుకూడా ఎప్‌స్టీన్ జాబితాలోఉన్నాయని తెలియడంతోనే ఇప్పుడు ఎప్‌స్టీన్ రహస్య పత్రాలు అమెరికాలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి.

---

# నాణ్యతా ప్రమాణాలు లేని మందుల తయారీని అరికట్టలేమా?

**బి.లలితానంద ప్రసాద్**

మనిషికి మందులు ప్రాణావసరం. తయారీ దారులకు ఇవి కామధేనువులు. వాటి పాలిట కల్పతరువులు. వైద్యులు రోగులపాలిటి దైవస్వరూపాలు. ప్రజాస్వామ్య పాలనలో ప్రభుత్వాలు నియంత్రణలోని ప్రమాణాలు అన్నింటినీ నిర్దిష్టంగా, నెలకొల్పి పాటించాలి. అవి అన్ని విధాల సక్రమంగా అమలు పరిచినప్పుడే అక్కడి ప్రజలను రుగ్మతల పాలవకుండా కాపాడి ఆరోగ్యపరిరక్షణ ఇవ్వగలిగేది. ఈ పరస్పర అనుసంధాన ఆధారాలలో ఎక్కడ ఏ లింకు ఏ రూపంలో తెగినా అది మొత్తంవ్యవస్థనే కుప్పకూలుస్తుంది. తత్ఫలితంగా మహాభాగ్యం కావాల్సిన ఆరోగ్యమే మహాదౌర్భాగ్యంగా పరిణమిస్తుంది. ఈ దుష్ప్రభావం యావత్తు సమాజం మీద, వారి జీవన ప్రమాణాల మీద, ఉత్పాదకత మీద ప్రసరిస్తుంది. అంతిమంగా మొత్తం వ్యవస్థనే రుగ్మతలపాలుగావిస్తుంది. ఏ చికిత్సకు లొంగకుండా ముదిరిపోతుంది. ఇందుకు ప్రబల నిదర్శనం మనదేశంలో కొన్ని డ్రగ్స్ సంబంధించిన వివరాలు ఎంతటి భయానకమో తెలుపుతున్నాయి. ఇండియా, ఖతార్, యూకేలకు చెందిన నూతన అధ్యయన బృందం ఇటీవల వారిపత్రాన్ని జర్నల్ ఆఫ్ ఫార్మాస్యూటికల్స్ అండ్ ప్రాక్టీస్ 2023లో ప్రచురించారు. దీనిలోవారు మనదేశంలో అపరిమితంగా అనుమతులు లేని లేక నిషేధింపబడిన 'స్థిరమోతాదు మిశ్రమ్మ ఫిక్స్‌డ్ డోస్ కాంబినేషన్' లేకఎఫ్‌డిసి) యాంటీ యబోటిక్స్ అమ్మకాలు జరగడం పట్ల ఆందోళన వెలిబుచ్చారు. వీరు ఆధారంగా తీసుకున్న ఫార్మాఎఫ్‌డిసి డేటా ప్రకారం 2020లో60.5శాతం ఎఫ్‌డిసి యాంటీ బయోటిక్స్(239 ఫార్ములేషన్) అనుమతులు లేనివి. మరో ప్రకారం 2020లో 60.5శాతం ఎఫ్‌డిసి యాంటీబయోటిక్స్ (239 ఫార్ములేషన్)అనుమతులు లేనివి. మరో 9.9శాతం (39 ఫార్ములేషన్) నిషేధింపబడినప్పటికి అమ్మకాలు జరుగుతున్నాయి. ఈ విధంగా అనుమతులు లేని నిషేధింపబడిన వాటిలో అనేకం ప్రమాదకరమైన యాంటీ బయాటిక్స్ అధిక మోతాదులో యాంటీ బ్యాక్టీరియల్ మైక్రోబయోలన్ నిరోధకాలు(ఏఎంఆర్) ఉన్నాయి. ఈ ఎఫ్టీసీ అనేది ఒకటికి మించిన 'స్థిర మోతాదు మిశ్రమ్మ వీటిని కొన్నిరకాల రుగ్మతల నివారణకు వైద్యంలో భాగంగా వినియోగిస్తుంటారు. ఈ మిశ్రమం ద్వారా రోగికి సత్ఫలితాలు వస్తాయని, దీని ప్రత్యేకత ఏకకాలంలో విభిన్న మందులకు బదులు అవన్నీ కలిపి ఉన్న ఒకే ఒకటి సరిపోతుందని, ఇదిఎయిడ్స్ లాంటి వ్యాధులు వైద్యంలో మంచి ఫలితాలు వచ్చినట్లు గత అనుభవాలు నిరూపిస్తున్నాయి. ఇది తీసుకోవడం ద్వారా తేలికగా మెరుగైన వైద్యం అందుతుంది. రోగాలకు అయితే దీనికి సంబంధించిన ఇతర పరిమితులు పరిగణిస్తే ఇది అంత సులువైనది ఏమీకాదు. అన్నిడ్రగ్స్ ఇతర వాటితో కలిపినప్పుడు సైడ్స్ ఎఫెక్ట్స్ పాటు అందులో ముఖ్య డ్రగ్స్ ప్రభావాన్ని ఇతర వాటి కారణంగా వాటివాటి ప్రభావాలు దీనిపై పడతాయి. ప్రమాదకర ఫలితాలకు దారితీయొచ్చు. ఈ కారణంగా ఎఫ్‌డిసిలు శాస్త్రీయ నిర్ణీత అనుమతుల ప్రక్రియలో విశ్లేషణ సంక్లిష్టం అవుతుంది. ఫార్మా పరిశ్రమకు ప్రియమైనది ఈఎఫ్‌డిసి మనదేశంలో ఇందుకు కారణం. ఇక్కడగల బహుళ చట్టాల నుండి తేలిగ్గా తప్పించుకోవచ్చని. ప్రజారోగ్యం గురించి పట్టించుకోని పెడధోరణి వలన. ఈ ధరలో 'డిపిసిట్ల మందుల ధరల నిర్దేశిక చట్రం దీని ద్వారానే మనదేశంలో మందుల ధరలు ప్రభుత్వం నిర్ణయిస్తుంది. ఆయా డ్రగ్స్ విడివిడిగా అయితే ఈ డిపిసిట 'స్థిరడోస్ కాంబినేషన్ల ఆనవాయితీగా దీని పరిధిలో లేదు. దీనితో ఫార్మారంగానికి ప్రభుత్వం నిర్దేశకాలు, నిర్ణయాలు తప్పించుకోవడానికి ఇదో రహదారి అయింది. అతి సులభంగా తప్పించుకునే మార్గం అయింది. ఈ అందివచ్చిన అవకాశాన్ని అద్భుతంగా మార్కెట్ అవకాశంగా మలుచుకుని ప్రజా ఆరోగ్య రక్షణ ప్రయోజనాలను గాలికి వదిలి మరి ఫార్మారంగం మార్కెట్ని ఎఫ్‌డిసిలతో నింపింది. వాటికి వైద్యపరంగా హేతుబద్ధత ఏమాత్రం లేనప్పటికీ ఉదాహరణకి యాంటీ ఇన్ఫమేటరీలలో విటమిన్స్ కలపడం, యాంటీ హిస్తామైన్లో యాంటీ డయోరియల్ ఏజెంట్స్ కలపడం, పెన్సిలిన్లో సల్ఫోనామైన్స్ కలపడం, విటమిన్లోఎనాలజిసిక్స్ చేర్చడం లాంటివి అనేకం. ఇలాంటివి మరి ఏ ఇతర దేశం



లోనూ లేకుండటం మన ఫార్మారంగ ప్రత్యేకత. మరీమిక్కిలి పీడిత రోగుల పాలిటిశాపం. దీనివలన ఈ రంగానికిరెండు ప్రయోజనాలు ఉన్నాయి. మొదటిది వీటికి సంబంధించిన ఇండియాన్ ఫార్మాకోఫియా ప్రకారం వీటికి ప్రమాణాలు లేవు. తయారీలోనూ నాణ్యత ప్రమాణాలు పాటించనవసరం లేదు. ఎప్పుడైతే ప్రమాణాల నిర్దేశిత మార్గదర్శకం చట్టం ప్రకారం లేదో ఇక అవి వాటి పరిధిలోకి రానేరావు. నాణ్యత ప్రమాణమే లేనప్పుడు దాని పరిధిలోకి రావటం ఉండదు. దానితో ఏంజరిగినా ఎంత జరిగినా విచారణకు ఆస్కారం ఉండదు. డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్ 1940 ఉన్నప్పటికీ. మహా అయితే మార్కెట్లో శాంపిల్స్ తీస్తే వాటిని నాణ్యత పరీక్షలకొరకు తిరిగి తయారీ దారులకు పరీక్ష నిమిత్తం పంపుతారు. ఏటా వారి ఉత్పత్తులకు వాళ్లేతయారీ, పంపిణీ, శాంపిల్స్ టెస్టింగ్‌లు, ప్రమాణాలు అన్నింటికి వారే సర్వఅధికారులు. ఈ ఎఫ్‌డిసిల వలన మరో ఉపయోగం ధరల రూపంలో ఉంటుంది. అవి వారి ఇష్టానుసారం నిర్ణయించుకోవచ్చు. మచ్చుకి ఒక 30 ఫార్మా కంపెనీలలో ఒకే ఎఫ్‌డిసి ఏసిత్రోమైసిన్ తయారీ దారులు ఉంటే వారంతా పరస్పర పోటీపడతారు. పరస్పర పోటీలో ఒకరికి మించి ఒకరు ధరలుతగ్గించవచ్చు. తద్వారామార్కెట్లో అధికవాటా కొరకు ప్రయత్నిస్తారు. వారి పోటీ కొనుగోలుదారుకు ప్రయోజనకరం అవుతుంది. అదే జిరతోమైసిన్ని మరో డ్రగ్స్ కలిపితే సుఫిక్సిమ్ తోటి ఎఫ్‌డిసి చేస్తే దీనికి వారు ప్రత్యేక, విశిష్టమైన డ్రగ్గా, ఇది ప్రత్యేక అవసరాలు తీర్చుతుంది. అనేసాకుతో అదనంగా ఛార్జ్ చేయొచ్చు. వీరిని మరొకరు అనుసరించవచ్చు. అప్పుడు వారు మరో కొత్త మిశ్రమాలను అన్వేషిస్తారు. అంతిమంగా అందరూ కలిసి అనారోగ్య పీడితులను అదనంగా వైద్యపీడితులుగానుమార్చి పీక్కుతింటారు. విస్తృత ప్రజాఆరోగ్య పరిరక్షణకుఉద్దేశించిన ఆయా నియంత్రణలు, చట్టాలు వాటి పరిధినుండి సులభంగా తప్పించుకునే వీటిని ఏమీ చేయలేనప్పుడు వీటి ఆస్తిత్వానికి అర్థం ఏమిటి? యావత్తు ప్రజల ఆరోగ్యాన్ని, ఆర్థికాన్ని వారి దయాదాక్షిణ్యాలకు వదిలేయడమేనా? ఈ నకిలీ లేక కుహనా మందులకు సామాన్యులు అంతా ఎల్లకాలం అనంత మూల్యం చెల్లించవలసిందేనా? ఘనత వహించిన కొందరు డాక్టర్లు ప్రమేయం లేకుండానే ఇలాంటివన్నీ జరుగుతున్నాయి. వారు ఏ కారణంగా నైతేనేమి ప్రిస్క్రిప్షన్ రాస్తేనేగా, అందుకు సంసిద్ధం అయితేనేగా అమ్మకం దారులు అమ్మేది తయారీదారులు తయారు చేసేది. అయితే డాక్టర్లు అందరికీ నిజానికి వీటి వెనుక ఉన్న చిదంబర రహస్యం తెలియకపోవచ్చు. డ్రగ్స్ మార్కెట్లోకి వచ్చిందంటే అవి అన్ని రకాల నాణ్యత ప్రమాణాలు, ప్రభుత్వ నియంత్రణల మేరకేనని, వాటి అనంతరమేనని వారినిభావిస్తూ ఉండొచ్చు. అందువల్ల కేవలం డాక్టర్లని ఇందులో తప్పు పట్టరాదు. అయితే ఎవరి నిజాయితీకైనా వారిఅంతరాత్మే అసలుసాక్షి. ఈభాగోతం అంతా ప్రభుత్వందృష్టిలో లేకపోలేదు. దీనిపై 1978 లోనే మొదటిప్రభుత్వ అధ్యయన కమిటీ అధ్యయంచేసింది. ఈసమస్య ఉన్నట్లు అంగీకరించింది. వలస కాలపు చట్టమైన డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్ 1940 ప్రకారంకేంద్ర ప్రభుత్వానికి డ్రగ్స్ భద్రత, నాణ్యతకు సంబంధించి ఇండియాలో అమ్మకాలపై ఎలాంటి నియంత్రణలోలేదు. దీనిఅర్థం స్టేట్ డ్రగ్ కంట్రోలర్స్ అధీనంలో ఆయారాష్ట్రాల్లో డ్రగ్స్ తయారీ లైసెన్స్, నాణ్యతప్రమాణాలు వగైరాలు ఉండేవని. ఈకారణంగా కేంద్ర ప్రభుత్వం చేయాల్సింది అనుకున్నా అమ్మకాల నిషేధంలో చేయగలిగింది ఏమీలేదు. అయితే 1982లో మన పార్లమెంటు చట్టంచేసింది. దీనిలో కేంద్ర ప్రభుత్వానికి అధికారాలు సంక్రమించాయి. అవి రోగనివారణలో న్యాయబద్ధంగా లేకుంటే వాటి తయారీని బహిష్కరించాలనేది. అనంతరం 1988లో కేంద్రప్రభుత్వం తన రూల్స్ని సవరించింది. నూతన డ్రగ్స్ తయారీలో కావలసిన, ఉండాల్సిన అవసరం షరతులు విధించింది. దీని పరిధిలోకి ఎఫ్‌డిసిలను తెచ్చింది. భద్రతకు సంబంధించిన ఆధారాలు, డ్రగ్స్‌లోని మూలకాల పనితీరులాంటి వివరాలన్న 'డ్రగ్స్ కంట్రోల్ జనరల్ ఆఫ్ ఇండియ్నా కి సమర్పించాలి. ఆయనే 'సెంట్రల్ డ్రగ్ స్టాండర్డ్ కంట్రోలర్ ఆర్గనైజేషన్ అధిపతి. దీని ప్రకారం స్టేట్‌డ్రగ్ కంట్రోలర్స్ కొత్త డ్రగ్స్ తయారీ లైసెన్సు ఇవ్వరాదు. అవి డ్రగ్ కంట్రోల్ జనరల్ ఆఫ్ ఇండియా వారి భద్రత, ఎఫికేసి డ్రగ్ కంట్రోల్ జనరల్ ఆఫ్ఇండియా ప్రమాణాల అనుమతి లేకుండా ఈ అంశాల పట్ల చట్టం ఇంతస్పష్టంగా ఉన్నప్పటికీ డ్రగ్స్ కంట్రోలర్స్ వీటిని అత్యంత సులువుగా విస్మరించటం, తయారీ లైసెన్సులు డ్రగ్‌కంట్రోల్ జనరల్ ఆఫ్ ఇండియా అనుమతి పొందని వాటికి సాంకేతికంగా విచారించవచ్చు.

# 17 బ్యాంకుల లైసెన్స్ రద్దు చేసిన ఆర్‌బిఐ




**న్యూఢిల్లీ, జనవరి6:** 2023లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏకంగా 17 బ్యాంకుల లైసెన్స్ క్యాన్సిల్ చేసింది. గతం 9 సంవత్సరాల కాలంలో ఒకే ఏడాది ఇన్ని బ్యాంకుల లైసెన్స్ రద్దు చేయడం ఇదే మొదటిసారి. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు..బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్ కింద రూల్స్ అతిక్రమించిన బ్యాంకుల లైసెన్సలను ఆర్‌బీఐ క్యాన్సిల్ చేసింది. ఇందులో లక్నో అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్, శంకర్రావు పూజారి నూతన నగరి సహకారి బ్యాంక్ లిమిటెడ్, శ్రీ శారదా మహిళాకో-ఆపరేటీవ్ బ్యాంక్, హరిహరేశ్వర్ సహకార బ్యాంక్ మొదలైనవి ఉన్నాయి.ఆర్‌బీఐ లైసెన్స్ క్యాన్సిల్ చేసిన 17 బ్యాంకులలో 6 అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంకులే ఉండటం గమనార్హం. ఈ బ్యాంకుల గ్రామీణ బ్యాంకుల కంటే మెరుగ్గా ఉన్నప్పటికీ, పని తీరు విషయంలో అంత ఆశాజనకంగా లేకపోవడం వల్ల ఆర్‌బీఐ లైసెన్స్ రద్దు చేసింది.2022లో 12 సహ కార బ్యాంకులు లైసెన్స్ క్యాన్సిల్ చేసిన ఆర్‌బిఐ, 2023లో 17 బ్యాంకుల లైసెన్స్ రద్దు చేసింది. 2014 తర్వాత మొత్తం సహకార బ్యాంకులు కనుమరుగైనట్లు సమాచారం. ఇందులో అర్బన్,రూరల్ బ్యాంకులు రెండూ ఉన్నాయి. దీన్ని బట్టి చూస్తే బ్యాంకుల పనితీరు సరిగ్గా లేకపోతే ఆ బ్యాంకుల కాలంలో కలిసి పోతాయని తెలుస్తోంది. ఆర్‌బీఐ బ్యాంకుల లైసెన్స్ రద్దు చేయడంతో పాటు గత ఏడాది లెక్కకు మించిన బ్యాంకులకు భారీ జరిమానాలు కూడా విధించింది. ఇందులో కేవలం ప్రైవేటు బ్యాంకులు మాత్రమే కాకుండా, ప్రభుత్వబ్యాంకులు ఉన్నాయి.ఇవన్నీ చూస్తుంటే నియమాలు అతిక్రమించిన ఏ బ్యాంకుకైనా పనిష్మెంట్ తప్పదని స్పష్టంగా తెలుస్తోంది. ప్రజలు తమ వద్ద ఉన్న డబ్బు చిన్న బ్యాంకుల్లో కాకుండా పెద్ద బ్యాంకుల్లో దాచుకుంటే ఎటువంటి సమస్య ఉండదు. చిన్న బ్యాంకుల్లో ఎక్కువ మొత్తం దాచుకుంటే, అలాంటి బ్యాంకుల పనితీరు సరిగ్గా లేనప్పుడు ఆర్‌బీఐ లైసెన్స్ క్యాన్సిల్ చేస్తే.. ఆ భారం సదరు వినియోగదారుడు కూడా భరించాల్సి ఉంటుంది.



## కొద్దిగంటల్లో ఎన్నికలు..
# పోలింగ్ కేంద్రాలు, స్కూళ్లకు నిప్పు

**ఢాకా, జనవరి 6:** పోలింగ్ సమయం దగ్గర పడుతున్న తరుణంలో బంగ్లాదేశ్‌లో హింసాత్మక ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఐదు ప్రాథమిక పాఠ శాలలు, పలు పోలింగ్ కేంద్రాలకు నిప్పంటించారు. ఆదివారం జనవరి 7 దేశవ్యాప్తంగా జరగనున్న ఎన్నికలకు అంతరాయం కలిగించే లక్ష్యంతోనే ఈ తరహా చర్యలకు పాల్పడుతున్నారని పోలీసులు అనుమానిస్తున్నారు. బంగ్లాదేశ్ రాజధాని ఢాకా శివారులోఉన్న గాజీపుర్‌లో చోటు చేసుకున్న ఘటనలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. 'మేం పెట్రోలింగ్‌ను మరింత కట్టుదిట్టం చేశాం. ఎటు వంటి అవాంఛనీయ పరిస్థితులు చోటు చేసుకోకుండా అప్రమత్తంగా ఉన్నాం' అని తెలిపారు. శుక్రవారం కొందరు దుండగులు రైలుకు నిప్పు పెట్టిన ఘటన వెలుగులోకివచ్చింది. దానివల్ల నలుగురు ప్రాణాలు కోల్పోయారు. గత డిసెంబరులోనూ బంగ్లాదేశ్‌లో రైలుకు దుండగులు నిప్పు పెట్టిన విషయం విదితమే. ఆపద్ధర్మ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించాలని 'బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ' (బిఎన్‌పి) డిమాండ్ చేయగా షేక్ హసీనా ప్రభుత్వం దాన్ని తిరస్కరించింది. దీంతో పార్లమెంట్ ఎన్నికలను బిఎన్‌పి బహిష్కరించింది. ఈక్రమంలో ప్రస్తుత ప్రధాని షేక్‌హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ వరుసగా నాలుగోసారి విజయం సాధించడం లాంఛనమేననిసర్వేలు చెబుతున్నాయి.



# జమిలి ఎన్నికలపై సూచనలివ్వండి
## కోవింద్ కమిటీ ఆహ్వానం

**న్యూఢిల్లీ, జనవరి 6:** 'ఒకే దేశం- ఒకే ఎన్నిక'పై అధ్యయనానికి మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో కేంద్రం కమిటీని ఏర్పాటు చేసిన విషయం విదితమే. జమిలి ఎన్నికల నిర్వహణ సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు ఈ కమిటీ చర్యలు ప్రారంభించింది. ఈ క్రమంలోనే ప్రజల నుంచి సలహాలు, సూచనలను ఆహ్వానించింది. దేశంలో జమిలి ఎన్నికలను నిర్వహించేలా ప్రస్తుతం ఉన్న చట్టపరమైన అడ్మినిస్ట్రేటివ్ ఫ్రేమ్‌వర్క్‌లో తగిన మార్పులను సూచించాలని కోవింద్ కమిటీ తాజాగా ఓ ప్రకటనలో కోరింది. జనవరి 15లోగా ప్రజలు తమ సలహాలు ఇవ్వొచ్చని వెల్లడించింది. ఈ సూచనలను కమిటీ వెబ్‌సైట్‌లో పోస్ట్ చేయాలని తెలిపింది. ఒకే దేశం- ఒకే ఎన్నిక కోసం గతేడాది సెప్టెంబరులో ఈ కమిటీ ఏర్పాటైంది. అప్పటి నుంచి రెండుసార్లు సమావేశాలు నిర్వహించింది. ఇటీవల రాజకీయ పార్టీల నుంచి అభిప్రాయాలు కోరింది. జమిలి ఎన్నికలపై న్యాయ కమిషన్ నుంచి కూడా సలహాలు తీసుకుంది.

# షెల్టర్ హోం నుంచి 26 మంది బాలికల అదృశ్యం!




**భోపాల్, జనవరి 6:** మధ్యప్రదేశ్‌లో షాకింగ్‌ఘటనచోటుచేసుకుంది. భోపాల్‌లో చట్టవిరుద్ధంగా నిర్వహిస్తున్న షెల్టర్ హోమ్ నుంచి 26 మంది బాలికలు అదృశ్యమయ్యారు. భోపాల్ శివారు ప్రాంతంలో అంచల్ బాలికల హాస్టల్ నిర్వహిస్తున్నారు. జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఎన్‌సిపిసిఆర్) చైర్మన్ ప్రియాంక్ కనుంగో.. ఈ చిల్డ్రన్స్ హోమ్‌ను ఆకస్మికంగా సందర్శించారు. అయితే రిజిస్టర్‌ను తనిఖీ చేయగా.. అందులో 68 మంది బాలికల ఎంట్రీలు ఉండగా.. 26 మంది గల్లంతయినట్లు గుర్తించారు. అదృశ్యమైన వారిలో గుజరాత్, జార్ఖండ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లోని సెహోర్, రైసెన్, చింద్వారా, బాలాఘాట్ ప్రాంతాలకు చెందిన బాలికలు ఉన్నారు.
అదృశ్యమైన బాలికల గురించి షెల్టర్ హోమ్ డైరెక్టర్ అనిల్ మాథ్యూను ప్రశ్నించగా.. ఆయన పొంతనలేని సమాధానాలు చెప్పాడు. అనుమానం వచ్చిన అధికారి.. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. పోలీసుల దర్యాప్తులో బాలికల హాస్టల్‌లో అనేక అవకతవకలు వెలుగులోకివచ్చాయి. అసలు షెల్టర్‌హోంను అక్రమంగా నిర్వహిస్తున్నట్లు తేలింది. వీధుల్లో ఒంటరిగా కనిపించిన పిల్లలను ఒకచోట చేర్చి, ఎలాంటి లైసెన్స్ లేకుండా ఓమిషనరీ (మతగురువు) ఈ షెల్టర్ హోమ్‌ను నడుపుతున్నట్లు కనుంగో ట్వీట్‌చేశారు. రక్షించిన పిల్లలకు రహస్యంగా క్రైస్తవ మతాన్ని ఆచరించేలా చేశారని ఆరోపించారు. ఈ హాస్టల్‌లో ఎక్కువమంది అమ్మాయిలు ఆరు నుంచి 18 యేళ్ల వారేనని.. వీరిలో అధికంగా హిందువులో ఉన్నట్లు తెలిపారు. కాగా ఈ విషయంగురించి తెలుసుకున్న గవర్నర్.. దీనిపై దర్యాప్తు చేయాల్సిందిగా ఆదేశిస్తూ ప్రభుత్వ ప్రధానకార్యదర్శికి నోటీసులు పంపినట్లు తెలిపారు. ఇక షెల్టర్ హోంలోని మిగతా పిల్లలను చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి అప్పజెప్పారు.

# ఆ ఒక్కమాట అన్నందుకు గొంతులో పొడిచాడు!

**లక్నో, జనవరి 6:** ఉత్తరప్రదేశ్‌లోని బందా జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. ఓ యువతి (25)ని కత్తితో మెడపై పొడిచాడు ఆమె బంధువు. ఇందుకు కారణం ఆయన ప్రపోజల్‌కు ఆమె అంగీకరించకపోవడమే. మరి ఇంతకీ ఆ కీచకుడి ప్రపోజల్ ఏమిటి? ఆమె ఏం అన్నది? అతను ఎందుకు పొడిచాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బందా జిల్లాలోని కొత్వాలీ పోలీసు స్టేషన్ పరిధిలోని డిఎం కాలనీలో యువతి తన మేనమామ ఇంట్లో ఉంటూ చదువుకుంటోంది. ఆమె మామ కుమారుడు ప్రకాశ్(26) కూడా ఆమెతో కలిసి ఒకే కాలేజీలో న్యాయ విద్య చదువుతున్నాడు. అయితే, శుక్రవారం సాయంత్రం పర్సనల్‌గా మాట్లాడాలంటూ ప్రకాశ్ ఆమెను బయటకు తీసుకెళ్లాడు. అప్పుడే తన మనసులోని మాటను బయటపెట్టాడు. పెళ్లి చేసుకోవాలనుకుంటున్నట్లు ఆమెకు తన అభిప్రాయాన్ని చెప్పాడు. అయితే, సదరు యువతి అతనితో పెళ్లికి నిరాకరించింది. ఈ పెళ్లి తనకు ఇష్టం లేదని తేల్చి చెప్పింది. అప్పటికే ప్లాన్ ప్రకారం తన వెంట తెచ్చుకున్న కత్తితో యువతి మెడపై బలంగా నరికాడు. గొంతులో పొడిచాడు. తర్వాత నిందితుడు అక్కడి నుంచి పారిపోయాడు.
ఈ ఘటనలో యువతి తీవ్రంగా గాయపడింది. తీవ్రరక్తపు మడుగులో కొట్టుమిట్లాడుతున్న యువతిని స్థానికులు గుర్తించి, ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమెకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. అయితే యువతి పరిస్థితి విషమంగా ఉందని వారు వెల్లడించారు. కాగా, ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు ప్రకాశ్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడని, అతడిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు బందా ఎఎస్పీ లక్ష్మినివాస్ మిశ్రాతెలిపారు. వివాహ ప్రతిపాదనను తిరస్కరించినందుకే యువతిపై ప్రకాశ్ దాడి చేసినట్లు ప్రాథమిక తేలిందని ఆయన అన్నారు. అయితే నిందితుడు దొరికితే మరింత సమాచారం బయటకొచ్చే అవకాశం ఉందని ఆయన అన్నారు.

## ఐలాండ్‌కు వెళ్లొచ్చిన రెండేళ్ల తర్వాత
# టాప్ మోడల్ ఆత్మహత్య!



**వాషింగ్టన్, జనవరి 6:** మరోసారి తెరపైకి వచ్చిన అమెరికా హైప్రొఫైల్ సెక్స్ కుంభకోణంలో పలు విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ప్రముఖ ఫైనాన్షియల్ జెఫ్రీ ఎప్‌స్టీన్ విమానంలో అతడి పామ్ బీచ్ బంగ్లాకు వెళ్లిన టాప్ మెడల్, రెండేళ్ల తర్వాత ఆత్మహత్యకు పాల్పడింది. ఈ కేసుకు సంబంధించిన రహస్య పత్రాల ద్వారా ఈ విషయం వెలుగులోకి వచ్చింది. రష్యాకు చెందిన రుస్లానా కొర్షునోవా 2008లో న్యూయార్క్‌లోని విలాసవంతమైన భవనం తొమ్మిదో అంతస్తు నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. దానికి ముందు సరిగ్గా రెండు సంవత్సరాల క్రితం ఆమె ఎప్‌స్టీన్‌కు చెందిన 'లోలితా ఎక్స్‌ప్రెస్' విమానంలో అతడితో పాటు ప్రయాణించింది.
వర్జిన్ ఐలాండ్స్‌లోని ప్రైవేట్ ఐలాండ్‌కు వెళ్లింది. పేద, మధ్య తరగతి బాలికలు, యువతులకు భారీ మొత్తం ఆశగా చూపించి, ఆ ఐలాండ్‌కు పిలిపించి ఎప్‌స్టీన్ అఘాయిత్యాలకు పాల్పడేవాడు. ఫ్లైట్ లాగ్‌బుక్ వివరాల ప్రకారం, కొర్షునోవా పలు ప్రముఖ బ్రాండ్‌లకు మోడల్‌గా వ్యవహరించారు. విమానంలో వెళ్లిన సమయంలో ఆమె వయస్సు 18 సంవత్సరాలే. ఎప్‌స్టీన్ అరెస్టు కావడానికి కొన్ని వారాల ముందు వారిద్దరు కలిసి ప్రయాణించారు. అయితే అక్కడికి వెళ్లిన తర్వాత ఏం జరిగిందనేది మాత్రం తెలియరాలేదు. అప్పట్లో రుస్లానా అందానికి ఎంతోమంది ఫిదా అయ్యేవారు. ఆమె మోడలింగ్ రంగాన్ని ఏలుతుందని అంతా భావించారు.
కానీ 20 యేళ్ల వయసులో ఆమె అనూహ్య మరణం అందరిని షాక్‌కు గురిచేసింది. చనిపోవడానికి కొద్ది రోజుల ముందు నుంచి భారీగా బరువు తగ్గిందని ఆమె మాజీ ప్రేమికుడు వెల్లడించాడు. ఆమె లవ్‌లైఫ్‌లో సమస్యలు ఉన్నాయని, కుటుంబాన్ని మిస్ అవుతున్నానని వాపోయేదని మృతి తర్వాత పలు కథనాలు వెలువడ్డాయి.



## గగనతలంలో ఊడిన డోర్..
# విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్

**పోర్ట్‌లాండ్, జనవరి 6:** గగనతలంలో ఓ విమానానికి అత్యవసర పరిస్థితి ఏర్పడింది. టేకాఫ్ అయిన వెంటనే బోయింగ్ విమానం డోర్ ఊడింది.దాంతో ప్రయాణికులు భయభ్రాంతులకు గురయ్యారు. ఈ ఘటనతో సిబ్బంది ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేశారు. అలస్కా ఎయిర్‌లైన్స్‌కుచెందిన విమానం అమెరికాలోని పోర్ట్‌లాండ్ నుంచి ఒంటారియోకు బయలుదేరిన సమయంలో 16వేల అడుగుల ఎత్తులో ఈ ప్రమాదం జరిగింది. 'ఎస్1282 విమానం పోర్ట్‌లాండ్ నుంచి ఒంటారియో బయలుదేరిన కొద్దిసేపటికే సమస్య తలెత్తింది. దాంతో విమానాన్ని వెనక్కి మళ్లించి సురక్షితంగా ల్యాండ్ చేశాం. ఆ సమయంలో విమానంలో 171 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బంది ఉన్నారు. ఈ ఘటనకుగల కారణాలపై దర్యాప్తు చేస్తున్నాం'అని అలస్కా ఎయిర్‌లైన్స్ ఎక్స్‌లో పోస్టుపెట్టింది. దీనిపై యుఎస్ నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డ్‌కూడా దర్యాప్తు ప్రారంభించింది. ఈ ఘటనకు సంబంధిం చిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. ఊడిన డోర్ పక్కనే ప్రయాణికుల సీట్లు ఉన్నాయి. కొందరి ఫోన్లు బయటకు ఎగిరి పడ్డాయి.

# మళ్లీ ఆగిన ట్రూడో విమానం



**ఒట్టావో, జనవరి 6:** కెనడా ప్రధాని జస్టిస్ ట్రూడోను తన అధికారిక విమానం మరోసారి ఇబ్బందిపెట్టింది. జమైకా పర్యటనలో ఉండగా దీనిలో సాంకేతిక సమస్య ఎదురైంది. దీంతో ప్రధాని స్వదేశానికి తిరిగొచ్చేందుకు వీలుగా మరో విమానాన్ని పంపించినట్లు కెనడా తాజాగా వెల్లడించింది. ప్రధాని ట్రూడో ఇటీవల కుటుంబంతో కలిసి వెకేషన్ నిమిత్తం జమైకాకు వెళ్లారు. జనవరి 2వ తేదీన ఆయన అధికారిక విమానంలో సాధారణ తనిఖీలు చేస్తుండగా సాంకేతిక లోపాన్ని గుర్తించారు. ఈ సమస్యతో విమానం పనిచేయదని గుర్తించిన భద్రతా సిబ్బంది, స్వదేశంలోని ఉన్నతాధికారులకు సమాచారమిచ్చారు. దీంతో ఆ మరుసటిరోజు మరో విమానంలో సాంకేతిక నిర్వహణ బృందాన్ని జమైకాకు పంపించినట్లు కెనడా డిపార్ట్‌మెంట్ ఆఫ్ నేషనల్ డిఫెన్స్ అధికార ప్రతినిధి వెల్లడించారు.
వారు మరమ్మతులు చేసిన అనం తరం జనవరి 4న ట్రూడో తన అధికారిక విమా నంలో కెనడాకు చేరుకున్నట్లు ఆ ప్రతినిధి తెలి పారు. ప్రధాని ప్రయాణించిన రాయల్ కెనడియన్ ఎయిర్‌ఫోర్స్ సిసి-144 ఛాలెంజర్స్ విమానాన్ని 2020లో కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. ఇలా సాంకేతిక సమస్య ఎదురవడం నాలుగు నెలల్లో ఇది రెండోసారి. గతేడాది సెప్టెంబర్ జి20 సదస్సు నిమిత్తం భారత్‌కు వచ్చిన సమయంలోనూ ఆయన విమానం నిలిచిపోయిన విషయం విదితమే. దీంతో సదస్సు ముగిసినా ఆయన ఢిల్లీలోనే ఉండాల్సి వచ్చింది. చివరకు రెండు రోజుల తర్వాత ఆయన కెనడాకు తిరుగుపయనమయ్యారు. అయితే కెనడా అధికారిక విమానాలు ఆ దేశ ప్రధానిని ఇబ్బంది పెట్టడం ఇదే తొలిసారి కాదు. 2016లో బెల్జియం బయల్దేరిన విమానం సాంకేతిక సమస్యతో తిరిగి కెనడాకే రావాల్సి వచ్చింది. 2019 అక్టోబరులో గోడను పొరపాటున ఢీకొట్టడంతో విమానం ముక్కుభాగం దెబ్బతిన్నది.




# రాహుల్ యాత్ర లోగో, స్లోగన్ ఆవిష్కరణ

**న్యూఢిల్లీ,జనవరి 6:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత,ఎంపీ రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర తరహాలో మరో యాత్ర చేపడతారని కాంగ్రెస్ ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే శనివారం రాహుల్ గాంధీ చేపట్టే యాత్ర 'భారత్ జోడో న్యాయ యాత్ర'గా నామకరణం చేస్తూ కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే ప్రకటించారు.భారత్ జోడో యాత్ర లోగో, స్లోగన్‌ను ఖర్గే ఆవిష్కరించారు.ఈ యాత్రకు 'భారత్ జోడో న్యాయ యాత్ర'గా నామకరణం చేసి.. 'న్యాయం అందేవరకు' అనే స్లోగన్ పెట్టినట్లు తెలిపారు. ఇక.. ఈ జనవరి 14 నుంచి రాహుల్ గాంధీ చేపట్టే భారత్ జోడో న్యాయ యాత్ర' మణిపూర్‌లోని ఇంఫాల్ నుంచి మహారాష్ట్రలోని ముంబై వరకు బస్సు యాత్ర కొనసాగనుంది.



# విమాన ప్రమాదంలో ఇద్దరు కుమార్తెలు సహా హాలీవుడ్ నటుడి మృతి

**లాస్‌ఏంజిల్స్, జనవరి 6:** విమాన ప్రమాదంలో హాలీవుడ్ నటుడు క్రిస్టియన్ ఒలివర్ దుర్మరణం పాలయ్యారు. ఆయనతో పాటు ఇద్దరు కుమార్తెలు ప్రాణాలు కోల్పోయారు. వారు ప్రయాణిస్తోన్న చిన్నపాటి విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కరీబియన్ సముద్రంలో కూలిపోయింది. తీర రక్షణ దళం ఘటనా స్థలం నుంచి వీరి ముగ్గురితో పాటు పైలట్ మృతదేహాన్ని వెలికితీసింది. జర్మనీలో జన్మించిన క్రిస్టియన్ ఒలివర్ వయసు 51 సంవత్సరాలు.
ఇద్దరు కుమార్తెలు అన్నిక్ (12) మదితా (10)తో కలిసి ఆయన ప్రైవేట్ విమానంలో బెక్వియా నుంచి సెయింట్ లూసియాకు వెళుతోన్న సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఒలివర్ హాలీవుడ్‌తో పాటు జర్మనీలో పలు టివి సిరీస్‌ల్లో నటించారు. కోబ్రా 11 సిరీస్‌తో మంచి పేరు సొంతం చేసుకున్నారు. ది గడ్ జర్మన్, స్పీడ్ రేసర్ సహా మొత్తం 60 సినిమాల్లో ప్రేక్షకులను అలరించారు.

## స్వాతి మలివాల్ రాజీనామాకు
# ఢిల్లీ సిఎం ఆమోదం



**న్యూఢిల్లీ, జనవరి 6:** డిసిడబ్ల్యూ చీఫ్ స్వాతి మలివాల్ రాజీనామాను ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ శనివారం ఆమోదించారు. దానిని వెంటనే లెఫ్టినెంట్ గవర్నర్ ఆమోదానికి ఆయన పంపారు. ఢిల్లీ నుంచి రాజ్యసభ ఎన్నికల్లో ఆప్ అభ్యర్థిగా మలివాల్ ఉన్నారు. రాజ్యసభకు తన నామినేషన్ పత్రాన్ని సోమవారం ఆమె సమర్పించనున్నారు. స్వాతిమలివాల్‌ను రాజ్యసభకు 'ఆప్' నామినేట్ చేయగా, సంజయ్‌సింగ్, నారాయణ్‌దాస్ గుప్తాలను రెండోసారి నామినేట్ చేసింది. కేజ్రీవాల్ అధ్యక్షతన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పిఎసి) ముగ్గురి నామినేషన్లను శుక్రవారం ప్రకటించింది. సంజయ్‌సింగ్, సుశీల్‌కుమార్ గుప్తా, నారాయణ్‌దాస్ గుప్తాల ఆరేళ్ల పదవీకాలం ఈ నెల 27తో ముగియనుంది. ఆప్ హర్యానా విభాగం అధ్యక్షుడుగా ఉన్న సుశీల్‌కుమార్ స్థానంలో మలివాల్‌కు ఈసారి రాజ్యసభ అభ్యర్థిగా 'ఆప్' అవకావం ఇచ్చింది. ఈ మూడు రాజ్యసభ స్థానాలు భర్తీకి ఎన్నికలు అనివార్యమైతే ఈ నెల 19న నిర్వహిస్తారు. నామినేషన్ల దాఖలు గడువు ఈ నెల 9తో ముగుస్తుంది. 10న నామినేషన్ల పరిశీలన, 12న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుంది. 70 మంది సభ్యులున్న ఢిల్లీ అసెంబ్లీలో ఆప్‌కు 62 మంది ఎమ్మెల్యేలు బలం ఉండగా, బిజెపికి 8 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు.

## రూ.2000 నోట్లపై
# మళ్లీ ఆర్‌బిఐ కీలక నిర్ణయం!

**న్యూఢిల్లీ, జనవరి 6 :** గతేడాది మేలో రద్దు చేసిన రూ.2000నోట్లకు సంబంధించి భారతీయ రిజర్వు బ్యాంకు కీలక నిర్ణయం తీసుకుంది. విలువైన రూ.2000 నోట్ల మార్పిడి కోసం పౌరులకు మరో అవకాశం కల్పించింది. దేశంలోని ఆర్‌బిఐ కార్యాలయాలు, పోస్టాఫీసుల వద్ద పెద్దనోట్లను మార్చుకోవచ్చని తెలిపింది. అయితే ఇందుకు గడువును మాత్రం నిర్ణయించలేదని తెలిపింది. అయితే ఇందుకు గడువును మాత్రం నిర్ణయించలేదని తెలిసింది. అయితే రూ.2000 నోట్లు మార్చుకునే పౌరులు ప్రస్తుతం ఆన్‌లైన్‌లో లభిస్తున్న దరఖాస్తు ఫామ్ నింపి పోస్టాఫీసు ద్వారా ఆర్‌బిఐకి పంపవచ్చని రిజర్వ్ బ్యాంక్ చెప్పింది. క్లీన్ నోట్ పాలసీలో భాగంగా గతేడాది మే నెలలో రూ.2000 నోట్లను చలామణి నుంచి ఉపసంహరిస్తున్నట్లు భారతీయ సెంట్రల్ బ్యాంక్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ముందుగా ప్రజలు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్న అప్లికేషన్ ఫారమ్‌ను పూర్తిచేయాలి. ఆ తర్వాత దగ్గర్లోని ఏదైనా స్థానిక పోస్టాఫీసు నుంచి రూ.2000 నోట్లను ఆర్‌బిఐ ఇష్యూ ఆఫీసులకు పంపాలి. ఎఫ్ఎక్యూలో సమాచారంప్రకారం స్థానిక పోస్టాఫీసు నుంచి రూ.2000 నోట్లను ఆర్‌బిఐ ఇష్యూఆఫీసులకు పంపాలి. ఎఫ్ఎక్యూలో సమాచారం ప్రకారం ఒక వ్యక్తి పోస్టాఫీసు బేస్డ్ ఫెసిలిటీతో పాటు 19 ఇష్యూ కార్యాలయాల్లో ఒకేసారి రూ.20,000 వరకు నోట్లను మార్చుకోవచ్చు.

# రూ.100 కోట్ల విలువైన గ్యాంగ్‌స్టర్ గాళ్‌ఫ్రెండ్ బంగ్లా సీజ్

**న్యూఢిల్లీ, జనవరి 6:** స్క్రాప్ మెటల్ మాఫియా, గ్యాంగ్‌స్టర్ రవికానా ఆయన గ్యాంగ్‌కు సంబంధించిన రూ.200 కోట్ల విలువైన ఆస్తులను నోయిడా పోలీసులు సీజ్ చేశారు. అలాగే, సౌత్ ఢిల్లీలోని రవికానా గాళ్‌ఫ్రెండ్ కాజల్ ఝా బంగ్లాపై దాడి చేసి సీజ్ చేశారు. 100 కోట్ల రూపాయల విలువైన ఈబంగ్లాను ఆమెకు బహుమతిగా ఇచ్చాడు. ఉద్యోగం కోసం రవికానా వద్దకు వచ్చిన కాజల్ ఝా ఆతర్వాత ఆగ్యాంగ్‌లో చేరి ముఖ్యమైన సభ్యురాలిగా మారింది.ఈ క్రమంలో తనకు గాళ్‌ఫ్రెండ్‌గా మారిన కాజల్‌కు సౌత్‌ఢిల్లీలోరూ.100 కోట్ల విలువైన బంగళాను గిఫ్ట్‌గా ఇచ్చాడు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 774
## ఇద్దరు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి6:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 774 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ఇద్దరు మరణించారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,17,378కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,79,804మంది కోలుకోగా 4,187 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,387కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది.

# కర్ణాటకలో విస్తరిస్తున్న కరోనా వైరస్
## 1800 యాక్టివ్ కేసులు

**బెంగళూరు,జనవరి 6,ప్రభాతవార్త ప్రతినిధి :** కర్ణాటకలో కరోనా వైరస్ నానాటికి వ్యాపిస్తోంది. శనివారం ఒక్కరోజునే 300 కేసులు కరోనాగా నిర్ధారణ అయ్యాయి.రాష్ట్ర వ్యాప్తంగా ఇవాళ 8500మందికి కరోనా వైద్యపరీక్షలు జరపగా 300మందికి వ్యాధిపీడితులని తేలింది.ఒక్క బెంగళూరులోనే 197మందికి కరోనా సోకింది. ఇదికాకుండా రాష్ట్రంలో జెఎన్.1 వైరస్ బారిన పడిన కేసుల సంఖ్య 200కు చేరుకుంది.రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ ప్రకటించిన అంకె సంఖ్యల ప్రకారం నిత్యం 150నుంచి 200కేసులు కరోనా బాదితులుగా గుర్తిస్తున్నారు.ముందుముందు పండగల సీజన్ కావటంతో రద్దీ ప్రాంతాల్లో బిబిఎంపి మార్షల్స్ కరోనావ్యాధి గురించి ముందు జాగ్రత్త చర్యలు తీసుకునేందుకు ప్రజలను సెన్సిటైజ్ చేయనున్నారు.నగరంలో సోమవారం నుంచి జెఎన్.1 బూస్టర్ డోస్‌ను ఆరోగ్యశాఖ సిబ్బందికి ఆరోగ్య కార్యకర్తలకు ఇతర స్వచ్ఛంద సేవా సంస్థల వారికి సూదిమందుగా ఇవ్వనున్నట్లు బిబిఎంపి పాలికె కమిషనర్ ప్రకటించారు. 60సంవత్సరాలు పైబడిన వారికి ప్రాధాన్యత ఆధారంగా బూస్టర్ డోస్ సూదిమందును ఇస్తామిని తెలిపారు.

## కుమారుడి పెళ్లికి సిఎం రేవంత్‌ను ఆహ్వానించిన షర్మిల

### 18 నిశ్చితార్థం... ఫిబ్రవరి 17న వివాహం



**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీలో చేరిన వైఎస్ షర్మిల శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసానికి వెళ్లి తన కొడుకు పెళ్లికి రావాలని ఆహ్వానిస్తూ వివాహపత్రికను అందజేశారు. ఈ నెల 18న షర్మిల కొడుకు రాజారెడ్డికి అట్లూరి ప్రియతో నిశ్చితార్థం జరుగనున్నది. ఫిబ్రవరి 17న వివాహం జరుగుతుంది. ఇడుపులపాయలో వైఎస్ఆర్ ఘాట్ వద్ద షర్మిల తొలి ఆహ్వాన పత్రికను ఉంచి ఆ తరువాత తన సోదరుడు, ఏపి సిఎం జగన్‌కు వివాహ పత్రికను ఇచ్చారు.

## కాంట్రాక్టర్ల జేబులు నింపేందుకే కాళేశ్వరం

### టిజెఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** కమీషన్లు, ఆంధ్ర కాంట్రాక్టర్ల జేబులు నింపేందుకే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారని టిజెఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. ఈమేరకు శనివారం కాళేశ్వరం ప్రాజెక్టు రీడిజైన్ తప్పులపై తెలంగాణ ఇంజనీర్స్ ఫోరం కన్వీనర్ దొంతుల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పైసలు సంపాదించడమే లక్ష్యంగా పని చేశారన్నారు. తుమ్మిడి హెట్టి దగ్గర, కృష్ణ గోదావరి లింక్ ప్రాజెక్టుకు ప్లాన్ చేశారని, మళ్లీ కేసీఆర్ గెలిస్తే మరికొంతమంది కాంట్రాక్టర్లు లాభపడేవారన్నారు. కాళేశ్వరం వద్దని అనుభవజ్ఞులు చాలామంది చెప్పినా కెసిఆర్ వినకుండా సొంతలాభం కోసం రీడిజైన్



శనివారం ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న టిజెఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం

సమావేశానికి ప్రొఫెసర్ కోదండరాంతోపాటు జస్టిస్ చంద్రకుమార్, సీనియర్ పాత్రికేయులు పాశం యాదగిరి తదితరులు హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా రిటైర్డ్ ఇంజనీర్ లక్ష్మీనారాయణ కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. అనంతరం కోదండరాం మాట్లాడుతూ ఉద్యమ కాలంలో గోదావరి నుంచి నీళ్లకోసం ఎంతోమంది కృషి చేసి ప్రాణహిత ఎల్లంపల్లి లింక్ ద్వారా తెలంగాణ ప్రజలకు మేలు జరుగుతుందని భావిస్తే తెలంగాణ వచ్చిన తర్వాత దాన్ని రీడిజైన్ చేసి నాశనం చేశారన్నారు. బిఆర్ఎస్ నేతలకు ప్రాజెక్టు కట్టాలి నీల్లు ఇవ్వాలని లేకుండేదని ..కేవలం చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బిఆర్ఎస్ కూల్చాలని చూస్తుందని అలాంటి చర్యలు చేస్తే తెలంగాణ ప్రజలు వెంటపడి తరుమాతారన్నారు. జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం మారిన తర్వాత మేడిగడ్డ విషయంలో తప్పులు జరిగాయా లేదా అనే విషయం తెలుసుకోవడం కోసం సమగ్రమైన విచారణ జరపాలన్నారు. గతంలో ఎలాంటి అవకతవకలు లేవని రిపోర్టు ఇచ్చిన అధికారి ఇప్పుడు న్యాయంగా నిజాయితీగా విచారణ చేస్తాడా అని ప్రశ్నించారు. పాశం యాదగిరి మాట్లాడుతూ కాళేశ్వరంలో తప్పులు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# రాష్ట్రానికి వచ్చే అదనపు నిధులపైనే రేవంత్ సర్కార్ ఆశలు

**కేంద్రం నుంచి రూ.15,000 కోట్లు రాబట్టేందుకు వ్యూహం**

**ప్రస్తుతం రూ.10,000 కోట్ల వరకూ రాక**

**2024-25లో అదనంగా రూ.5 వేల కోట్ల కోసం ప్రణాళిక**

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త :** తెలంగాణకు నిధుల రాబట్టే విష యంలో కేంద్రంపై రేవంత్‌రెడ్డి సర్కార్ ఆశలు పెట్టుకుంది. కేంద్రం నుండి సాధ్యమైనంత వరకూ భారీగా నిధులు తెచ్చుకునేందుకు వ్యూహాత్మకంగా ముందుకు వెళుతోంది. కేంద్రంతో వ్యతిరేక వైఖరితో కాకుండా స్నేహ పూర్వకంగా వ్యవహరిస్తూ అధికంగా నిధులు మంజూరు చేయించుకునే దిశగా పావులు కదుపుతోంది. ఈ నేపథ్యంలో ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రధాని నరేంద్రమోడీతో భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. అంతేకాకుండా ఇటీవల రాష్ట్రానికి వచ్చిన నీతి ఆయోగ్ ఛైర్మన్‌తో సమావేశమై రాష్ట్రానికి అధికంగా నిధులు కేటాయించేలా చూడాలని సీఎం కోరారు. శుక్రవారం ఢిల్లీ పర్యటనలో సైతం సీఎం తెలంగాణకు సంబంధిత శాఖలకు అవసరమైన నిధుల కేటాయింపు విషయమై కేంద్ర మంత్రుల దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు తెలుస్తోంది.

మరోపక్క రానున్న 2024-25 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్రానికి దాదాపు 15 వేల కోట్ల రూపాయల మేర నిధులు వచ్చేలా ప్రయత్నాలు ప్రారంభించింది. ప్రస్తుతం వివిధ కేంద్ర పథకాల ద్వారా రాష్ట్రానికి ఏటా దాదాపు 10 వేల కోట్ల రూపాయల మేర నిధులు వస్తుండగా, కొత్త ఆర్థిక సంవత్సరంలో దానికి అదనంగా కనీసం మరో 5 వేల కోట్ల రూపాయలను అయినా రాబట్టాలనే ఆలోచన చేస్తున్నట్లు ఆర్థిక శాఖ అధికారవర్గాల ద్వారా తెలియవచ్చింది. ఇప్పటికే దాదాపు 6 లక్షల కోట్ల రూపాయల మేర అప్పులతో రాష్ట్ర ఖజానా దయనీయ పరిస్థితుల్లో బాధ్యతలు చేపట్టిన కొత్త ప్రభుత్వం పలు ఆర్థిక సవాళ్లను ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీనికి తగినట్లుగా తెచ్చిన అప్పుల చెల్లింపు కోసం ప్రతీ నెల 2 వేల కోట్ల రూపాయలకు తగ్గకుండా రుణాలు చేయాల్సి వస్తోంది. ఈ విధంగా రాష్ట్ర ఖజానాకు చేరే ఆదాయం కన్నా ఖర్చులు అధికం కావడంతో ఆదాయ, వ్యయాల మధ్య తీవ్ర వ్యత్యాసం ఏర్పడుతోంది. ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు నెల మొదటి తేదీన జీతాలు ఇచ్చే పరిస్థితి లేకుండా ఉంది. ప్రస్తుత రాష్ట్ర ఆదాయ వనరులు, పెరుగుతున్న వ్యయం, ఇటీవల ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు, హామీలను అమలు చేయడం వంటి అవసరాలకు సరిపడా నిధులపై దృష్టిసారించింది. ఇందుకు గాను కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేసే వివిధ పథకాల ద్వారా ఎక్కువ నిధులు మంజూరు చేసేలా కార్యాచరణను రూపొందిస్తోంది. కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలను తెలంగాణలో పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవడం ద్వారా నిధులు తెచ్చుకోవాలని భావిస్తోంది. కేంద్రం, రాష్ట్రానికి పేరు వస్తుందని చూడకుండా నిధులు రాబట్టుకోవడంపై దృష్టిసారించి అందుకు అనుగుణంగా వ్యవహరిస్తోంది. దీనికి సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్రం నుండి వీలైనంత ఎక్కువ గ్రాంట్లను రాబట్టేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఇటీవల ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించారు. ఇదే సమయంలో వివిధ శాఖలు పథకాల వారీగా కేంద్రం అందించే మ్యాచింగ్ గ్రాంట్‌ను 100 శాతం వినియోగించుకోవాలని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఆర్థిక శాఖ అధికారులు ప్రభుత్వ ప్రాధాన్యలను గమనంలో ఉంచుకుని కేంద్రం నుండి అధికంగా నిధులు తెచ్చుకునేలా చర్యలు చేపట్టింది.

## హైకోర్టు తరలింపుపై న్యాయవాదుల్లో భిన్నస్వరాలు

### రాజేంద్రనగర్‌కు మార్చవద్దని అడ్వొకేట్లు ఆందోళన

### హైకోర్టు పరిరక్షణ సమితి పేర నిరసనలు

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** ప్రస్తుతమున్న హైకోర్టును రాజేంద్ర నగర్ మండంలోని బుద్వేల్‌కు మార్చాలని ప్రభుత్వం, హైకోర్టు నిర్ణయించడంపై న్యాయవాదవర్గాల్లో బిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రాజేంద్రనగర్ మండలంలో హైకోర్టు భవన నిర్మాణానికి ప్రభుత్వం 100 ఎకరాలు కేటాయిస్తూ జీవో 55 ను శుక్రవారం జారీ చేసిన విషయం తెలిసిందే. ఉన్నత న్యాయస్థానం కోర్టు ప్రాంగణాన్ని మార్చాలని తీసుకున్న నిర్ణయంపై న్యాయవాదులు రెండు వర్గాలుగా చీలిపోయారని చెప్పవచ్చు. ఈ అంశంపై బార్ కౌన్సిల్ కాని. హైకోర్టు బార్ అసోసియేషన్ కానీ ఇంత వరకు పెదవి విప్పలేదు. ఇటివలనే అడ్వకేట్ జనరల్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎ సుదర్శన్ రెడ్డి ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించారు.

నూతన భవన నిర్మాణానికి సహకరించాలని శుక్రవారం బార్ అసోసియేషన్ అధ్వర్యంలో తనకు జరిగిన సన్మాన కార్యక్రమంలో పిలుపునిచ్చారు. అంతేగాక భవన నిర్మాణం కార్యక్రమాన్ని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్



అలోక్ అరాధే వేగంగా పర్యవేక్షిస్తున్నారని చెప్పారు.

ఈ సన్మాన కార్యక్రమంలో న్యాయవాదుల నుంచి పెద్దగా నిరసనలు, అభ్యంతరాలు వ్యక్తంకానప్పటికీ ఆ తర్వాత ఎజిని కలిసి తమ అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఈ విషయమూ పునః పరిశీలించాలని కోరారు. హైకోర్టు షిఫ్టింగ్‌పై అసోసియేషన్ అధ్యక్షుడు పల్లె నాగేశ్వరరావు ఇతర సభ్యులపై ఒత్తిడి పెరిగిందని చెప్పవచ్చు. అసోసియేషన్ హాల్‌లో అధ్యక్షుడు, కార్యవర్గ సభ్యులు అడుగుపెడితే ఇదే విషయమై చర్చ జరుగుతోంది. కోర్టు భవనాన్ని మార్చడంపై కాంగ్రెస్, బిఆర్ఎస్ లీగల్ సెల్ ప్రతినిధులు ఈ విషయమై మౌనంగా ఉంటున్నారు. ప్రభుత్వమే నిర్ణయం తీసుకోవడంతో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చే న్యాయవాదులు మాట్లాడటం లేదు. బిఆర్ఎస్‌కు మద్దతు ఇచ్చే న్యాయవాదులు మాత్రం ఇంకా తమ వైఖరిని వెల్లడించడం లేదు. పార్టీ నిర్ణయం తర్వాత తమ అభిప్రాయం చెబుతామని వారంటున్నారు. ఏ రాజకీయ పార్టీకి అనుబంధంగా లేని లాయర్లు మాత్రం ఉద్యమబాట పట్టారు. ఇప్పటికే హైకోర్టును మార్చవద్దని, ఇప్పుడున్న కోర్టును కొనసాగించాలని కోరుతూ ఇటీవల నల్ల బ్యాడ్జీలతో నిరసన ప్రకటించారు. సోమవారం నుంచి ఆందోళనను ఉధృతం చేస్తామని హైకోర్టు పరిరక్షణ సమితి నాయకులు మామిడి వేణు మాధవ్, రామకృష్ణ కులకర్ణి, మల్లేష్ యాదవ్, గుండ్రాతి శారదాగౌడ్ చెప్పారు. కోర్టును మార్చడం వల్ల సీనియర్ న్యాయవాదులకు ఇబ్బందులు ఉండవు కానీ, జూనియర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వసుందని వేణుమాధవ్ వార్త ప్రతినిధికి చెప్పారు. వేర్వేరు కేసులకు సంబంధించి పలు కోర్టులకు కేసుల నిమిత్తం వెళ్లాల్సి వస్తుందని, మార్చడం వల్ల కష్టమవుతుందని తెలిపారు.

## పెండింగ్ ట్రాఫిక్ చలాన్ల క్లియరెన్స్‌కు మూడు రోజులే గడువు

### ఇప్పటివరకు సర్కారు ఖజానాకు రూ.67 కోట్లు జమ

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పెండింగ్ ట్రాఫిక్ చలాన్లను వాహనదారులు క్లియర్ చేసుకునేందుకు సర్కారు ప్రకటించిన గడువు ఈ నెల 10వ తేదీన ముగుస్తోంది. గత నెల 26వ తేదీన మొదలైన ఈ పథకం వల్ల ఇప్పటి వరకు 77 లక్షలకు పైగా చలాన్లు క్లియర్ అవ్వగా దీనిద్వారా సర్కారు ఖజానాకు సుమారు 67 కోట్ల రూపాయలు జమా అయ్యాయి. ఈ పథకంలో భాగంగా ద్విచక్ర వాహనాలు, ఆటోలకు 80 శాతం, ఫోర్ వీలర్లకు 60 శాతం, ఆర్టీసీ బస్సులు, తోపుడు బళ్లకు 90 శాతం, భారీ వాహనాలకు 50 శాతం రాయితీ ఇస్తూ సర్కారు నిర్ణయం తీసుకోవడం విదితమే. రాష్ట్రంలో మొత్తం మీద రెండు కోట్లకు పైగా పెండింగ్ చలాన్లు వున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో వీటిపై రాయితీ ప్రకటించారు. కాగా ట్రాఫిక్ చలాన్ల విషయంలో ఎవరికైనా సందేహాలు వుంటే 040 27852721, 8712661690 (వాట్సాప్) నంబర్లలో సంప్రదించాలని అధికారులు కోరారు.

## అమాయకుల్ని మోసగిస్తున్న సైబర్ నేరగాడు, ఆన్‌లైన్ మోసగాడి అరెస్టు

### 1.40 కోట్ల నగదు, లాప్‌టాప్‌లు, మొబైల్‌ఫోన్లు జప్తు

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** తెలంగాణతో పాటు దేశ వ్యాప్తంగా అనేక నగరాలలో ఆన్‌లైన్ మోసాలకు పాల్పడుతున్న ఓ నేరగాడిని, గోవా కేంద్రంగా సైబర్ నేరాలకు పాల్పడుతున్న మరో చీటర్‌ను సిటీ సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి కోటీ 40 లక్షల రూపాయల నగదుతో పాటు లాప్‌టాప్‌లు, పెద్ద సంఖ్యలో మొబైల్ ఫోన్లు ఇంకొన్ని వస్తువులను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సిటీ కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి శనివారం మీడియాకు వెల్లడించారు.




సైబర్ నేరగాడు, ఆన్‌లైన్ మోసగాడి అరెస్టు వివరాలను వెల్లడిస్తున్న కొత్వాల్ శ్రీనివాస్‌రెడ్డి

**డెఫాబెట్ వెబ్‌సైట్‌తో ఆన్‌లైన్ గేమింగ్ ద్వారా టోకరా**

మొదటి కేసులో డెఫాబెట్ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్ గేమింగ్‌తో హరియాణాకు చెందిన హితేష్ గోయల్ (36) మోసం చేయసాగాడు. ఢిల్లీ కేంద్రంగా ఓ కార్యాలయం ఏర్పాటు చేసిన ఇతను పలు బ్యాంకుల్లో ఖాతాలు తెరిచి, మర్చంట్ ఐడిలతో, తప్పుడు లావాదేవీలతో తెలివిగా మోసాలు చేస్తూ పోయాడు. ఆన్‌లైన్ గేమింగ్‌కు బానిస లుగా మారిన వారిని ఇతగాడు తనకున్న తెలివి తేటలతో మొదట కొంతమేర నగదు ఇచ్చి, ఆ తరువాత వరుసగా లాగేసుకుంటాడు. దుబాయ్‌తో పాటు పిలిఫైన్స్, హా ంకాంగ్, చైనా సహా పలు విదేశాల నుంచి డెఫాబెట్ అనే వెబ్‌సైట్‌ను కొందరు నిర్వహి స్తూ దేశ వ్యాప్తంగా అనేక నగరాలలో అమాయకులను, అత్యాశపరులను ముం చుతుంటారు. ఈ క్రమంలో నేరగాళ్లు అనేక బ్యాంకు ఖాతాలను చూపుతూ వాటి ద్వారా బాధితుల నుంచి డబ్బులు లాగేసుకుంటున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్‌కు చెందిన ఓ బాధితుడు ఏకంగా 70 లక్షల రూపాయలు మునిగాడు. ఇతని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన సైబర్ క్రైం పోలీసులు విచారణ చేయగా హితేష్ గో యల్ ఉదంతం వెలుగు చూసింది. దీంతో సైబర్ క్రైం పోలీసులు ఢిల్లీకి వెళ్లి హితేష్ గోయల్‌ను అరెస్టు చేయడంతో పాటు అతని వద్ద నుంచి కోటీ 40 లక్షల రూపా యల నగదుతో పాటు 23 మొబైల్ ఫోన్లు, మూడు హార్డ్ డిస్క్‌లు, రెండు లాప్‌టాప్‌లు, 36 బ్యాంకు చెక్‌బుక్‌లు, 52 డెబిట్ కార్డులు జప్తు చేశారు.

**స్టాక్ ఎక్స్ఛేంజి లావాదేవీల పేరిట అమాయకులకు టోకరా..**

ఇక రెండవ కేసులో ఏకంగా స్టాక్ ఎక్స్ఛేంజి లావాదేవీల పేరిట అమాయకులకు టోకరా వేస్తున్న కేటుగాడిని సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. ప్రపంచ వ్యాప్తం గా స్టాక్ ఎక్స్ఛేంజికి వున్న డిమాండ్‌ను సొమ్ము చేసుకునేందుకు గోవాలోని వాస్కోడిగామాకు చెందిన రోనక్ తన్నా (35) అనే కేడుగాడు పక్కాగా పథకం రచించాడు. ఇ ందుకుగానూ ముంబాయికి చెందిన జుడిత్ గోన్ సాల్వ్స్, సనా మహమ్మద్ ఖురేషి అనే ఇద్దరు మహిళల బ్యాంకు ఖాతాలను వాడుకున్నాడు. ఈ కేటుగాడు దుబాయ్‌లో వుండే సైబర్ చీటర్లతో కలిసి దేశ వ్యాప్తంగా అనేక నగరాలలో అమాయకులను పథకం ప్రకారం చీట్ చేయసాగాడు. ఇందుకుగానూ వారి టెలిఫోన్ నంబర్లను సేకరించి వారితో మాట లు కలిపి, తాను స్టాక్ ఎక్స్ఛేంజిలో లావాదేవీల విషయంలో నిపుణుడినని, తాను చెప్పిన కంపెనీల్లో పెట్టుబడులు పెడితే మంచి లాభాలు వస్తామని న మ్మించేవాడు. మొదట్లో రెండు మూడు నెలలు లాభాలు చూపి ఆ తరువాత బిచాణా ఎత్తేయడంలో ఇతను దిట్ట. ఈ క్రమంలో ఇతను హైదరాబాద్‌కు చెందిన ఓ వ్య క్తిని తెలివిగా బోల్తా కొట్టించి మూడు కోట్ల 16 లక్షల 34 వేల 764 రూపాయలను కాజేశాడు. ఈ క్రమంలో బాధితుడి నుంచి ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు విచా రణ చేబట్టగా రోనక్ గోల్‌మాల్ బాగోతం రట్టయ్యింది. ఇతగాడిని గోవాలో అరెస్టు చేయడంతో పాటు అతని వద్ద నుంచి రెండు లాప్‌టాప్‌లు, ఆరు సెల్‌ఫోన్లు, ఐదు చెక్ బుక్‌లు. ఆరు సిం కార్డులు, 15 డెబిట్ కార్డులు జప్తు చేశారు. ఈ కేసులో ఇతనికి సహకరించిన ఇద్దరు మహిళలకు సిఆర్‌పిసి 41 కింద తాఖీదులు అందజేసి వి వరణ కోరారు. ఈ తరహా కేటుగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని కొత్వాల్ శ్రీనివాస్ రెడ్డి కోరారు. ఈ నేరగాళ్లను అరెస్టు చేసిన సిసిఎస్ పోలీసులను ఆయన అభినందించారు. ఈ సమావేశంలో సిసిఎస్ జాయింట్ సిపి రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.250 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ముందుకువచ్చిన వెల్‌స్పన్ గ్రూప్

### గ్రూప్ చైర్మన్ బి.కె.గోయెంకాతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 6:** తెలంగాణ రాష్ట్రంలో మరిన్ని పెట్టుబడులు పెట్టేందుకు వెల్‌స్పన్ గ్రూప్ సంసిద్దత వ్యక్తం చేసిందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. శనివారం డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ సచివాలయంలో వెల్‌స్పన్ గ్రూప్ చైర్మన్ బి.కె. గోయెంకా వారి ప్రతినిధులతో ముఖ్యమంత్రి మాట్లాడుతూ తమ కంపెనీ భవిష్యత్తులో చందన్ వ్యాలీ పరిశ్రామిక విభాగంలో ప్రారంభించబడిన ఐటీ సేవలలో రూ. 250 కోట్ల పెట్టుబడి పెడతామని చెప్పారు. టైర్ 2, 3లలోని ఐటీలను అభివృద్ధి పరిచి ప్రమోట్ చేసేందుకు గాను వికారాబాద్, అదిలాబాద్ జిల్లాలోని యువతకు ఐటీ ఉద్యోగాలను కల్పించేందుకు తమ కంపెనీ




సమావేశం అయ్యారు. పరిశ్రమల అభివృద్ధికి, పెట్టుబడులను ఆహ్వానించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త ఫ్రెండ్లీ పాలసీని అనుసరిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. తమ ప్రభుత్వ సహాయ సహకారాలను ఎప్పుడూ ఉంటాయని సిఎం వెల్లడించారు. తమ ప్రభుత్వ సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని ముఖ్యమంత్రి వెల్లడించారు. వెల్‌స్పాన్ గ్రూప్ చైర్మన్ బి.కె. గోయెంకా సిద్దంగా ఉన్నదని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, ఐటి ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్, స్పెషల్ సెక్రటరీ డాక్టర్ విష్ణువర్దన్‌రెడ్డి, సిఎం స్పెషల్ సెక్రటరీ అజిత్‌రెడ్డి, వెల్‌స్పాన్ గ్రూప్ హెడ్(కార్పొరేట్ వ్యవహారాలు) చింతన్ థాకర్, శ్రీన భార్గవ మొవ్వ తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్‌లో అక్రమంగా తరలిస్తున్న 38 కిలోల గంజాయి పట్టివేత



మేడ్చల్‌లో అక్రమంగా తరలిస్తున్న గంజాయిని పట్టుకున్న పోలీసులు

**మేడ్చల్, జనవరి 6, ప్రభాతవార్త:** మేడ్చల్ చెక్‌పోస్టు వద్ద ద్విచక్రవాహనంపై అక్రమంగ తరలిస్తున్న 38కిలోల గంజాయిని మేడ్చల్ పోలీసులు పట్టుకున్నారు. శనివారం మేడ్చల్ చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీలలో భాగంగ వాహనాలు తనిఖీలు చేస్తుండగ ద్విచక్రవాహనంపై ఇద్దరు గంజాయిని తరలిస్తున్నందున వారిని పోలీసులు పట్టుకున్నారు. సుమారు 38కిలోల గంజాయిని అక్రమంగ తరలిస్తున్నట్లు గుర్తించి కిష్టాపూర్ గ్రామానికి చెందిన ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. ఉత్తమ్ చౌదరిని, నాతూరామ్‌లను పోలీసులు అదుపులోకి తీసుకుని మేడ్చల్ పిఎస్‌కు తరలించారు. మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# తెలంగాణలో పందెం కోళ్లు సిద్ధం

**ఒక్కో కోడి ధర రూ.10 వేలు నుండి రూ.లక్ష !**

**సరిహద్దు ప్రాంతాల్లో పెద్దఎత్తున ఏర్పాట్లు**

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** సంక్రాంతి పండుగ దగ్గర పడుతున్న నేపథ్యంలో తెలంగాణలో కోడి పందాలకు విస్తృతంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. భారీ ఎత్తున పందెం కోళ్లను వాటి నిర్వహకులు సిద్ధం చేస్తున్నారు. దీంతో వాటికి డిమాండ్ భారీగా పెరిగింది. రాష్ట్రంలోని ఖమ్మం, ఆదిలాబాద్, నల్లగొండ, సూర్యాపేట్, భువనగిరి, భూపాలపల్లి, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నారాయణ్‌పేట్ తదితర సరిహద్దు జిల్లాల్లోని వివిధ ప్రాంతాల్లోన కోడి పందాలను వేసేందుకు నిర్వహకులు సన్నద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో పందెం కోళ్లకు డిమాండ్ పెరిగింది. ఒక్కో కోడి ఖరీదు కనీసం 10 వేల రూపాయల నుండి లక్ష రూపాయల వరకూ రేటు పలుకుతోంది. ప్రధానంగా పందెం కోడి పుంజు రంగును బట్టి ధర పలుకుతోంది. నెమలి (మల్టీ కలర్), కాకి (నలుపు), డేగా (ఎరుపు), కోడి (తెలుపు) అని నాలుగు కేటగిరీలుగా వర్గీకరిస్తున్నారు. ఇందులోనే రసంగి, బ్రాసి, పార్ల అనే ఉప వర్గాలు కూడా ఉండటం విశేషం. పందె కోళ్ల పెంపకం దార్ల సమాచారం మేరకు సాధారణంగా కోడి పందాల కోసం ఏడాదిన్నర నుండి రెండేళ్ల వయస్సున్న కోళ్లను ఉపయోగిస్తారు. ఈ పందెం కోళ్ల పెంపకం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతారు. మటన్ కీమా, జీడి పప్పు, బాదం పప్పు, పిస్తా, కాజా, ఉడికించిన గుడ్లు, తృణ ధాన్యాలు వంటి ప్రత్యేకమైన, బలవర్ధకమైన వాటిని ఆహారంగా పెట్టి వాటిని కంటికి రెప్పలా పెంచుతారు. మరోపక్క కోడి పందాల నిర్వహణ చట్ట వ్యతిరేకం



కావడంతో దానిపై నిషేధం ఉన్నా కోడి పందాలను రహస్యంగా దట్టమైన చెట్ల మధ్య నిర్వహిస్తుండటం ప్రతీ ఏటా జరుగుతుండటం సర్వసాధారణమైంది. ఈ పందాల నిర్వహణకు పలువురు ప్రజాప్రతినిధుల అండదండలు ఉంటున్నాయనేది బహిరంగంగా తెలిసిన విషయమే. ఈ నేపథ్యంలో జరిగే పందాల్లో కోళ్ల రంగు, వాటి స్థితిగతులను ఆధారంగా చేసుకుని ఏటా లక్షలాది రూపాయల మేర బెట్టింగులు కట్టడంతో ఈ పందాల్లో కోట్లాది రూపాయల చొప్పున చేతులు మారుతుండటం గమనార్హం. రంగు వంటి వాటిని ఆధారంగా చేసుకుని ఒక్కో పందెం కోడిపై 10 వేల రూపాయల నుండి 50 లక్షల రూపాయల వరకూ బెట్టింగులు జరుతుంటాయి. ఈ పందాలకు ఇతర రాష్ట్రాల నుండి సైతం వచ్చి బెట్టింగులు కాయడం ప్రతీ ఏటా జరుగుతుండటంతో ఆ మేరకు వాటి నిర్వహకులు భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలియవచ్చింది.



శనివారం సచివాలయంలో మాజీ గవర్నర్ ఇఎస్ఎల్ నరసింహన్‌కు జ్ఞాపికను అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

# హైదరాబాద్‌లో ఫార్ములా-ఇ రేస్ రద్దు

## ఫెడరేషన్ ఇంటర్నేషనల్ ఆటోమొబైల్స్ వెల్లడి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 6:** భాగ్యనగరం వేదికగా జరగాల్సిన ఫార్ములా-ఈ కార్ల రేస్ రద్దు అయ్యింది. ఫిబ్రవరి 10న జరగాల్సిన ఈ-ప్రిక్స్ రౌండ్‌ను విరమించుకుంటున్నట్లు ఫెడరేషన్ ఇంటర్నేషనల్ ఆటోమొబైల్స్ అధికారికంగా ప్రకటించింది. ప్రస్తుత ప్రభుత్వం నుంచి స్పష్టమైన నిర్ణయం రాకపోవడమే ఇందుకు కారణమని వెల్లడించింది. గత ప్రభుత్వంతో రేసు నిర్వహణ కోసం అక్టోబర్ 23న చేసుకున్న ఒప్పందాన్ని... తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా మున్సిపల్ శాఖ రద్దు చేసినట్లు తెలిపింది. ఒప్పంద ఉల్లంఘనపై మున్సిపల్ శాఖపై చట్టపరమైన చర్యల కోసం నోటీసులు జారీ చేస్తామని పేర్కొంది.

### కాంగ్రెస్ ప్రభుత్వ తిరోగమన నిర్ణయమే: మాజీమంత్రి కెటిఆర్

భాగ్యనగరంలో జరగాల్సిన ఫార్ములా-ఈ రేస్ రద్దుపై మాజీ మంత్రి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ట్విట్టర్(ఎక్స్) వేదికగా స్పందించారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న తిరోగమన నిర్ణయమని విమర్శించారు. అభివృద్ధికి ఆంటకం కలిగించే నిర్ణయాలు సరికావని... ఈ ప్రిక్స్ వంటి ఈవెంట్‌లు ప్రపంచవ్యాప్తంగా మన బ్రాండ్‌ను పెంచుతాయని చెప్పారు. అలాంటి ఈవెంట్‌లు నిర్వహించకపోవడం తిరోగమన స్థితికి వెళ్లడమేనని చెప్పారు. హైదరాబాద్ కేంద్రంగా పెట్టుబడులను ఆకర్షించేందుకు ఫార్ములా - ఈరేస్‌ను బిఆర్ఎస్ హయాంలో చక్కటి అవకాశంగా ఉపయోగించుకున్నట్లు పేర్కొన్నారు. సస్టయినబుల్ మొబిలిటీ సొల్యూషన్స్‌కు కేంద్రంగా రాష్ట్రాన్ని ప్రమోట్ చేసేందుకు తాము తెలంగాణ మొబిలిటీ వ్యాలీని కూడా ప్రారంభించినట్లు చెప్పారు.

# తెలుగు భాషకు పత్రికలే ప్రాణం

## వార్త సహసంపాదకులు ఎవివి ప్రసాద్

## తెలుగు భాష సర్వదా సజీవం:

## ఎపి హైకోర్టు విశ్రాంత జడ్జి భవానీప్రసాద్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 6, ప్రభాతవార్త:** తెలుగు భాష సజీవంగానే ఉంటుందని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ గ్రంధి భవానీప్రసాద్ అన్నారు. రాజరాజ నరేంద్ర వేదికపై శనివారం మధ్యాహ్నం 'పత్రికా సాహిత్య సదస్సు' నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జస్టిస్ భవానీప్రసాద్ మాట్లాడుతూ తెలుగు పత్రికలను కొని చదివి ప్రోత్సహిం చాలన్నారు. తెలుగు నేర్చు కోవడమే కాకుండా రాయడం, మాట్లాడటం విస్తృతంగా అలవాటు చేసుకోవాలని తద్వారా తెలుగు జాతికి కీర్తి పెంచాలని ఆయన సూచించారు.




### 'భాషకు పత్రికలే ప్రాణం'

తెలుగు భాషకు పత్రికలే ప్రాణమని వార్త సహసంపాదకులు ఎవివి ప్రసాద్ అన్నారు. పత్రికలు లేకుంటే భాష కనుమరుగయ్యే ప్రమాదం ఉందన్నారు. నాడు ఇంగ్లీష్ నేర్చుకోవాలంటే ఆంగ్ల పత్రికలు చదివే వారన్నారు. జ్యోతి సంపాదకులు నాంపల్లి శ్రీనివాసశర్మ, ఆంధ్రపత్రిక సంపాదకులు మాశర్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం గేయ సాహిత్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని ఆంధ్రప్రదేశ్ విశ్రాంత న్యాయమూర్తి భవానిప్రసాద్ చేతులమీదుగా సన్మానించి సత్కరించారు.

# ఇంటర్ విద్యార్థులకు 4 రోజులు సంక్రాంతి సెలవులు

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** తెలంగాణలోని జూనియర్ కాలేజిలకు నాలుగురోజులు సంక్రాంతి సెలవులు ఇంటర్‌బోర్డు ప్రకటించింది. ఈనెల 13నుంచి 16 వరకు ఇంటర్మీడియట్ విద్యార్థులకు సెలవులు ఉంటాయని తిరిగి 17న కళాశాలలు పున:ప్రారంభం అవుతాయని తెలంగాణ స్టేట్ ఇంటర్మీడియట్ విద్యామండలి అధికారిణి కంజర్ల వసుంధర దేవి పేరిట ఉత్తర్వులు వెలువడ్డాయి. సెలవు సమయంలో ప్రైవేటు కళాశాలలు మాధ్యమిక విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని వసుంధర దేవి హెచ్చరించింది.

# స్వచ్ఛ అవార్డులలో తెలంగాణ హవా.. నాలుగు అవార్డులు

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** స్వచ్ఛ అవార్డులలో తెలంగాణలో తన హవానుమరోసారి కొనసాగించింది. స్వచ్ఛ భారత్ పట్టణ విభాగంలో తెలంగాణాకు నాలుగు అవార్డులు దక్కాయి. జాతీయ స్థాయిలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్‌కు అవార్డు దక్కింది. దక్షిణ భారతదేశ విభాగంలో సిద్దిపేట, గుండ్లపోచంపల్లి, నిజాంపేట పట్టణాలు అవార్డులు దక్కించుకున్నాయి. కాగా ఈ అవార్డులను ఈనెల 11వ తేదిన కేంద్ర ప్రభుత్వం ఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లో ఇవ్వనుంది.

# తెలంగాణ వనరులు దోచిన దొంగలు కెటిఆర్, హారీశ్‌రావు

## కాంగ్రెస్ అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే మృత్యుంజయం

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** తెలంగాణ వనరులని తొమ్మిది సంవత్సరాల పాటు దొంగిలించిన దొండలు కెటిఆర్, హరీష్‌రావులని కాంగ్రెస్ అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుజయం ఆరోపించారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ సోనియాగాంధీ ఇచ్చిన ఆరుహామిలను ప్రభుత్వం వందరోజుల్లో అమలు చేసి తీరుతుంది అని ఘంటాపథంగా ఆయన చెప్పారు. బిఆర్ఎస్ అలియాస్ టిఆర్ఎస్ గత పదేళ్ళలో చేసిన వాగ్ధానాలు ఏవైనా అమలు చేసిందా మీకు ప్రజల్లోకి వెళ్ళే దమ్ముధైర్యం ఉందా అని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వపథకాలపేరుతో గతంలో మీరు ప్రభుత్వంలో ఉన్నపుడు ప్రజల నుంచి డబ్బులు దండుకున్నారని విమర్శించారు. 2020 రబీ సీజన్ నుంచి 2023 వరకు ఒకలక్షా పదివేల టన్నుల ధాన్యం రైస్‌మిల్లర్ల వద్దనే ఉండిపోయింది. ఇది అతి పెద్ద కుంభకోణం అని ఆయన అన్నారు.

# ఆరు గ్యారంటీలు అమలుచేసి తీరుతాం

## రూ. 7లక్షల కోట్లు అప్పుల్లోకి నెట్టేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం

## ఉద్యోగులకు 1న జీతాలు ఇచ్చిన ఘనత కాంగ్రెసే ప్రభుత్వానిదే

## బనిగండ్లపాడు ప్రజాపాలనలో పాల్గొన్న డిప్యూటీ సిఎం భట్టి




**ఎర్రుపాలెం, జనవరి 6, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రకటించిన 6గ్యారంటీలు అమలు కాకుంటే బాగుండదని ప్రతిపక్షాలు కోరుకుంటున్న కలలను నిజం కానివ్వం. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు వచ్చిన అధిగమించి 6గ్యారంటీలను కచ్చితంగా అమలు చేసే తీరుతామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు గ్రామంలో ప్రజాపాలన అభయహస్తం ధరఖసాస్తుల స్వీకరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం హాజరైయ్యారు. ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కౌంటర్‌లను పరిశీలించి దరఖాస్తుదారుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు కూడా నిండలేదు. 6గ్యారంటీలు అమలు చేయడంలో ఫెయిల్ అయ్యారని విమర్శిస్తున్నారు. ప్రజల చేత వాతలు పెట్టుకొని అదికారం కోల్పోయిన బీఆర్ఎస్ నాయకులు మాటలు అధికారాన్ని వదిలిపెట్టకుండా ఉండలేక పోతున్నట్లు ఉన్నాయని ఎద్దేవా చేశారు. కాంగ్రెష్ చెప్పింది చేస్తుందని, గతంలో ఇండ్ల స్ధలాలు పంపిణీ చేశామని, ఇందిరమ్మ ఇండ్లు కట్టించామన్నారు. 10సంవత్సరాలు పాలన చేసిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏ ఒక్కరికి ఇంటి స్ధలం ఇవ్వలేదని, డబుల్ బెడ్ రూం కట్టిస్తామని చెప్పి ఇందిరమ్మ ఇల్లు కూడా ఇవ్వలేదని విమర్శించారు. రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి భవిష్యత్తు తరాలను తాకట్టుపెట్టి రూ. 7లక్షల కోట్లు అప్పుల్లోకి గత ప్రభుత్వం ఈ రాష్ట్రాన్ని నెట్టివేసిందని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దివాలా తీయించిన రాష్ట్ర ఖజానాను ఊడ్చి వేసిన, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న వాటిని అధిగమించి 1వ తేదీన ఉద్యోగులకు జీతాలు ఇచ్చిన ఘనత ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకు రావడానికి అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం జరిగిన డిసెంబర్ 28న 6 గ్యారంటీల అమలుకు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు.

6 గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ మాటలను విశ్వసించి ప్రజలు అద్భుతమైన తీర్పు ఇచ్చారని ప్రజలు ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. 6 గ్యారంటీల అమలుకు కావాల్సిన బడ్జెట్ ప్రిపరేషన్ కోసమే ప్రజా పాలనలో దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు.

### కరెంటు కావాలా? కాంగ్రెస్ కావాలా?

అన్నటువంటి బీఆర్ఎస్‌కు చెంపపెట్టు లాగా కరెంటు కావాలి... కాంగ్రెస్ కావాలి... అని ప్రజలు తీర్పు ఇచ్చారని తెలిపారు. 2014 సంవత్సరానికి ముందు ఉన్న ప్రభుత్వాలు భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని విద్యుత్ ప్లాంట్లను నిర్మాణం చేయడంలో అవి ప్రొడక్షన్‌లోకి వచ్చి గత 10సంవత్సరాలుగా తెలంగాణలో కరెంటు కోతలు లేవని, అది తమ గొప్పతనమే అని గత బ ఈఆర్ఎస్ ప్రభుత్వం చెప్పుకోవడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో భద్రాద్రి వపర్ ప్లాంట్ ప్రాఎక్టును అవుట్ డెడ్ టెక్నాలజీతో నిర్మాణం చేసి తెలంగాణ ప్రజలకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం భారంగా మార్చిందని అన్నారు. దామరచర్లలో నిర్మాణం చేస్తున్న యాద్రాద్రి పవర్ ప్లాంట్ ఇప్పిటికీ ప్రారంభం కాలేదని, బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో ప్రారంభించిన 2ప్రాజెక్టులు ప్రారంభం కాకుండా కరెంటును అప్పటి పాలకులు ఎక్కడి నుంచి తెచ్చి ఇచ్చారని ప్రశ్నించారు. కరెంటు పై మాయమాటలు చెప్పి రాష్ట్ర ప్రజలను మోసం చేసిందన్నారు. విద్యుత్ రంగంపై రూ. 1.10లక్షల కోట్లు అప్పుల భారం గత ప్రభుత్వం మోపినప్పటికి ఆ ఇబ్బందులను అధిగమిస్తూ రాష్ట్ర ప్రజలకు 24గంటల పాటు నాణ్యమైన కరెంటు ఇవ్వడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తికి ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషిస్తు న్నామని వివరించారు. ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు గ్రామంలో శిథిలావస్థకు చేరిన కళాశాల నిర్మాణానికి గ్రామంలో 2 కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం కోసం నిధులను మంజూరు చేస్తామని వెల్లడించారు.

### డిప్యూటీ సిఎంకు ఘన స్వాగతం

బనిగండ్లపాడు ప్రజా పాలన కార్యక్రమానికి హాజరైన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు జిల్లా కలెక్టర్ గౌతమ్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ డీసీపీ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుదాకర్‌రెడ్డి తదితర నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. కేరళ రాష్ట్రానికి చెందిన కథాకళి కళాకారులు మేళతాళాలు, వాయిద్యాలతో స్వాగతం చెప్పడం విశేషం. గ్రామంలోని శ్రీ భక్త ఆంజనేయస్వామి దేవాలయం శ్రీ వేణుగోపాలస్వామి సన్నిధి దేవాలయంలో భట్టి విక్రమార్క ప్రత్యేక పూజలు చేశారు. అక్కడి నుంచి ర్యాలీగా ప్రజాపాలన కార్యక్రమానికి ప్రత్యేక వాహనంలో వస్తూ మార్గమధ్యంలో ఉన్న అమరజీవి శీలం సిద్దారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# ముగిసిన ప్రజాపాలన

## కోటీ 25 లక్షల అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 6:** కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలే లక్ష్యంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం ముగిసింది. సంక్షేమ పథకాల అమలు కోసం వారం రోజులుగా అర్హులందరి నుంచి అధికారులు అర్జీలు స్వీకరించారు. చివరి రోజు ప్రజాపాలనలో పెద్ద ఎత్తున పాల్గొన్న స్థానిక ప్రజాప్రతినిధులు, మంత్రులు అభయహస్తం దరఖాస్తుల్ని స్వీకరించారు. ఇప్పటి వరకు కోటీ 24లక్షల 85వేలు 383 అభయహస్తం దరఖాస్తులను ప్రభుత్వం స్వీకరించింది. కాగా, దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, ఇప్పుడు దరఖాస్తు చేయలేకపోయిన వారు తర్వాత కూడా దరఖాస్తు చేసుకోవచ్చని మంత్రులు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల వద్దకు వెళ్లి దరఖాస్తులు చేసుకోవచ్చనని పేర్కొన్నారు.

# టూరిజం అభివృద్ధి కార్పొరేషన్ ఎండిగా రమేశ్‌నాయుడు నియామకం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 6:** సిఐడిలో డిఐజీగా విధులు నిర్వహిస్తున్న కె.రమేశ్‌నాయుడు బదిలీ అయ్యారు. ఆయనను రాష్ట్ర టూరిజం డవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీగా నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు.

# జనావాసాలకు దూరంగా డంపింగ్‌యార్డులు

## అధికారులకు సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** హైదరాబాద్ చుట్టూ నాలుగువైపులా నాలుగు డంప్ యార్డులను జనావాసాలకు దూరంగా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. ఈ డంప్‌యార్డుల వల్ల ప్రజల ఆరోగ్యానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శనివారం అధికారులతో సిఎం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు పలు అంశాలను సిఎంకు వివరించారు. ప్రస్తుతం హైదరాబాద్ నగరానికి మొత్తం ఒక్కటే జవహర్‌నగర్ డంపింగ్‌యార్డు ఉన్నదని, ప్రతిరోజు సుమారు 8000 టన్నుల చెత్తను జవహర్‌నగర్ డంపింగ్‌యార్డుకు చేరవేయడం జరుగుందని, దంప్‌యార్డు వల్ల వాయు కాలుష్యం, చెడువాసన వంటి వాటిలో సమీక్ష ప్రజలకు ఇబ్బంది మారడంతో నగరానికి దూరంగా శంషాబాద్, మెదక్ వైపు దంప్‌యార్డులకు సంబంధించిన స్థలాలను పరిశీలించామని అధికారులు సిఎం దృష్టికి తీసుకుని వచ్చారు. వాటిని పరిశీలించిన తగిన ఏర్పాటు చేయాలని అధికారులను సిఎం ఆదేశించారు. సిఐఐ ప్రతినిధులతో సమావేశంలో మెట్రోరైల్ రూట్ విస్తరణపై జరిగిన చర్చలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోమారు స్పష్టత ఇచ్చారు.

### మూసీనది పరివాహక ప్రాంతం..

మూసినది పరివాహక ప్రాంతాన్ని తొలిదశలో 55 కిలోమీటర్ల మేర మెట్రో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. రింగ్‌రోడ్డు నుంచి రింగ్‌రోడ్డు మొత్తం ప్రాంతాలను అభివృద్ధిచేసేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని సిఎం తెలిపారు. మూసి నది పరివాహక ప్రాంతాల్లో ఐకానిక్ డిజైన్లతో అమ్యూజ్‌మెంట్ పార్కులు, వాటర్ ఫాల్స్, చిల్డ్రన్ వాటర్ స్పోర్ట్, స్ట్రీట్ వెండర్స్, బిజినెస్ ఏరియా, షాపింగ్ మాల్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు.

### కొత్త హైకోర్టు ప్రాంగణంలో

### న్యాయమూర్తులకు గృహ సముదాయం: సిఎం

నూతనంగా రాజేంద్రనగర్ మండలంలో నిర్మించనున్న హైకోర్టు నూతన భవన ప్రాంగణంలో కోర్టుల సముదాయంతో పాటు న్యాయమూర్తులకు గృహ సముదాయం ఇతర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది. అదేవిధంగా శిక్షణా తరగతులకు ప్రత్యేక సముదాయాలు కూడా ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి వెల్లడించారు. శనివారం ఆయన ఒక వార్తా సంస్థతో మాట్లాడుతూ ఈ విషయం వెల్లడించారు. అదే విధంగా ప్రతిష్టాత్మక నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఒక న్యాయ కళాశాలను కూడా ఇదే క్యాంపస్‌లో ఏర్పాటు చేయనున్నారు. నల్సార్ యూనివర్సిటికి ప్రధాన న్యాయమూర్తి చాన్స్‌లర్ అయినందున ఈ విషయం సిజే పరిశీలించనున్నారని వెల్లడించారు. తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్‌అరాధేను కలిసి కోర్టులు, మౌలిక వసతులతో పాటు ఇతర పెండింగ్ అంశాలపై చర్చించానని తెలిపారు.

### నీటి ఎద్దడిని తీర్చేందుకు కాంగ్రెస్ సర్కార్ యత్నాలు

నైరుతి రుతుపవనాలు ఆశించిన రీతిలో కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో వర్షించకపోవడంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణానదిపై వున్న రిజర్వాయర్లు దాదాపు అడుగంటిపోయాయి. జనవరి నెలలోనే తాగునీటి ఎద్దడి మహబూబ్‌నగర్ నుంచి మొదలు కొని ఆంధ్రప్రదేశ్ జిల్లాల్లో నెలకొన్నది. ఈ క్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేసవి నీటి ఎద్దడి తట్టుకొనేందుకు ఇప్పటి నుంచే ప్రయత్నాలు మొదలు పెట్టారు. అందులో భాగంగా కర్ణాటక ప్రభుత్వంతో చర్చలు జరిపి తాగునీటి అవసరాలకోసం నీటిని విడుదల చేయించుకోవాలనే సంకల్పంతో వున్నారు.

### తెలంగాణ విద్యారంగాన్ని దేశానికి ఆదర్శంగా నిలిపాలి

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగాన్ని దేశానికి ఆదర్శంగా నిలిచేలా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఇందుకుగానూ ప్రభుత్వ పాఠశాలల్లో తగిన మౌలిక సౌకర్యాలను కల్పిస్తూ ఉపాధ్యాయుల కొరతన లేకుండా తమ ప్రభుత్వం తగిన చర్యలు చేపడుతుందని ముఖ్యమంత్రి అన్నారని పిఆర్‌టియుటిఎస్ సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పింగిలి శ్రీపాల్‌రెడిన, బీరెల్లి కమలాకర్‌రావు తెలిపారు. సచివాలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొత్త డైరీని ఆవిష్కరించారు.

# ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ గెలిచింది

## బిఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 6:** ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ పార్టీ గెలిచిందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆరోపించారు. శనివారం తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ పెద్దపల్లి లోక్‌సభ నియోజకవర్గ సన్నాహక సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'ఇందిరమ్మ రాజ్యంలో బ్రహ్మాండమైన సంక్షేమం ఉంటుం దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని ప్రజలు భావించారన్నారు. కానీ,గత ప్రభుత్వం అమలు చేసిన పథకాలను ఈ ప్రభుత్వం రద్దు చేసే యోచన చేస్తుందన్నారు. బిఆర్ఎస్ తెచ్చిన గృహలక్ష్మీ పథకాన్ని రద్దు చేయడం వల్ల లక్షలాది మంది లబ్దిదారులు రోడ్డున పడే పరిస్థితి వచ్చిందన్నారు. ఇప్పటికే ఎంపిక చేసిన లబ్దిదారులకు జిల్లా కలెక్టర్లు అనుమతి పత్రాలు కూడా ఇచ్చారు. 'దళితబంధు'కు నిధులు కేటాయించలేదని తెలిసిందని వెల్లడించారు. రైతుబంధు ఇవ్వడంలో నిర్లక్ష్యం జరుగుతోందని ఆరోపించారు. ప్రభుత్వ ఆదాయంపై అవగాహన లేక అడ్డగోలుగా హామీలు ఇచ్చారని,



డిసెంబర్ 9న తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం వస్తుందన్నారు. రైతులు తీసుకున్న పంట రుణాలు రూ.2లక్షల వరకు మాఫీ చేస్తామని, దానిపైనే తొలి సంతకం అని గొప్పగా చెప్పారని, కానీ ఈరోజు వరకు అతీగతీ లేదని, ఎప్పుడు రుణమాఫీ చేస్తారో చెప్పే పరిస్థితి లేదని కడియం శ్రీహరి విమర్శించారు.

# ఇప్పటివరకు 27 లక్షల మందికి రైతు బంధు నిధులు జమ

## వ్యవసాయ మంత్రి నాగేశ్వరావు వెల్లడి

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** తెలంగాణలో ఇప్పటి వరకూ 40 శాతం మంది రైతులకు రైతు బంధు అందించినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. రైతు బంధు నిధుల విడుదలపై సచివాలయంలో శనివారం మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటి వరకూ 27 లక్షల మంది రైతులకు వారి బ్యాంకు ఖాతాల్లోకి పెట్టుబడి సాయాన్ని జమ చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వరి, ఇతర యాసంగి పంటల సాగు ముమ్మరంగా జరుగుతున్నందున రైతు బంధు సొమ్మును త్వరితగతిన రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేయాలని స్పష్టం చేశారు. ఈ నెల 8వ తేదీ నుండి రైతు బంధు నిధులను అధిక సంఖ్యలో రైతులకు విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. రైతు సంక్షేమం, వారి ఆదాయాన్ని రెట్టింపు చేయడం తమ ప్రభుత్వ ప్రాధాన్యతగా తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టి ఆర్థిక పరిస్థితులను అస్తవ్యస్థం చేసి దివాళా తీయించినా, తమ ప్రభుత్వం రైతులకు సకాలంలో రైతు బంధు పెట్టుబడి సాయాన్ని అందించేందుకు కట్టుబడి ఉందని తేల్చిచెప్పారు. దీనిపై రైతులకు ఎటువంటి అనుమానాలు అవసరం లేదని మంత్రి పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందనరావు తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రంగా నగరం.. జిహెచ్‌ఎంసికి జాతీయ అవార్డు

## అవార్డు రావడంతో పెరిగిన బాధ్యత

## మేయర్ గద్వాల విజయలక్ష్మి, కమిషనర్ రోనాల్డ్‌రోస్

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో జిహెచ్‌ఎంసి ప్రతియేటా స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు దక్కించుకుంటుంది. స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులను జిహెచ్‌ఎంసి వివిధ విభాగాలలో ప్రతియేటా అవార్డును పొందుతున్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్-2023లో జాతీయ అవార్డుకు ఎంపిక అయింది. అందుకోసం గత నెల డిసెంబరు 23న తేది నుంచి పది రోజుల పాటు, క్షేత్రస్థాయిలో ప్రజల అభిప్రాయాన్ని సేకరించారు. 2024 జనవరి 11వ తేదిన న్యూఢిల్లీలో కేంద్ర గృహ పట్టణాభివృద్ధి వ్యవహారాల మంత్రిత్వశాఖ ద్వారా జాతీయ స్థాయి అవార్డులను ప్రకటించనున్న నేపథ్యంలో జిహెచ్‌ఎంసికి ఆహ్వానం పంపించారు. స్వచ్ఛ సర్వేక్షణ్-2023 అవార్డులో భాగంగా ఒక లక్ష కంటే ఎక్కువ జనాభా ఉన్న నగరాలను, ఒక లక్ష కంటే తక్కువ జనాభా ఉన్న నగరాలను ఎంపిక చేసి అవార్డులను ప్రధానం చేస్తారు. జిహెచ్‌ఎంసి వాటర్ ప్లస్ డ్రైన్స్ నుంచి వేస్ట్ వాటర్ పర్యావరణానికి హాని కలిగించకుండా ఎస్‌టిపిల ద్వారా శుద్ధి చేసి బయటకు పంపించడం జరుగుతుంది. ఇందుకోసం గత రెండు సంవత్సరాల నుంచి వాటర్ ప్లస్ సిటీగా మినిస్ట్రీ ఆఫ్ హౌజింగ్ అండ్ అర్బన్ ఎఫైర్స్ చేసిన త్రీ స్టార్ హోదాను కల్పిస్తుంది. స్వచ్ఛ సర్వేక్షణ్-2018లో గ్రేటర్ హైదరాబాద్‌కు బెస్ట్ స్టేట్‌క్యాపిటల్ అవార్డును పొందింది. స్వచ్ఛ సర్వేక్షణ్ 2019లో బెస్ట్ మెట్రో సిటీ అవార్డు దక్కింది. ఇదే సంవత్సరంలో ఓడిఎఫ్++ పొందింది. 2019 సంవత్సరంలో జిహెచ్‌ఎంసి స్వచ్ఛ ఎక్సలెన్సి అవార్డు పొందింది. కాగా జాతీయ స్థాయిలో జిహెచ్‌ఎంసికి అవార్డు రావడం మరింత బాధ్యత పెరిగిందని జాతీయ స్థాయిలో గ్రేటర్‌కు అవార్డు దక్కడంలో విశేష కృషి చేసిన ప్రతి ఒక్కరికి మేయర్ గద్వాల విజయలక్ష్మి, కమిషనర్ రోనాల్డ్‌రోస్ దన్యవాదాలు తెలిపారు.

# యుపి తరహాలో ప్రైవేటు వర్సిటీల్లో రిజర్వేషన్లు!

## ఆలోచిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

## ప్రస్తుత యాక్ట్‌లో సాధ్యం కాదంటున్న ప్రైవేటు యూనివర్సిటీలు

## చట్టం మారితేనే సాధ్యమంటున్న యాజమాన్యాలు

**హైదరాబాద్, జనవరి 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఏర్పాటైన ప్రైవేటు యూని వర్సిటీల్లో ఉత్తర్‌ప్రదేశ్ (యూపీ) రాష్ట్రంలో అమలు చేస్తున్నట్టుగా రిజర్వేషన్లను ఇక్కడ కూడా కొనసాగించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. అయితే ప్రైవేటు యూనివర్సిటీల్లో రిజర్వే షన్లను కొనసాగించాలంటే ప్రస్తుతం ఉన్న చట్టం ప్రకారం సాధ్యం కాదని.. కొత్తగా చట్టం మార్చితేనే అది సాధ్యం అవుతుందని ప్రైవేటు యూనివర్సిటీలు అంటు న్నాయి. రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రైవేటు యూనివర్సిటీల ఏర్పాటుకు చట్టం చేసింది. అనంతరం చట్టం ప్రకారం రాష్ట్రంలో ఏడుకిపైగా యూనివర్సిటీలు ప్రారంభం అయ్యాయి. మల్లారెడ్డి యూనివర్సిటీ, అనురాగ్ యూనివర్సిటీ, ఎస్ఆర్ యూనివర్సిటీ, మహేంద్ర యూని వర్సిటీ, ఓక్సెన్ యూనివర్సిటీలు ఏర్పడ్డాయి. అయితే ఇవన్నీ కూడా గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏర్పాటైనవే. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచిన తరువాత రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్య తలు చేపట్టారు. అనంతరం కొద్ది రోజుల క్రితం విద్యా శాఖ కూడా తనవద్దనే ఉన్న నేపథ్యంలో సమీక్ష నిర్వహించారు.

ఈ సమీక్షలో ప్రైవేటు యూనివర్సిటీల్లో రిజర్వేషన్లు లేకపోతే పేద, బడుగు బలహీన వర్గాలకు నష్టం జరుగుతుంది.. రిజర్వేషన్లు రాజ్యాంగం కల్పించిన హక్కు కాబట్టి ప్రైవేటు యూనివర్సిటీల్లో కూడా రిజర్వేషన్లు అమలు కోసం వివిధ రాష్ట్రాల్లో ఉన్న పరిస్థితులను అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఉన్న ప్రైవేటు యూని వర్సిటీల గురించి తెలుసుకున్న తెలంగాణ ఉన్నత విద్యా మండలి అధికారులు యూపీలోని ప్రైవేటు యూనివర్సిటీల్లో రిజర్వేషన్ల అమలుకు ఉత్తర్వులు ఉన్నట్టు గుర్తించారు.

ఇదే అంశాన్ని పేర్కొంటూ ఉన్నత విద్యా మండలి ఒకటి, రెండు రోజుల్లో ముఖ్యమంత్రికి నివేదికను సమర్పించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. అయితే ప్రైవేటు యూనివర్సిటీల్లో రిజర్వేషన్లకు సంబంధించి ఉన్నత విద్యా మండలి పంపించే నివేదికను పరిశీలించిన అనంతరం ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుంది.

### ప్రస్తుత చట్టం ప్రకారం ప్రైవేటు వర్సిటీల్లో రిజర్వేషన్లు అసాధ్యం: యాజమాన్యాలు

రాష్ట్రంలో ఉన్న ప్రైవేటు యూనివర్సిటీల్లో ప్రస్తుతం ఉన్న చట్టం(ప్రైవేట్ వర్సిటీల యాక్ట్) ప్రకారం యూనివర్సిటీల్లో రిజర్వేషన్లు అమలు చేయ డానికి అవకాశం లేదని ప్రైవేటు యూనివర్సిటీల ప్రతినిధులు చెబుతున్నారు. యూనివర్సిటీ యాక్ట్ చేసిన సమయంలో రిజర్వేషన్లు ఇవ్వాలని లేదని.. కానీ స్థానిక విద్యార్థులకు 25 శాతం సీట్లను కేటాయించాలని చట్టంలో ఉన్నదని.. దాని ప్రకారం తెలంగాణకు చెందిన విద్యార్థులకు 25 శాతంకి తగ్గకుండా ప్రవేశాల్లో కేటాయిస్తామని చెబుతున్నారు. దేశంలో ఎక్కడా కూడ ప్రైవేటు వర్సిటీల్లో రిజర్వేషన్లు లేవని.. గత ప్రభుత్వం యాక్ట్ రూపొందించిన సమయంలో వివిధ రాష్ట్రాల్లో కొనసాగుతున్న ప్రైవేటు యూనివర్సిటీల్లోని విధానాలను అధికారులు అధ్యయనం చేసిన తరువాతనే చట్టం రూపొందించారని గుర్తు చేస్తున్నారు. అయితే ప్రైవేటు వర్సిటీల్లో రిజర్వేషన్లు అమలు చేయాలంటే ప్రస్తుత చట్టం ప్రకారం సాధ్యం కాదని.. ఒకవేళ ప్రభుత్వం ప్రైవేటు వర్సిటీల్లో రిజర్వేషన్లు అమలుచే యాలనుకుంటే చట్టం(యాక్ట్)ను సవరించాలి లేదంటే కొత్త యాక్ట్‌ను తీసుకురావల్సి ఉంటుందని వారంటున్నారు.

# శరవేగంగా 'తండేల్' పనులు


తండేల్ చిత్రం యూనిట్ ప్రీప్రొడక్షన్ పనుల కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని చాలా హార్డ్ వర్క్ చేసింది. ఇపుడు సినిమా షూటింగ్ నరాషెస్‌ను ఆస్వాదిస్తోంది.. సినిమాకు సంబంధించిన పనులు వేగంగా జరుపుతోంది.. తాజాగా సారాంశాన్ని ఆవిష్కరించి విజువల్ ట్రీట్ అందించారు. చేపలు పట్టటానికి సముద్రం మధ్యలో ఉన్న నాగచైతన్య పాత్రను పరిచయం చేయటంతో గ్లింప్స్



ప్రారంభమవుతుంది.. అనుకోకుండా వారు పాకిస్తాన్ జలాల్లోకి ప్రవేశించినపుడు వారిని కరాచీలోని సెంట్రల్ జైలులో బంధిసానతరు.. అక్కడ వారికి కఠినమైన శిక్షణ వేస్తారు.. రాజు ప్రేమికురాలిగా సాయిపల్లవి బుజ్జి పాత్రలో నటించింది.. నాగచైతన్య మునుపెన్నడూ చూడని రస్టిక్ అవతార్‌లో కన్పించారు. శ్రీకాకుళం యాసను అద్భుతంగా పలికారు.. చైతు ప్రీప్రొడక్షన్ కు మంచి సమయానిన కేటాయించారు.. ఇందులో మాండలికం, బాడీ లాంగ్వేజ్‌లో బాగుండేందుకు ప్రత్యేక శిక్షణ తీసుకున్నారు.. సాయిపల్లవి అందంగా కన్పించింది.. ప్రేమకథ నెక్ట్స్‌లెవల్‌లో ఉంది.. దర్శకుడు చందు మొండేటి గ్లింప్స్ ద్వారా కోర్ పాయింట్‌ను వెల్లడించారు.గీతా ఆర్ట్స్ పతాకంపై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మించారు.. దేవిశ్రీప్రసాద్ సంగీతం అందించారు. ప్రస్తుతం షూటింగ్ కర్ణాటకలోజరుగుతోంది.

# నారా రోహిత్ మూవీ రెగ్యులర్ షూటింగ్

ప్రతినిధి2 తో గ్రాండ్ కమ్‌బ్యాక్ ఇస్తున్న హీరో నారా రోహిత్.. తన ల్యాండ్‌మార్క్ 20వ చిత్రాన్ని అనౌన్స్‌చేశారు. సందీప్ పిక్చర్స్ ఎస్‌పిపి బ్యానర్‌పై సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్‌రెడ్డి, రాకేష్ మహంకాళి నిర్మిస్తున్న ఈసినిమాతో వెంకటేష్ నిమ్మలపూడి దర్శకుడిగా పరిచయం అవుతునాననరు. అందరినీ ఆకట్టుకునేలా రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. తాజాగా శనివారం పూజా కార్యాక్రమాలతో సినిమా లాంచ్ అయ్యింది.. సంతోష్ చిన్నపొల్ల,



గౌతమ్‌రెడ్డి, రాకేష్ మహంకాళి, విజయ్‌కృష్ణ, స్క్రిప్టును మేకర్స్‌కు అందించారు.. ప్రదీప్‌ఎం వర్మ కెమెరా స్విచ్చాన్ చేశారు. తొలి షాట్‌కుగౌతమ్‌రెడ్డి క్లాప్ ఇచ్చారు. విజయ్‌కృష్ణగౌరవ దర్శకత్వం వహించారు.. రెగ్యులర్ షూటింగ్ శనివారం నుంచి స్టార్ట్ అయ్యింది.. విర్తి వాఘవి కథానాయికగా నటిస్తోంది. లియోన్ జేమ్స్ సంగీతం అందిస్తున్నారు.

# 'సైంధవ్'లో యూనిక్ క్యారెక్టర్ చేశా

**విక్టరీ వెంకటేష్ 75వ చిత్రం సైంధవ్... శైలేష్ కొలను దర్శకత్వం వహించారు.. సంక్రాంతి కానుకగా ఈనెల 13న రాబోతోంది.. ఈ నేపథ్యంలో నవాజుద్దీన్ సిద్ధఖీ మీడియాతో మాట్లాడారు.**

**మీ నటనతో దేశవ్యాప్తంగా ప్రేక్షకారణ పొందారు.. తెలుగులోకి రావటానికి ఆలస్యానికి కారణం?**

ప్రతి నటుడు ఒక మంచి కథ కోసం ఎదురుచూస్తాడు.. నేను కూడ అలా సరైన స్క్రిప్టు కోసం ఎదురుచూశాను. అది సైంధవ్‌తో కుదిరింది.. చాలా ఆసక్తికరంగా ఉంటుంది.. వెంకటేష్‌గారితో కలిసి పనిచేయటం ఎవరికైనా ఒక డ్రీం.. ఆయనతోకలిసి పనిచేయటం చాలా ఆనం దంగా ఉంది..



**ఇపుడు మీరు విలన్ పాత్రలు తగ్గించారు. కదా.. సైంధవ్‌లోవిలన్‌గా కన్పిచటానికి కారణం?**

నేను ఎపుడూ విలన్, హీరో పాత్ర అని చూడలేదు.. పాత్ర ఆసక్తికరంగా ఉందా? లేదా? అనేది ముఖ్యం.. కొన్నిసార్లు పాజిటివ్ రోల్స్ కంటేనెగెటివ్ రోల్స్‌లో పెర్ఫామెన్స్ చేసే అవకాశం ఎక్కువగా ఉంటుంది.. సైంధవ్‌లో దర్శకుడు శైలేష్ యూనిక్ రోల్‌ని డిజైన్ చేశారు. నటించటానికి చాలా అవకాశం ఉన్న పాత్ర.

**తొలి సినిమాకు డబ్బింగ్ చెప్పారు కదా.. దీనికి స్ఫూర్తి ఏంటి?**

ఈవిషయంలో దర్శకుడు ప్రేరణ ఇచ్చారు. నా నటనకు వేరే ఎవరో డబ్బింగ్ చెప్పటం నాకు ఇష్టం ఉండదు.. పాత్రలో ఆ డెప్త్ రాదు.. ఇందులో నాది హైదరాబాది పాత్ర.. హిందీం కొంచెంట తెలుగు రెండూ మాట్లాడే పాత్ర.. ఆ పాత్రకే నేను డబ్బింగ్‌చెబితేనే న్యాయం జరుగుతుంది.. భాషను, భావాన్ని అర్థం చేసుకుని చెప్పాను.. ఏదైనా కొత్త భాష నేర్చుకున్నపుడు మొదట్లో కొంత కష్టంగానే ఉంటుంది.. భాష గురించి తెలుసుకున్న కొద్దీ అది సులువు అవుతుంది..

**తెలుగుసినిమాలు చూస్తారా?**

చాలా తెలుగు సినిమాలు చూశాను వెంకటేష్‌గారు చేసిన ఫ్యామిలీ సబ్జెక్టు చూస్తుంటాను.. ఆయన హిందీలో చేసిన అనారిసినిమా కూడ చూశాను.

**మీకు సవాల్ అన్పించిన అంశం ఏంటి?**

హెవీ యాక్షన్ ఉన్నచిత్రమిది.. యాక్షన్ సీక్వెన్సులు చేయటం కాస్త సవాల్‌గా అన్పించింది. మీరు చూస్తున్నపుడు ఇందులో యాక్షన్ ఎంత కష్టమో అర్థమవుతుంది..

**మీ మెమరబుల్ మూమెంట్?**

శ్రీలంక షెడ్యూల్ మర్చిపోలేను.. సముద్రంలోబోట్ యాక్షన్ సీక్వెన్స్‌నుచిత్రీకరిస్తున్నాం.. బోట్‌పై స్పీడ్‌గా వెళుతున్నాను.. అకస్మాత్తుగా ఒక పెద్ద అల వచ్చింది. దీంతో ఒక్కసారి బోట్ వదిలేసి అలతో పాటు పైకి లేచాను. లక్కీగా మళ్లీ బోట్‌లోనే ల్యాండ్ అయ్యాను (నవ్వుతూ).. ఆ సీన్ సినిమాలోఉంటుంది.. ఆ సీక్వెన్స్‌ను ప్రేక్షకులు చాలా ఎంజాయ్‌చేస్తారు.

**మీ డ్రీమ్ రోల్ ఉందా?**

ఓషో పాత్ర చేయాలని ఉంది.. అవకాశం వస్తే ఆయన బయోపిక్ చేస్తాను.



న్యూ ఫొటో లుక్: ఆలియాభట్

# నాగార్జునగారితో చేయటం నా అదృష్టం



**నాగార్జున అక్కినేని తాజా చిత్రం నా సామిరంగ... ప్రముఖ కొరియోగ్రాఫర్ విజయ్ బిన్ని దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈచిత్రం అందరినీ ఆకట్టుకునేలా ప్రమోషన్స్ స్టార్ట్‌చేశారు.. శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్ పతాకంపై శ్రీనివాస చిట్లూరి హైబడ్జెట్‌తో ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. సంక్రాంతి కానుకగా జనవరి 14న రాబోతోంది.. దర్శకుడు విజయ్ బిన్ని మీడియాతో మాట్లాడారు**

**.కొరియోగ్రాఫర్ నుంచి దర్శకుడిగా ఎలా టర్న్ అయ్యారు?**

దర్శకుడు కావాలనే పరిశ్రమలోకి వచ్చా... నువ్వొస్తానంటే నేనొద్దంటానా సినిమా చూసిన తర్వాత అన్ని క్రాఫ్ట్స్ బాగా చేశారు.కొరియోగ్రాఫర్ కి ఆ గ్రిప్ ఉంటుందని భావించి కొన్నాళ్ల కొరియోగ్రఫీ వైపు వెళ్లాను.

**మీ తొలి సినిమానే నాగార్జున లాంటి పెద్దస్టార్‌ని డైరెక్టు చేయటం ఎలా అన్పించింది?**

ఇంతకుముందు నాగార్జునగారికి పాటలు చేశాను. సినిమా కూడా చాలా హ్యాపీగా చేసుకుంటూ వెళ్లాం.. దర్శకుడిగా తొలి సినిమాను నాగార్జునగారితో చేయటం నా అదృష్టం.

**ఈ ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు?**

ముందు నాగార్జున గారితో ఒక సినిమా చేయాలని ఆయనకు కథ చెప్పాను. అపుడు ఆయన ఈ కథ గురించి చెప్పి ఈ ప్రాజెక్టును డైరెక్టు చేయమని చెప్పారు.. అపుడు ఈ కథను వోన్ చేసుకుని నా స్టయిల్‌లో చేశాను.. ఈసినిమాలో చాలా హైస్ ఉంటాయి... వింటేజ్ నాగార్జున గారు కన్పిస్తారు. నేను నాగార్జునగారిని ఎంత డిఫరెంట్‌గా చూపించాలని అనుకున్నానో అంత కొత్తగా ప్రజెంట్ చేశానని భావిస్తున్నాను.

**అల్లరి నరేష్, రాజ్ తరుణ్‌ల పాత్ర గురించి?**

ఇదొక ఫ్రెండ్‌షిప్ మూవీ. నరేష్‌గారికి నాగార్జున గారంటే పిచ్చి.. వారిద్దరినీ ఈకథలో పెడితే బాగుంటుందని అన్పించింది. నరేష్‌గారు అద్భుతంగా చేశారు. వీరితోపాటు మరో యంగ్ యాక్టర్ ఉండాలి.. ఆ పాత్రకు రాజ్‌తరుణ్‌ను తీసుకున్నాం... ఇందులో ముగ్గురికి ఒక్కొక్క కథ ఉంటుంది.. ఈ కథలు ఎలా కనెక్ట్ అయి ఉన్నాయి? వాళ్ల మధ్య జరిగిన పరిస్థితులు ఏమిటనేది చాలా కొత్తగా ఉంటాయి.

**ఆస్కార్ విజేత కీరవాణితో పనిచేయటం ఎలా అన్పించింది?**

కీరవాణిగారు చాలా సపోర్ట్‌చేశారు.. ఎపుడూ కొత్త దర్శకుడిలా చూడలేదు.. నేను కొరియోగ్రాఫర్ ని కాబట్టిమ్యూజిక్ సెన్స్ ఉంటుంది.. ఆయనకి ఏదైనా చెప్పినా ఒక సెన్స్‌తోనే చెబుతుంటాడని భావించేవారు ఆయన సపోర్ట్‌ను మర్చిపోలేను.. ఇప్పటివరకూ వచ్చిన మూడు పాటలు సూపర్‌హిట్ అయ్యాయి.. రాబోయే మూడు పాటలుకూడ వైరల్ అవుతాయి..

**నిర్మాతల గురించి?**

నిర్మాతలు చాలా సపోర్ట్‌చేశారు. కావాల్సిన ప్రతిదీ సమకూర్చారు.. అందుకే ఇంత సజావుగా సినిమా జరిగింది.

**ఎలాంటి జోనర్‌లు చేయాలని అనుకుంటారు?**

అన్ని జోనర్ సినిమాలు చేయాలని ఉంది.

# 40 ఏళ్లలో ఎన్నో విజయాలు బిఏరాజు జయంతి సందర్భంగా..

సూపర్‌స్టార్ కృష్ణ వద్ద పబ్లిసిటీ వ్యవహారాలు చూసి పీఆర్వోగా సినీ కెరీర్ ఆరంభించిన బిఏ రాజు ఆ తర్వాత ఆయన ప్రోత్సాహంతోనే సినిమాపాత్రికేయుఇగా రాణించారు.. ప్రముఖ దిన పత్రకలు,సినిమా వారపత్రికల్లో వివిధ హోదాల్లో పనిచేశారు. తన సతీమణి బి.జయ సహచర్యంతో 1994లో సూపర్‌హిట్ వార పత్రికను స్థాపించి సంచలన రేపారు.. ఆయన మరణం వరకు ఒక్క సంచిక మిస్సవ్వకుండా 27 సంవత్సరాలపాటు దిగ్విజయంగా నిర్వహించారు. సుమారు 1500 చిత్రాలకు పైగాపబ్లిసిటీ ఇన్‌చార్జిగా వ్యవహరించారు. చిత్ర పరిశ్రమ హైదరాబాద్‌కు బదిలీ కావటం తో 2001లో ఆయన కార్యాలయాన్ని హైదరా బాద్‌కు షిఫ్ట్‌చేశారు..ఈ ఏడాదే ఆయన నిర్మాతగా, ఆయనభార్య జయ దర్శకురాలిగా ప్రేమలో పావని కల్యాణ్ అనే సినిమాతో ఆర్‌జె సినిమాస్ బ్యానర్‌తో నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టారు.చంటిగాడు, ప్రేమికులు, గుండమ్మగారి మనవడు, సవాల్, లవ్లీ, వైశాఖం వంఇట సినిమాలను ప్రేక్షకులకు అందించారు. ఫిలిం క్రిటిక్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా కూడ పనిచేశారు..



# మైత్రీ మూవీస్ కోసం ఏఆర్‌రెహమాన్

గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ తన తొలిచిత్రం సెన్సేషనల్ బ్లాక్‌బస్టర్ ఉప్పెనతో జాతీయ అవార్డు అందుకున్న దర్శకుడు బుచ్చిబాబు సానాతో చేతులు కలిపారు. ఈ సెన్సేషనల్ కాంబినేషన్‌లోవచ్చే క్రేజీ సిఇనమా టెక్నికల్ స్టాండర్డ్స్ పరంగా అతగ్యున్నతంగా ఉండబోతోంది.. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సగర్వంగా సమర్పిస్తున్న ఈచిత్రాన్ని వృద్ధి సినిమాస్ ,సుకుమార్



రైటింగ్స్ బ్యానర్లపై అత్యంత భారీ బడ్జెట్‌లో వెంకట సతీషప్ కిలారు నిర్మించనున్నారు. బ్రేకింగ్ న్యూస్ ఏంటంటే.. ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు రెహమాన్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఈవిషయాన్ని తెలిపారు. ఈచిత్రానికి పవర్‌ఫుల్ స్క్రిప్టును రెడీ చేశారు. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామన్నారు.

# ప్రేక్షకులు వందశాతం శాటిస్‌ఫై అవుతారు

## 'గీతాంజలి మళ్లీ వచ్చింది' సమర్థకుడు కోన వెంకట్


హీరోయిన్ అంజలి టైటిల్ పాత్రలో నటిస్తున్న హారర్ కామెడీ మూవీ గీతాంజలి మళ్లీ వచ్చింది. ప్రముఖ రైటర్, ప్రొడ్యూసర్ కోన వెంకట్ సమర్పణలో ఈ సీక్వెన్‌ను ఎంవీవీ సిఇనమా, కోన ఫిల్మ్ కార్పొరేషన్ సంస్థలపై ఎంవీవీ సత్యనారాయణ, జీవి నిర్మిస్తున్నారు. అంజలి నటిస్తున్న 50వ చిత్రమిది.. హారర్‌కామెడీ, జోనర్‌లో ట్రెండ్ సెట్ చేసిన గీతాంజలి సినిమాకు ఇది సీక్వెల్.... ఈ ఏడాది ప్రథమార్థంలో విడుదలకు సిద్ధమవుతున్న ఈచిత్రాన్ని శివ తుర్లపాటి తెరకెక్కిస్తున్నారు. శనివారం ఈసినిమాలోని క్యారెక్టర్స్‌ను పరిచయం చేస్తూ మీడియాతో మాటా డారు. కోన వెంకట్ మాట్లాడుతూ, సాధారణంగా మనకు సముద్రంలోముత్యాలు దొరకుతుంటాయని,



అలా నాకు అమెరికాలోదొరికిన ఆణిముత్యాలు ప్రవీణ్ లక్కరాజు, శివ తుర్లపాటి, మా లిరిసిస్ట్ శ్రీజో వంటి వారు దొరికారని అన్నారు. ఏదైనా కొత్తగా చేయాలన్పించిచేసిన గీతాంజలి. అది ట్రెండ్ సృష్టించిందన్నారు. ఈ సీక్వెల్ రావటానికి పదేళ్లు పట్టిందన్నారు.. అందరూ ఎంజాయ్ చేసి చేశారన్నారు. మా శివకు ఈచిత్రం పెద్ద హిట్ అవుతుందన్నారు. సంక్రాంతికి టీజర్‌ను విడుదల చేయటానికి ప్లాన్ చేస్తున్నామని తెలిపారు కార్యక్రమంలో ఎడిటర్‌చోటా కె.ప్రసాద్, సినిమాటోగ్రఫీ సుజాత సిద్ధార్థ్, సంగీత దర్శకుడుప్రవీణ్ లక్కరాజు, రవి క్రిష్ణ, డైరెక్టర్ శివ తుర్లపాటి, శ్రీనివాస్‌రెడ్డి, అంజలి తదితరులు మాట్లాడారు.

# 'ఈగల్' రిలీజ్ డేట్ వాయిదా

మాస్ మాహారాజ రవితేజ తాజా చిత్రం ఈగల్.. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తు న్నారు. పీపుల్‌మీడియా ఫ్యాక్టరీ పతాకంపై తెరకెక్కుతోంది. సంక్రాంతి కానుకగా జనవరి 13న విడుదల కానుంది.. కాగా ఈపండక్కి అయిదు సినిమాలు రానుండటంతో థియేటర్ల వద్ద రద్దీ ఏర్పడింది.. ఈ క్రమంలో ఈగల్ చిత్రాన్ని వాయిదా వేయాలని నిర్ణయం తీసుకున్నారు. కొత్త రిలీజ్ డేట్‌ను వెల్లడించారు. ఫిబ్రవరి 9న ఈగల్ చిత్రాన్ని గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్టు మేకర్స్ అనౌన్స్ చేశారు.. కాగా మన తెలుగు సినిమా సంక్షేమం కోసం ఒక అడుగు వెనక్కి వేస్తున్నామని, రావటంలో కొద్ది మార్పు షాట్, టార్గెట్‌లో కాదు. ఈగల్‌ఫిబ్రవరి 9 నుంచి అని మాస్ మహారాజా రవితేజ ట్వీట్ చేశారు. ఈచిత్రంలో అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్.. రవితేజ మల్టిపుల్ సేడ్స్ ఉనసన పాత్రల్లో అలరించనునాననరు. టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.



# 'ముఖ్యగమనిక' ప్రామిసింగ్‌గా ఉంటుంది

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కజిన్ విరాన్ ముత్తంశెట్టి హీరోగా పరిచయం అవుతున్న చిత్రం ముఖ్యగమనిక.. సీనియర్ సినిమాటోగ్రాఫర్ వేణు మురళీధర్ దర్శకుడిగా పరిచయం అవుతునాననరు. లావణ్య హీరోయిన్‌గా నటిస్తోంది. శివిన్ ప్రొడక్షన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం1గా రాజశేఖర్, సాయికృష్ణ నిర్మిస్తునాననరు. ఇప్పటికీ విడుదలైన ఫస్ట్‌సింగిల్ ఆ కన్ను చూపుల్లోనా.. పాటకుమంచి స్పందన వచ్చింది. తాజాగా టీజర్‌ను ప్రముఖ దర్శకుడు మారుతి విడుదల చేశారు..



సోషల్ మీడియా లో మంచిస్పందన అందుకుంటోంది.. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో మారుతి మాట్లాడుతూ, టీజర్‌ను చూశానని,చాలా ప్రామిసింగ్‌గా ఉందన్నారు. ఒక మంచి థ్రిల్లర్ బ్యాక్‌డ్రాప్ లో తెరకెక్కిందని తెలుస్తోందన్నారు. కార్యక్రమంలో హీరో విరాన్ ముత్తంశెట్టి, దర్శకుడు వేణు మురళీధరన్, నిరానమత రాజశేఖర్, నటుడు బాషా, నటి ఆర్యాన్‌తదితరులు మాట్లాడారు.

# వీల్‌చైర్‌లో ప్రపంచాన్ని చుట్టేసింది ..



ప్రతి ఒక్కరూ ఎన్నో కలలు కంటారు. వాటిని నెరవేర్చుకోవడానికి ప్రణాళికలు కూడా వేసుకుంటారు. తీరా అమలు పరిచే సమయానికి ఏదో ఒక అవాంతరం ఎదురవుతుంటుంది. దీంతో అవి కలలూనే మిగిలిపోతాయి. ఇలాంటి పరిస్థితి చాలామందికి ఎదురవుతుంది. కానీ, కొంతమంది సమస్యలను లెక్కచేయకుండా తమ కలను నెరవేర్చుకోవడానికి ప్రయత్నిస్తుంటారు. ఇందులో ముంబయికి చెందిన పర్విందర్ చాల్లా ముందు వరుసలో ఉంటారు. 22 ఏళ్ల వయసులోనే ఎముకల వ్యాధి కారణంగా వీల్‌చైర్‌కే పరిమితమైన ఆమె. ఇప్పుడు సోలో ట్రావెలర్‌గా ప్రపంచాన్ని చుట్టేస్తున్నారు. ఇప్పటివరకు వీల్‌చైర్‌లోనే 59 దేశాలను చుట్టేశారు. ఈ క్రమంలో ఆమె గురించి మరిన్ని వివరాలను ఆమె మాటల్లోనే తెలుసుకుందాం...

**అమ్మ గుర్తించింది....** మాది పంజాబ్‌లోని లుథియానా ప్రాంతం. నేను ఆరో తరగతి చదువుతున్నప్పుడే మేము ముంబయికి వచ్చేశాం. నా బాల్యమంతా ఆటపాటలతో సాఫీగానే సాగింది. ఓ రోజు నేను భోజనం చేస్తుండగా నా దవడను సరిగా ఆడించలేకపోతున్నట్టు అమ్మ గుర్తించింది. ఆ విషయం నాకు కూడా అర్థం కాలేదు. అప్పుడు నా వయసు 15 ఏళ్లు. అసలు సమస్య ఏంటో తెలుసుకోవాలని హాస్పిటల్‌కు వెళ్లాం. వాళ్లు పలు పరీక్షలు చేసి రుమటాయిడ్ ఆర్థ్రైటిస్ అనే సమస్య ఉన్నట్టు చెప్పారు. ఎముకలు, కీళ్లకు సంబంధించిన దీర్ఘకాలిక సమస్య ఇది. అప్పటినుంచి కొంతకాలం పాటు మందులు వాడాను. ఓ రోజు సోదరి వివాహానికి హాజరయ్యా. కుటుంబ సభ్యులంతా డ్యాన్సు చేస్తూ కోలాహలంగా ఉన్నారు. దాంతో నేను కూడా వారితో కలిసి డ్యాన్స్ చేద్దామని ప్రయత్నించా. కానీ, నా కాలిని కొంచెం కూడా చదపలేకపోయాను. విపరీతమైన నొప్పి వచ్చింది. అప్పటినుంచి సమస్య పెరిగితే కానీ, కొంచెం కూడా తగ్గలేదు. కొంతకాలం తర్వాత నడవడం కూడా కష్టమైంది. ఒకానొక సమయంలో నడుమును కూడా పక్కకు తిప్ప లేకపోయేదాన్ని. బలవంతంగా ప్రయత్నిస్తే విపరీతమైన నొప్పి వేధించేది. ఎన్ని మందులు వాడినా ఫలితం లభించలేదు. దాదాపు రెండేళ్ల పాటు మంచానికే పరిమితమయ్యాను.

**ఆయుర్వేద చికిత్సతో...** ఎప్పుడైతే నేను పక్కకు కూడా తిరగలేకపోయానో అప్పుడే ఇక నేను వీల్‌చైర్‌కు పరిమితమవ్వాల్సిందేనని అర్థమైంది. అలాంటి కఠిన సమయంలో అమ్మ నాలో ధైర్యం నింపింది. భగవంతుడిని ప్రార్థించు తప్పకుండా సహాయం చేస్తాడు అని నాకు భరోసానిచ్చింది. కొంతకాలం తర్వాత తెలిసిన వారి సలహాతో ఆయుర్వేద చికిత్స తీసుకున్నా. దాని వల్ల నొప్పి కొంచెం తగ్గింది. ఆపై వీల్‌చైర్ సహాయంతో బయటకు వెళ్లడం మొదలుపెట్టా. అప్పుడే ఇతరులపై ఆధారపడకుండా సొంతంగా ఉద్యోగం చేద్దామనుకున్నా. ఆ ప్రయత్నంలో ఓ కాల్ సెంటర్‌లో ఉద్యోగమొచ్చింది. వీల్‌చైర్‌లోనే రోజూ ఆఫీస్‌కెళ్లి వచ్చేదాన్ని. దాంతో నాకు కొంత ఉపశమనం లభించేది.

**ఆ బహుమతితో పునర్జన్మ....** ఓ రోజు మా స్నేహితులు జమ్మూకశ్మీర్‌లోని వైష్ణోదేవి ఆలయానికి వెళ్దామని అన్నారు. వీల్‌చైర్‌కే పరిమితమైన నాకు ఇతర ప్రదేశాలకు వెళ్లడం ఎలా సాధ్యమవుతుందని' వెళ్లనన్నా. అయినా వారు బలవంత పెట్టడంతో హెలికాప్టర్‌లో అక్కడికి వెళ్లాం. ఈ మొత్తం ప్రయాణంలో వివిధ సందర్భాల్లో నాకు పలువురు సహాయం చేయడంతో ఆ జర్నీ విజయవంతమైంది. అంతేకాదు.. ఈ ప్రయాణం నాలో ఆత్మవిశ్వాసాన్ని కూడా నింపింది. నేను కూడా ఇతర ప్రాంతాలకు వెళ్లగలనన్న నమ్మకం కలిగింది. ఆ ధైర్యంతోనే నా సోదరితో కలిసి దుబాయికి వెళ్లా. అక్కడ మరో సోదరి, ఆమె భర్త ఆటోమేటిక్ వీల్‌చైర్‌ని బహుమతిగా ఇచ్చారు. అది నాకు మరింత సౌకర్యవంతంగాఅనిపించింది. ఇతరుల సహాయం లేకుండానే ముందుకు వెనక్కి వెళ్లడానికి అనువుగా ఉండడంతో దాని సహాయంతోనే ఒంటరిగా కెఫేలు, మాల్స్‌కు వెళ్లా. అప్పుడు నాకు పునర్జన్మ ఎత్తిన ఫీలింగ్ కలిగింది. నా సంతోషం ఇందులోనే దాగుందని అనిపించింది. అందుకే ప్రపంచాన్ని చుట్టేయాలనే నిర్ణయం తీసుకున్నా.

**ప్రతికూలతలు ఎదురైనా....** నేను నలభైల్లో ఉన్నప్పుడు నా ప్రపంచయాత్ర ప్రారంభించా. మొదట ఒంటరిగా బాలీకి వెళ్లాను. అక్కడ అనేక ప్రాంతాలను సందర్శించాను. కొన్నిప్రతికూలతలుఎదురైనా నా ప్రయాణం విజయవంతమైంది. ఆ స్ఫూర్తితోనే ప్రపంచంలోని వివిధ దేశాలకు వెళ్లాలని ప్లాన్ చేసుకున్నా. అయితే మొదట్లో వీల్‌చైర్‌లో వెళ్లడం వల్ల కొన్ని



ఇబ్బందులు ఎదురయ్యాయి. ఆపై అవి పునరావృతం కాకుండా వెళ్లే ప్రాంతం గురించి ముందే లోతుగా తెలుసుకునేదాన్ని. నాకు కావాల్సిన సౌకర్యాలన్నీ అక్కడ ఉన్నాయని తెలుసుకున్న తర్వాతే జర్నీ ప్రారంభిస్తున్నా. అలా ఇప్పటివరకు 59 దేశాల్లో ఒంటరిగానే ప్రయాణించాను. అయితే చాలామంది 'ఒంటరిగా వెళుతున్నావు. నీకు బోర్ అనిపించదా? అని అడుగుతుంటారు. కానీ, ట్రావెలింగ్ చేయడం వల్ల నాకు సంతోషం, మానసిక ప్రశాంతత దొరుకుతుంది. ఈ రోజుల్లో చిన్న సమస్య వస్తేనే దిగులు పడే వారు చాలామంది ఉన్నారు. అలాంటిది వీల్‌చైర్‌కే పరిమితమైనా..అటు ఉద్యోగం చేస్తూనే, ఇటు ఒంటరిగా దేశాల్ని చుట్టొస్తోన్న పర్విందర్ కథ ఎంతోమందికి స్ఫూర్తిదాయకం. ❑

# 22వ పాశురం

అంగణ్ మా ఞ్జాలత్త రశర్ అభిమాన బంగమాయ్
వన్దు నిన్ పళ్ళిక్కట్టి ఱ్కీళే
శంగ మిరుప్పార్ పోల్ వన్దు తలై ప్పెయిదోమ్
కింగిణివాయ్ చ్చెయ్‌త తామరైప్పూప్పోలే
శెంగణ్ శిఱిచ్చిఱిదే యేమ్మేల్ విళియావో తింగళు
మాదిత్తియను మెళున్దాఱ్పోల్
అంగణిరండుంగో ణ్డెంగళ్ మేల్ నోక్కు తియేల్
ఎంగళ్‌మేల్ శాబమిళిన్దేలో రెమ్బావాయ్॥

ఇరవై రెండవ పాట

సర్వము తామని సర్వేషు తామని
అవని అంతయు తమ దన్న అహము చేత
విర్రవీగెడు రాజాధిరాజులంత వచ్చిదూరిరి
సర్వలోకైకనాథ నీపాదపీటకిందఅల్లనల్లన



## తిరుప్పావై

శశిసూర్యులవతరించినయట్లు
మెల్లమెల్లన నీ కనుల కమలాలు విప్పి
చల్లచల్లగ కరుణ వర్షించు కమలనాథ
జలకమాడాలి మనమంత జగన్నాథ
జన్మజన్మాల మా పాపమంతరించ
మేమునోచిన మానోము పంటపండ.

**భావం:** సుందరమైన, విశాలమైన ప్రదేశములను ఏలుతున్న, ఎంతోమంది రాజులు తమకంటే గొప్పవారు లేరని అహంకారమును వీడి, తాము జయించిన సార్వభౌముని సింహాసనము క్రింద సమూహాములు చేరినట్లు, మేము కూడా నీ సింహాసనము క్రింద గుంపులు గుంపులుగా చేరినాము. గోపికలు కృష్ణునితో అంటున్నారు. చిరుగంట ముఖ మువలె విడియున్న తామరపూలను పోలిన, వాత్సల్యముతో ఎర్రగా నున్న, నీ కనులను మెల్ల మెల్లగా విచ్చి మాపై ప్రసరింపచేయుము. సూర్యచంద్రులు ఆకాశములో ఒకేసారి కనబడితే ఎంత ఆనందం ఉంటుందో, ఆ అందము గల నీ రెండు నేత్రములు మాపై పడునట్లు చేయి. అప్పుడు ఏవైన శాపములుంటే అవి తొలగి పోతాయని వెలుపలి గోపికలు కృష్ణునితో చెపుతున్నారు! **ఫలం:** **అహంకారం నశిస్తుంది.** ❑

# తాజాదనం ఎక్కువసేపు..



ఎంత మదిదోచే పెర్‌ఫ్యూమ్ అయినా.. కాసేపటికే దాని ప్రభావం తగ్గిపోతుంది. అలా కాకుండా ఎక్కువసేపు పరిమళాలు వెదజల్లుతూ.. మిమ్మల్ని ఉత్సాహంగా ఉంచాలంటే..

**చెవుల వెనుక :** ఇక్కడ చర్మం చాలా సున్నితంగా ఉంటుంది. సువాసన నిలిచి ఉండాలన్నా, వ్యాపించాలన్నా పరిమళాన్ని అక్కడ స్ప్రే చేయాలి. పార్టీలు, వేడుకలప్పుడు.. ఆత్మీయులతో కాస్త దగ్గరగా మసులుతుంటాం కాబట్టి ఈ విధంగా ప్రయత్నించి చూడండి. అలాగని అతిగా ఉపయోగించొద్దు. చర్మానికి హాని కలగొచ్చు. తలనొప్పి వంటి సమస్యలూ ఎదురవుతాయి.

**మెడ చుట్టూ :...** ఇక్కడ రక్తనాళాలు చర్మ ఉపరితలానికి దగ్గరగా ఉంటాయి. అందుకే మెడ దగ్గర స్ప్రే చేస్తే పరిమళం చక్కగా వ్యాపిస్తుంది. ఎక్కువ సేపు ఆ తాజాదనం నిలిచి ఉంటుంది. కానీ రాళ్ల పొదిగిన ఆభరణాలపై పడితే వాటి నాణ్యత దెబ్బతినే అవకాశం ఉంది.

**మణి కట్టు :** చర్మం సున్నితంగా ఉంటుందిక్కడ. ఇక్కడ పెర్‌ఫ్యూమ్ రాసి, రుద్దితే.. చేతి కదలికల వల్ల సువాసన వ్యాపిస్తుంది. రోజంతా తాజాగా ఉన్న భావన కలుగుతుంది.

**మోకాళ్ల వెనుక :** ఈ ప్రాంతంలో వెచ్చగా ఉంటుంది. ఇక్కడ పెర్‌ఫ్యూమ్ రాసి, రుద్దితే.. చేతి కదలికల వల్ల సువాసన వ్యాపిస్తుంది. రోజంతా తాజాగా ఉన్న భావన కలుగుతుంది.

**మోకాళ్ల వెనక :** ఈ ప్రాంతంలో వెచ్చగా ఉంటుంది. ఇక్కడ స్ప్రే చేస్తే సుమాసన చుట్టుపక్కలకు సులభంగా వ్యాపిస్తుంది. ❑

# చలి పనిపట్టే నెయ్యి

జలుబు, దగ్గు, జ్వరం.. ఎవరిని పలకరించినా ఈ సమస్యలు కామన్. మరి వీటి నుంచి ఉపశమనం పొందాలంటే? నెయ్యి వాడి చూడండి..



- నెయ్యిలోని యాంటీఆక్సిడెంట్లు రోగనిరోధకశక్తిని మెరుగుపరిచి, ఇన్‌ఫెక్షన్ల నుంచి కాపాడతాయి. శరీరాన్ని ఉత్తేజపరుస్తాయి. కీళ్లనొప్పుల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. అందుకే రోజువారీ ఆహారంలో నెయ్యికీ చోటివ్వండి.
- ఈ కాలంలో చర్మం పొడిబారినట్టుగా ఉంటుంది కదా! నెయ్యిని ఆహారంలో చేర్చుకుంటే.. చర్మానికి తగినంత తేమ అంది నిగనిగలాడుతుంది. దీనిలోని ఎ,డి,ఇ,కె విటమిన్‌లు శరీరకొవ్వులలో సులభంగా కరిగి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. చలికాలంలో కొంతమంది బరువు పెరుగుతుంటారు. రోజూ మోతాదుకు మించకుండా నెయ్యిని తీసుకోవడం వల్ల బరువు నియంత్రణలో ఉంటుంది.
- శీతాకాలంలో జీర్ణవ్యవస్థ కాస్త మందకొడిగా ఉంటుంది. అదే మొదటిముద్దలో చెంచా నెయ్యిని చేర్చుకుని చూడండి. ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. నెయ్యిలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్లు.. ఆహారం నుంచి పోషకాలనుగ్రహించడానికి దోహదపడతాయి. ❑

# వెరైటీ రుచులు

ఎన్నో తియ్యటి జ్ఞాపకాలను మిగిల్చిన ఈ ఏడాది..ఇవాల్టితో గతం ఖాతాలోకి చేరిపోతుంది. మరెన్నో ఆశల తాయిలాలు చుట్టి కొత్త సంవత్సరాన్ని కానుకగా పంపుతుంది. ఇకనేం.. ఆత్మీయులతో ఆనందాలు పంచుకోవడమే తరువాయి. రొటీన్‌గా చేసే వంటలకు ఈ పసందైన రుచులు చేర్చారనుకోండి.. 'వారెవా' అనాల్సిందే అంతా.

## షాహీ టుకడా

**కావలసిన పదార్థాలు :** బ్రెడ్ స్లైసులు-6, పాలు-4 కప్పులు, పంచదార-అరకప్పు, నెయ్యి-3 టేబుల్ స్పూన్లు, యాలకుల పొడి-పావుచెంచా, కుంకుమ పువ్వు-కొద్దిగా, బాదం, పిస్తా, జీడిపప్పు- అన్నీ కలిపి ఒక కప్పు.

**తయారీ :** బాదం, పిస్తా, జీడిపప్పులను నేతి వేయించి, కచ్చాపచ్చా దంచాలి. పంచదార పాకం తయారుచేసుకుని పక్కనుంచాలి. అడుగు భాగం మందంగా ఉన్న పాత్రలో పాలు పోసి మధ్యలో కలియ తిప్పుతూ మరిగించాలి. పాలు చిక్కబడిన తర్వాత, చెంచా పంచదార, యాలకుల పొడి, డ్రైఫ్రూట్స్ పలుకులు, కుంకుమ పువ్వు వేసి, ఇంకో రెండు నిమిషాలుంచి దించేయాలి. ఈ రబ్రీని కూడా పక్కనుంచాలి. బ్రెడ్ స్లైసుల అంచులను తీసేసి, ఒక్కో బ్రెడ్‌ను రెండు ముక్కలుగా కట్ చేయాలి. వీటిని పెనం మీద నేతితో గోల్డెన్ బ్రౌన్ రంగు వచ్చే వరకూ వేయించి, పంచదార పాకంలో



ముంచి తీయాలి. వడ్డించేటప్పుడు ఆ స్లైసుల మీద తగినంత రబ్రీ వేస్తే సరిపోతుంది. ఈ షాహీ టుకడాలు చిన్నా పెద్దా అందరికీ నచ్చేస్తాయి.

## వెజ్ బల్ ఫ్రైజీ

**కావలసిన పదార్థాలు :** బేబీ కార్న్-5, ఉల్లిపాయలు-2, క్యారెట్, ఆకుపచ్చ, ఎరుపు, పసుపు-3 రంగుల క్యాప్సికంలు-అన్నీ ఒకటి చొప్పున, బీన్స్-8, బఠాణీలు-అర కప్పు, పచ్చిమిర్చి-3, వెన్న-2 టేబుల్ స్పూన్లు, ఉప్పు - తగినంత, జీలకర్ర, మెంతి ఆకు పొడి, కారం, ధనియాల పొడి-చెంచా చొప్పున, టొమాటోలు-4, గరం మసాలా, మిరియాల పొడి-అర చెంచా చొప్పున, పసుపు-పావు చెంచా, టొమాటో సాస్-2 చెంచాలు, లవంగాలు-4, వెల్లుల్లి రెబ్బలు-3, అల్లం-అంగుళం ముక్క, నూనె-2 టేబుల్ స్పూన్లు, కొత్తిమీర తరుగు-చారెడు.



**తయారీ :.** కూరగాయలను కడిగి ముక్కలుగా కోయాలి. కడాయిలో కాస్త నెయ్యి వేసి బీన్స్, క్యారెట్, టొమాటో, బఠాణీలు, బేబీ కార్న్‌లను వేయించాలి. అవి కాస్త వేగాక మూడు రకాల క్యాప్సికంలు, ఉప్పు వేసి వేయించి, తీయాలి. అడుగు భాగం మందంగా ఉన్న పాత్రలో నూనె వేసి జీలకర్ర, మెంతి ఆకు పొడి, లవంగాలు, అల్లం, పచ్చిమిర్చి తరుగు, ఉల్లిపాయ ముక్కలను గోధుమ రంగు వచ్చే వరకూ వేయించాలి. కారం, ఉప్పు పసుపు, ధనియాల పొడి వేసి కలియ తిప్పి సన్న సెగ మీద ఉంచాలి. కూరగాయలు ఉడికాయనుకున్నాక గరం మసాలా, మిరియాల పొడి, టొమాటో సాస్ వేసి కలియబెట్టి ఇంకో రెండు నిమిషాలుంచాలి. చివర్లో కొత్తిమీర తరుగు వేసి దించేయాలి. అంతే వహ్వా అనిపించే వెజ్ జల్‌ఫ్రైజీ సిద్ధం.

## చీజ్ బాల్స్

**కావలసిన పదార్థాలు :** బంగాళదుంపలు-5, పచ్చిమిర్చి-4, కత్తిమీర తరుగు-కప్పు, ధనియాల పొడి, కారం, గరం మసాలా, ఛాట్ మసాలా, పిజ్జా మిక్స్-చెంచా చొప్పున, ఉప్పు- తగినంత, మిరి యాల పొడి- అర చెంచా, మైదాపిండి-2 టేబుల్ స్పూన్లు, బ్రెడ్ పడి-2 కప్పులు, చీజ్-200 గ్రాములు, నూనె- వేయించేందుకు సరిపడా.

**తయారీ :** బంగాళదుంపలను ఉడికించి, పొట్టు తీసి మెత్తగా మెదపాలి. అందులో పచ్చిమిర్చి ముక్కలు, కొత్తిమీర తరుగు, ధనియాల పొడి, కారం, గరం మసాలా, ఉప్పు, ఛాట్ మసాలా, పిజ్జా మిక్స్, మిరి యాల పొడి, మైదాపిండి, సగం బ్రెడ్ పొడి వేసి కలపాలి. కొంత చీజ్‌ను తురిమి అందులో వేసి, మిగిలిన చీజ్‌ను చిన్ని ముక్కలుగా కట్ చేయాలి. బంగాళదుంప మిశ్రమాన్ని చిన్న ఉండలుగా చేయాలి. ఒక్కోదాన్నీ అం`చేయంత రొట్టె చేసి.. మద్యలో చీజ్ ముక్క ఉంచి, అంచు లను కప్పేయాలి. గుండ్రంగా బాల్‌లా వస్తుంది. వీటిని మిగిలిన బ్రెడ్ పొడిలో ముంచి తీసి, కాగుతున్న నూనెలో వేయించాలి. అంతే ఘుమఘుమలాడే చీజ్ బాల్ రెడీ.



## ఫేమర్

**కావలసిన పదార్థాలు :** మైదాపిండి-2 కప్పులు, నెయ్యి - కప్పు, పంచదార-కప్పు, చల్లటి పాలు -ముప్పావు కప్పు, బాదం, పిస్తా, జీడిపప్పు పలుకులు - ఆరెడు, యాలకుల పొడి-పావు చెంచా, నిమ్మరసం-చెంచా, నూనె- వేయించేందుకు సరిపడా.

**తయారీ :** ముందుగా పంచదారలో పావు కప్పు నీళ్లు పోసి పాకం తయారుచేయాలి. అందులో యాలకుల పొడి వేసి పక్కనుంచాలి. ఒక పాత్రలో నెయ్యి వేసి, ఐసు ముక్కతో పదే పదే కలియబెట్టాలి. దాంతో తెల్లటి పిండిలా తయారవుతుంది. చిన్నగా అరిగిన ఐసును పడేయాలి. అందులో



మైదాపిండి, పాలు, కొన్ని నీళ్లు పోసి ఉండలు కట్టకుండా బాగా కలపాలి. దానికి నిమ్మరసం జతచేసి మళ్లీ మళ్లీ బీట్ చేయాలి. పిండి జారుగా ఉండాలి. వెడల్పయిన సాస్‌ప్యాన్‌లో నూనె కాగనిచ్చి, చారు గరిటెతో కాస్త పిండిని మధ్యలో వేయాలి. అది చుట్టూ అంచులకు వెళ్లిపోతుంది. అలా కొద్దికొద్దిగా పిండిని మళ్లీ మళ్లీ వేయాలి. ప్రతిసారీ పిండి అంచులకు వెళ్తే మధ్యలో ఖాళీ ఉన్న ఫేవర్ తయారవుతుంది. అది బంగారు రంగులోకి మారాక తీయాలి. తక్కిన పిండితోనూ ఇలాగే చేయాలి.బోలుబోలుగా ఉన్న ఫేవర్ల మీద పంచదార సిరప్‌ను పోసి, డ్రైఫ్రూట్స్ పలుకులు చల్లాలి. అంతే ఆ అద్భుత రుచిని ఆస్వాదించడమే తరువాయి. ❑

# పెద్దలు జాగ్రత్త

చలివేళ.. ఇంట్లో పసిపిల్లలు ఉంటే ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటాం? వృద్ధులనీ అంతే సంరక్షించుకోవాలి. లేదంటే.. అనారోగ్యాలు పొంచి ఉంటాయి. కాబట్టి...

అసలే చలి పెరిగిపోతుంది. శీతగాలులకు కీళ్లనొప్పులు, అజీర్తి, జలుబు, దగ్గువంటివి పెద్దవాళ్లని ఇబ్బంది పెడతాయి. గాలిలోని చెమ్మదనం శ్వాస సంబంధిత సమస్యలను తెచ్చిపెడతాయి. వాటిని దూరంగా ఉంచడానికి వారి గది వెచ్చగా ఉండేలా చూడాలి. పొడిగా, తేలిక, వదులుగా ఉండే వస్త్రాలతోపాటు స్వెటర్ ధరించేలా చూడాలి. తడిలోకి వీలైనంత వరకూ వారిని వెళ్లనివ్వొద్దు.

**ఉత్సాహంగా ...** చల్లదనానికి స్తబ్ధుగా ఉండటం సాధారణమే. అలాగని వాళ్లనలా వదిలేయొద్దు. ఉత్సాహంగా ఉండేలా చూడాలి. వాళ్లకి నచ్చిన పాటలు వినిపించడం, పుస్తకాలు తెచ్చివ్వడం వంటివి చేయాలి. చాదస్తమని చాలామంది వారితో మాట కలపడానికి ఇష్టపడరు. కానీ ఆ ఒంటరితనం వారికి కుంగుబాటును తేగలదు. సరదాగా దగ్గర కూర్చొని కబుర్లు చెప్పండి. వాళ్ల అనుభవాలను తెలుసుకోండి. వాళ్లతో కలిసి చిన్నచిన్న వ్యాయామాలు చేస్తే ఇంకా మంచిది. మనసు, శరీరం ఉత్సాహంగా మారతాయి. శరీరానికి రక్తప్రసరణ బాగా జరిగి ఆక్సిజన్ స్థాయులు మెరుగవుతాయి. ఈ కాలంలో వచ్చే ఆందోళన, ఒత్తిడి వంటివీ దూరమవుతాయి.



**ఆహారంగా...** వృద్ధులకు వేడివేడిగా తాజా ఆహారాన్నే అందించాలి. తేలికగా జీర్ణమయ్యేలా సూపులు, రసం, పెరుగు వంటివి పెడితే మేలు. ఇవి శరీర ఉష్ణోగ్రత తగ్గకుండా చూస్తాయి. అలాగే మసాలాలు, కారానికి దూరంగా ఉండాలి. చలి ఎక్కువగా ఉంటే దాహమనిపించదు.కానీ గోరువెచ్చని నీరు కనీసం 2 లీటర్లు అయినా తీసుకునేలా చూడాలి. దీంతో డీహైడ్రేషన్ ప్రమాదం ఉండదు. సీజనల్ పండ్లు.. నారింజ, కమలా వంటివి ఇవ్వాలి. వీటి ద్వారా సి విటమిన్ పుష్కలంగా అంది వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. ఉదయం కొంత సమయం ఎండలో కూర్చోమనండి. డి విటమిన్ అంది ఎముకలు, కీళ్ల ఆరోగ్యంగా ఉంటాయి. ❑


## చెలి చిట్కా



వాడేసిన బ్యాగులను బూట్లు, జిమ్ బ్యాగుల్లో వేసి పెడితే దుర్గంధాన్ని పీల్చుకుంటాయి. ❑


## ముగ్గులకు ఆహ్వానం

17చుక్కలు
7 వరుసలు
7 సరి చుక్కలు





కాసర సింధూరెడ్డి
జంగారెడ్డి గూడెం



17 చుక్కలు
1 వరకు
సరి చుక్కలు



ఎం. ధనలక్ష్మి
నెల్లూరు

మా చిరునామా: ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.
మెయిల్: cheli@vaartha.com




# పంత్ రీ ఎంట్రీ, కెప్టెన్ రోహిత్.. టి20 ప్రపంచకప్ 2024 జట్టు ఇదేనా!

**న్యూఢిల్లీ:** వెస్టిండీస్, అమెరికా వేదికగా జూన్1 నుంచి టీ20 ప్రపంచకప్ జరగనున్న విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను ఐసిసి విడుదల చేసింది. మొత్తం అయిదు వేదికల్లో టోర్నీ జరగనుంది. 20 జట్లు పాల్గొనే ఈ టోర్నీలో మొత్తం ఐదేసి జట్లతో 4 గ్రూపులుగా విభజించారు. భారత్, పాకిస్తాన్ జట్లు గ్రూప్ ఎ లో ఉన్నాయి. ఇక ప్రపంచకప్ 2024 తొలి మ్యాచ్ జూన్ 1న అమెరికా, కెనడా మధ్య జరగనుంది. టీమిండియా జూన్ 5న ఐర్లాండ్‌తో జరిగే మ్యాచ్‌తో టోర్నీని ఆరంభించనుంది. ఇక ప్రపంచకప్ కోసం సుమారు ఆరు నెలల సమయం ఉంది. కానీ ప్రపంచకప్‌లో ఆడబోయే జట్టుపై ఇప్పటికే అంచనాలు మొదలయ్యాయి.

ఈ టోర్నీ ద్వారా అయినా పదేళ్లుగా ఐసిసి ట్రోఫీ కోసం కొనసాగుతున్న నిరీక్షణకు తెరదించాలని భారత ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. అయితే జట్టులో ఎవరెవర్ని ఎంపిక చేస్తారు అనే విషయాలపై భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. 2022లో జరిగిన టీ20 ప్రపంచకప్‌లో ఇంగ్లాండ్‌తో సెమీ ఫైనల్ మ్యాచ్ ఆడిన తర్వాత కెప్టెన్ రోహిత్ శర్మ ఒక్క టీ20 మ్యాచ్ కూడా ఆడలేదు. ఈ యేడాది జరిగే టీ20 ప్రపంచకప్‌లో అతడు కెప్టెన్‌గా ఉండనున్నట్లు తెలుస్తోంది. విరాట్ కోహ్లీనీ సైతం ఈ టోర్నీకి ఎంపిక చేస్తారనే వార్తలు వినిపిస్తున్నాయి. అదే జరిగితే అతడు వన్‌డౌన్‌లో బ్యాటింగ్‌కు రానున్నాడు. ఇక యేడాది క్రితం రోడ్డు ప్రమాదానికి గురైన రిషబ్ పంత్ ఈ టోర్నీ ద్వారా టీమిండియాలో రీ ఎంట్రీ ఇచ్చే అవకాశం ఉంది. 2022 డిసెంబర్‌లో రోడ్డుప్రమాదానికి గురైన రిషబ్‌పంత్ అప్పటి నుంచి మైదానంలో అడుగుపెట్టలేదు. ఈ యేడాది మార్చిలో జరగనున్న ఐపిఎల్ 2024 ద్వారా అతడు గ్రౌండ్‌లోకి రీఎంట్రీ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఈ టోర్నీలో అతడు రాణిస్తే టీ20 ప్రపంచకప్ జట్టులో చోటు దక్కించుకోవడం ఖాయమే. ఇదే జరిగితే ప్రస్తుతం రెండో ప్రత్యామ్నాయ వికెట్ కీపర్‌గా ఉన్న జితేశ్ శర్మకు చోటు దక్కడం కష్టమే. రిషబ్‌పంత్ ఉంటే రెండో ప్రాధాన్య వికెట్ కీపర్‌గా ఇషాన్ కిషన్ జట్టులోకి వస్తాడు. దీంతో సంజూ శాంసన్‌కు కూడా నిరాశే మిగిలే అవకాశం ఉంది. టీ20 ప్రపంచకప్ కోసం భారత జట్టు అంచనా: రోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లి, శుభమన్‌గిల్, యశస్వి జైశ్వాల్, సూర్యకుమార్ యాదవ్, రిషబ్‌పంత్, ఇషాన్ కిషన్, రింకూసింగ్, హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, కుల్‌దీప్ యాదవ్, రవి బిష్ణోయ్, మహ్మద్ సిరాజ్, జస్‌ప్రీత్ బుమ్రా, అర్షదీప్‌సింగ్.

# ఐపిఎల్ 2024: వేలం తర్వాత పవర్‌ఫుల్‌గా సన్‌రైజర్స్ హైదరాబాద్

## తుది జట్టు అంచనా ఇదే!




**ముంబయి:** ఐపిఎల్ 2024 వేలంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ దూకుడుగా వ్యవహరించింది. తమకు కావాల్సిన ఆటగాళ్లపై కోట్లు కుమ్మరించింది. దుబాయ్ వేదికగా గత నెలలో జరిగిన ఈ మినీ వేలంలో రూ.34 కోట్ల ప్రైజ్‌మనీతో బరిలోకి దిగిన సన్‌రైజర్స్ జట్టు బలహీనతలను అధిగమించే ప్రయత్నం చేసింది. హెడ్ కోచ్ డానియల్ వెటోరి, స్పిన్ కోచ్ ముత్తయ్య మురళీధరన్, టీమ్ ఓనర్ కావ్య మారన్‌తో కూడిన సన్‌రైజర్స్ ఆక్షన్ టీమ్ వేలంలో చాకచక్యంగా వ్యవహరించింది. అయితే మరోసారి విదేశీ ఆటగాళ్లపైనే ఆరెంజ్ ఆర్మీ కోట్ల రూపాయలను ఇన్వెస్ట్ చేసింది. వరల్డ్‌కప్ విజేత ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్‌ను రూ.20.50 కోట్ల రికార్డ్ ధరకు కొనుగోలు చేసింది. అతనికే సన్‌రైజర్స్ హైదరాబాద్ పగ్గాలు అప్పగించే అవకాశం ఉంది. అతి త్వరలోనే ఈ ప్రకటన రానుంది. వరల్డ్ కప్ ఫైనల్లో శతక్కొట్టిన ఆసీస్ బిగ్ మ్యాచ్ ప్లేయర్ ట్రావిస్ హెడ్‌ను రూ.6.80 కోట్లకు తీసుకున్న సన్‌రైజర్స్ మాజీ వరల్డ్ నెంబర్ వన్ టీ20 బౌలర్ వానిందు హసరంగాను కోటిన్నరకు కొనుగోలు చేసింది. దేశవాళీ ప్లేయర్లలో జయదేవ్ ఉనాద్కత్, ఆకాశ్‌సింగ్, సుబ్రమణ్యన్‌లను తీసుకుంది. మరోసారి తెలుగు ప్లేయర్లకు మొండి చెయ్యి చూపించింది. జట్టు నిండా వరల్డ్ క్లాస్ ప్లేయర్లు ఉన్నా స్వదేశీ ఆటగాళ్ల రాణించడంపైనే సన్‌రైజర్స్ హైదరాబాద్ విజయావకాశాలు ఆధారపడి ఉన్నాయి. విదేశీ ఆటగాళ్లలో నలుగురికి మాత్రమే ఆడే అవకాశం ఉన్నా నేపథ్యంలో దేశవాళీ స్టార్లు చెలరేగితేనే సన్‌రైజర్స్‌కు తిరుగుండదు. గత మూడు సీజన్లలో సన్‌రైజర్స్ తీవ్రంగా నిరాశపరిచింది. ఈ క్రమంలోనే జట్టును పూర్తిగా ప్రక్షాళన చేసిన ఆరెంజ్ ఆర్మీ కొత్తకోచ్, సరికొత్త టీమ్‌తో సత్తా చాటేందుకు సిద్ధమవుతోంది. లెఫ్ట్‌రైట్ కాంబినేషన్‌తో ఓపెనర్లుగా మయాంక్ అగర్వాల్, ట్రావిస్ హెడ్ బరిలోకి దిగనున్నారు. డేవిడ్ వార్నర్, జానీ బెయిర్ స్టో తర్వాత ఆ స్థాయిలో సన్‌రైజర్స్ ఓపెనర్లు రాణించలేదు. మయాంక్ అగర్వాల్, అభిషేక్ శర్మలు ఒకటి రెండు ఇన్నింగ్స్‌ల్లో పర్వాలే దనిపించినా నిలకడగా రాణించలేకపోయారు. ఈ క్రమంలోనే సన్‌రైజర్స్ స్పెషలిస్ట్ టాపార్డర్ బ్యాటర్ అయిన ట్రావిస్ హెడ్‌ను తీసుకుంది.

మిడిలార్డర్‌లో రాహుల్ త్రిపాఠి, ఎయిడెన్ మార్క్‌రమ్, హెన్రీచ్ క్లాసెస్ బరిలోకి దిగనున్నారు. రాహుల్ త్రిపాఠి తన స్థాయికి తగ్గ ప్రదర్శన కనబరిస్తే సన్‌రైజర్స్‌కు తిరుగుండదు. మార్క్‌రమ్, హెన్రీచ్ క్లాసెస్‌సూపర్ ఫామ్‌లో ఉన్నారు. ఎక్స్‌ట్రా ఓవర్‌సీస్ పేసర్‌ను తీసుకోవాలనుకుంటే మార్క్‌రమ్, ట్రావిస్‌హెడ్‌లో ఒకరు బెంచ్‌కు పరిమితం కావాల్సి ఉంటుంది. ఆరోస్థానంలో బిగ్ హిట్టర్ అయిన అబ్దుల్ సమద్‌లేదా ఉపేంద్రయాదవ్‌లో ఒకరు బరిలోకి దిగనున్నారు. స్పిన్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ ఆడనుండగా అతనికి షెహబాజ్ అహ్మద్ నుంచి పోటీ ఉండనుంది. పేసర్లుగా ప్యాట్ కమిన్స్‌తో పాటు ఉమ్రాన్ మాలిక్, టీ నటరాజన్, భువనేశ్వర్‌కుమార్‌బరిలోకి దిగనున్నారు. మార్కో జాన్సెన్‌ను తుది జట్టులోకి తీసుకుంటే నటరాజన్, ఉమ్రాన్ మాలిక్‌లో ఒకరు బెంచ్‌కే పరిమితం అవుతారు.

**సన్‌రైజర్స్ హైదరాబాద్ తుది జట్టు**

మయాంక్ అగర్వాల్, ట్రావిస్ హెడ్, రాహుల్ త్రిపాఠి, ఎయిడెన్ మార్క్‌రమ్, హెన్రీచ్ క్లాసెస్, అబ్దుల్ సమద్, ఉపేంద్ర యాదవ్, ప్యాట్ కమిన్స్, వాషింగ్టన్ సుందర్, హెహబాజ్ అహ్మద్, ఉమ్రాన్ మాలిక్, టీ నటరాజన్, భువనేశ్వర్‌కుమార్‌కుమార్.

**సన్‌రైజర్స్ హైదరాబాద్ పూర్తి జట్టు**

అబ్దుల్ సమద్, ఎయిడెన్ మార్క్‌రమ్, రాహుల్ త్రిపాఠి, గ్లేన్ ఫిలిప్స్, హెన్రీచ్ క్లాసెస్, మయాంక్ అగర్వాల్, అన్‌మోల్ ప్రీతీసింగ్ ఉపేంద్ర సింగ్ యాదవ్, నితీస్‌కుమార్ రెడ్డి, షెహబాజ్ అహ్మద్, అభిషేక్ శర్మ, మార్కో జాన్సెన్, వాషింగ్టన్ సుందర్, సన్వీర్ సింగ్, భువనేశ్వర్ కుమార్, టీ నటరాజన్, మయాంక్ మార్కండే, ఉమ్రాన్ మాలిక్, ఫజలక్ ఫరూఖీ, ట్రావిస్ హెడ్, వానిందు హసరంగా, ప్యాట్ కమిన్స్, జయదేవ్ ఉనాద్కత్, ఆకాశ్‌సింగ్, జాథవెద్ సుబ్రమణ్యన్ లు ఉన్నారు.

# చివరి టెస్టులో డేవిడ్ వార్నర్ భావోద్వేగం

## ఘనంగా వీడ్కోలు పలికిన ఫ్యాన్స్




**సిడ్నీ:** ఆస్ట్రేలియా విధ్వంసకర ఓపెనర్ డేవిడ్ వార్నర్ టెస్టు కెరీర్ ఇవాళ్టితో ముగిసింది. సిడ్నీ వేదికగా పాకిస్తాన్‌తో మూడో టెస్టులో విజయంతో డేవిడ్ వార్నర్ తన అంతర్జాతీయ టెస్టు క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. తన చివరి ఇన్నింగ్స్‌లో వార్నర్ హాఫ్ సెంచరీతో మెరిసాడు. 57 పరుగులు చేసిన అనంతరం నిష్క్రమించాడు. అయితే అప్పటికే ఆస్ట్రేలియా విజయం ఖరారైపోయింది. ఈ మ్యాచ్ విజయంతో ఆస్ట్రేలియా జట్టు పాకిస్తాన్‌తో జరిగిన టెస్టు సిరీస్‌ను 3,0తో క్లీన్ స్వీప్ చేసింది. అంతకుముందు టెస్టు కెరీర్‌లో చివరిసారి బ్యాటింగ్‌కు వెళ్లిన సందర్భంగా ఫ్యాన్స్ నుంచి స్టాండింగ్ ఒవేషన్ లభించింది. పాకిస్థాన్ ప్లేయర్లు సైతం గార్డ్ ఆఫ్ హానర్ ఇచ్చారు. ఈ మ్యాచ్‌లో 130 పరుగుల లక్ష్యంతో ఆస్ట్రేలియా బరిలోకి దిగగా డేవిడ్ వార్నర్ 57 పరుగులు చేశాడు. విజయానికి మరో 11 పరుగుల దూరంలో ఉండగా సాజిద్ బౌలింగ్‌లో వార్నర్ ఎల్బీ డబ్ల్యుగా ఔట్ అయ్యాడు. టెస్టు జెర్సీ ధరించి చివరిసారిగా డగౌట్ వైపు వెళుతున్న ఈ లెఫ్ట్ హ్యాండర్‌కు స్టేడియంలోని ఫాన్స్ స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా హెల్మెట్‌ను ముద్దాడుతూ డగౌట్ వైపు వెళ్లాడు వార్నర్. ఈ క్రమంలో ఓ యంగ్ ఫ్యాన్‌కు హెల్మెట్, గ్లౌజ్‌లు బహుమతిగా ఇచ్చాడు. మ్యాచ్ తర్వాత డేవిడ్ వార్నర్ భావోద్వేగానికి గురయ్యాడు. కుటుంబంతో కలిసి మైదానంలో గడిపాడు. మ్యాచ్ తర్వాత మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యాడు. పాకిస్థాన్ ఆటగాళ్లు సంతకం చేసిన జెర్సీని పాక్ జట్టు కెప్టెన్ షాన్ మసూద్ డేవిడ్ వార్నర్‌కు బహుమతిగా ఇచ్చాడు. వార్నర్ వీడ్కోలు సందర్భంగా సిడ్నీ స్టేడియంలో ఓ అనూహ్య సంఘటన చోటు చేసుకుంది. స్టాండ్స్‌లో ఉన్న ఫ్యాన్స్‌ను మైదానంలోకి అనుమతి ఇచ్చారు. పాకిస్తాన్‌తో జరిగిగిన టెస్టు సిరీస్‌ను ఆస్ట్రేలియా 3,0తో సొంతం చేసుకుంది. మూడో మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో పాకిస్తాన్ 313 పరుగులకు ఆలౌట్ అయింది. ఆ తర్వాత ఆస్ట్రేలియా 299 రన్స్ చేసింది. రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేసిన పాక్ 115 పరుగులకు కుప్పకూలింది. దీంతో ఆస్ట్రేలియా ముందు 130 పరుగుల లక్ష్యాన్ని నిలిపింది. స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా డేవిడ్ వార్నర్, మార్నస్ లబుషేన్‌తో రాణించడంతో 2 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేధించింది. ఇక టెస్టులు, వన్డేలకు వీడ్కోలు పలికిన డేవిడ్ వార్నర్ ఇకపై టీ20 మ్యాచ్‌లు ఆడనున్నాడు. ప్రపంచవ్యాప్తంగా ఇతర లీగుల్లో ఆడతానని ఇదివరకే ప్రకటించాడు.

# ఆ ఖాతాలపై కనీస నిల్వ ఛార్జీలొద్దు: ఆర్‌బిఐ ఆదేశం




**న్యూఢిల్లీ, జనవరి 6:** బ్యాంకు ఖాతాల్లో మినిమమ్ బ్యాలెన్స్‌కు సంబంధించి రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) కీలక నిర్ణయం తీసుకుంది. గడచిన రెండేళ్లలో ఎలాంటి లావా దేవీలూ జరపని ఖాతాల విషయంలో మినిమమ్ బ్యాలెన్స్ లేదన్న కారణంతో ఛార్జీలు విధించొద్దని బ్యాంకులకు స్పష్టం చేసింది. విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నగదు బదిలీ కోసం తెరచిన ఖాతాలు రెండేళ్లకు మించి వాడుకలో లేనప్పటికీ, వాటిని నిరుపయోగంగా లేని ఖాతాలుగా గుర్తించకూడదని సూచించింది. అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లను తగ్గించడంలో భాగంగా ఇటీవల ఆర్‌బిఐ ఈ సర్క్యులర్ జారీచేసింది. ఏప్రిల్ 1 నుంచి ఈ నిబంధనలు అమల్లోకి రానున్నాయి. ఆర్‌బిఐ కొత్త నిబంధనల ప్రకారం, వాడుకలో లేని ఖాతాలు నిరుపయోగంగా మారుతున్నాయన్న విషయాన్ని బ్యాంకు లు ఎస్సెమ్మెస్, లెటర్, లేదా ఇ-మెయిల్ రూపంలో ఖాతాదారులకు తెలియచేయాలి. ఒకవేళ ఖాతాదారులు అందుబాటులో లేని పక్షంలో నామినీకి ఆ సమాచారాన్ని చేరవేయాలని బ్యాంకులకు ఆర్‌బిఐ వెల్లడించింది. ఆర్‌బిఐ తాజా నివేదిక ప్రకారం బ్యాం కుల్లో ఎవరూ క్లెయి మ్ చేయని డిపాజిట్లు పెరుగుతున్నాయి. 2023 మార్చి నాటికి ఈ తరహా డిపాజిట్లు రూ.42,272 కోట్లుగా ఉన్నాయి. అంతకుముందు యేడాది ఈ మొత్తం రూ.32,934 కోట్లుగా ఉంది. అంటే 28 శాతం మేర అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లు పెరిగాయి. క్లెయిమ్ చేసుకోకుండా ఉన్న ఈ తరహా డిపాజిట్లను వారసులు లేదా హక్కుదార్లు గుర్తించేందుకు వీలుగా యుడిజిఎం పేరిట ఓ కేంద్రీకృత వెబ్ పోర్టల్‌ను ఆర్‌బిఐ అందుబాటులోకి తెచ్చింది. ఒకవేళ 10 యేళ్లు అంతకంటే ఎక్కువ కాలం పాటు ఏదైనా ఖాతాలో డిపాజిట్ అన్‌క్లెయిమ్డ్‌గా ఉంటేనే దానిని 'డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్' ఫండ్ పథకానికి బదిలీ చేయాలి.

# కొత్త బడ్జెట్లో 4 పన్ను ప్రయోజనాలు ఉండాల్సిందే!





**న్యూఢిల్లీ, జనవరి 6:** కొత్త యేడాదిలో ప్రతి యేటా మాదిరిగానే కేంద్ర ప్రభుత్వం వార్షిక బడ్జెట్ ప్రవేశపెడుతుంది. మరోపక్క ఎన్నికలు సైతం దగ్గరపడుతున్న వేళ పన్ను చెల్లింపుదారుల్లో సైతం కొత్త ప్రకటనల గురించి ఆశలు చిగురిస్తున్నాయి. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2024-25 మధ్యంతర బడ్జెట్‌ను ఫిబ్రవరి 1, 2024న సమర్పించనున్నారు. అయితే ప్రధాన ప్రకటనలు లోక్‌సభ ఎన్నికల తర్వాతే ఉండొచ్చని నిపుణులు భావిస్తున్నారు. అయితే దీర్ఘకాలిక ఆందోళనలను పరిష్కరించడానికి, భవిష్యత్ ఆర్థిక వృద్ధికి వేదికను ఏర్పాటు చేయడానికి అవకాశాన్ని అందిస్తుందని, ఆర్థిక క్రమశిక్షణకు ప్రాధాన్యతనిస్తుందని క్లియర్‌టాక్స్ సిఇఒ అర్చిత్ గుప్తా పేర్కొన్నారు. మెడిసిన్ ఇన్సూరెన్స్ ప్రీమియంల కోసం సెక్షన్ 80డి కింద తగ్గింపు పరిమితిని వ్యక్తులకు రూ.25వేల నుంచి 50వేలకి, సీనియర్ సిటిజన్‌లకు రూ.50వేల నుంచి రూ.75వేలకి పెంచాలి. ద్రవ్యోల్బణంతో పాటు మార్కెట్లో పెరుగుతున్న వైద్య ఖర్చుల సమయంలో ప్రజలు ఎక్కువ తగ్గింపులను కోరుకుంటున్నారు. పైగా ప్రయోజనాలను పొడిగించడం వల్ల ఆరోగ్య సంరక్షణకు సమానమైన ప్రాప్యతను ప్రోత్సహిస్తుందని అర్చిత్ గుప్తా అన్నారు. ప్రస్తుతం రూ.50 లక్షలకు మించిన ఆస్తి కొనుగోళ్లపై ఒకశాతం టిడిఎస్ తీసివేయబడుతుంది. ఈ ప్రక్రియ రెసిడెంట్ అమ్మకందారులకు నేరుగా ఉన్నప్పటికీ, నాన్-రెసిడెంట్ ఇండియన్ విక్రేతలకు ఇది మరింత క్లిష్టంగా మారుతుందని కూడా తెలిపారు. ప్రస్తుత మూలధన లాభాల పన్ను విధానం సంక్లిష్టత పెట్టుబడిదారులకు సవాళ్లను కలిగిస్తుంది. అసెట్ క్యాటగిరీలు, హోల్డింగ్ పీరియడ్‌లు, పన్ను రేట్లు, నివాస స్థితి వంటి అనేక అంశాలను పరిగణించాలి. ప్రభుత్వం లిస్టెడ్, అన్‌లిస్టెడ్‌సెక్యూరిటీలకు పన్ను ప్రక్రియను ఏకీకృతం చేయాలని, ఇండెక్సేషన్ నిబంధనలను సులభతరం చేయాలని ఆయన అన్నారు.

# మధ్యంతర బడ్జెట్‌కి కేంద్రం కసరత్తులు

**న్యూఢిల్లీ, జనవరి 6:** దేశంలో దాదాపు సార్వత్రిక ఎన్నికల హడావుడి మొద లైంది. ఈ సమయంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2024 ఫిబ్రవరి 1న మధ్యం తర బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతున్నారు. ఈ బడ్జెట్‌లో పెద్దగా ప్రజలను ప్రభావితం చేసే ప్రకటనలు ఉండే అవకాశం లేదు. అయితే సాధారణ ఎన్నికలు సమీపం లో వస్తుండగా, అందరి దృష్టి ఈ బడ్జెట్‌వైపు మళ్లిం ది. ఇంతకీ మధ్యంతర బడ్జెట్ అంటే ఏంటి? పూర్తి బడ్జెట్‌కి దీనికి తేడా ఏంటి? అని తెలుసుకుందాం. ఎన్నికలు జరుగుతున్నప్పుడు, లేదా కొత్త ప్రభుత్వం అధికారం చేపట్టబోతున్నప్పుడు ప్రవేశపెట్టే టెంపరరీ ఫైనాన్షియల్ ప్లాన్‌ని మధ్యంతర బడ్జెట్ అంటారు. కొత్త సమగ్ర బడ్జెట్‌ను రూపొందించే వరకు ప్రభుత్వ వ్యయ అవసరాలను తీర్చడానికి ఇది ఉపయోగపడు తుంది. ఈ బడ్జెట్ మార్చి 31 ఆర్థిక సంవత్సరం ముగిసే వరకు చెల్లుబాటులో ఉంటుంది. మధ్యంతర బడ్జెట్‌లో రాబోయే ఆర్థిక సంవత్సరానికి సంబంధిం చిన ఖర్చులు,రాబడులు, ఆర్థికలోటు, ఆర్థిక పనితీరు, అంచనాలు ఉంటాయి. ఎన్నికల కమిషన్ ప్రవర్తనా నియమావళి ప్రకారం, ఓటర్లను ప్రభావితం చేయకుం డా ఉండేందుకు ఎలాంటి ప్రధాన పాలసీ అనౌన్స్ మెంట్‌లు ఇందులో చేర్చకూడదు. మధ్యంతర బడ్జెట్ తో పాటు ఆర్థిక సర్వేను సమర్పించడానికి అధికారంలో ఉన్న ప్రభుత్వానికి అను మతి ఉండదు. సాధారణ ఎన్నికలకు ముందు జీతాలు, కొనసాగుతున్న ఖర్చులు వంటి ముఖ్యమైన ప్రభుత్వ ఖర్చులను తీర్చడా నికి, పార్లమెంట్ మధ్యంతర బడ్జెట్ ద్వారా ఓటిం గ్ ఆన్ అకౌంట్‌ను పాస్ చేస్తుంది. దీన్ని చర్చ లేకుండా ఆమోదిస్తారు.

# నిధుల వేటలో ఫిన్‌టెక్ మొబిక్విక్




**ముంబై, జనవరి 6:** యూపిఐ చెల్లింపుల వ్యాపారంలో ఉన్న ఫిన్‌టెక్ యూనికార్న్ మొబిక్విక్ తన రాబోయే ఐపిఒలో తాజా ఈక్విటీ షేర్ల జారీ చేయాలని నిర్ణయించింది. దీని ద్వారా మార్కెట్ల నుంచి రూ.880 కోట్లు సమీ కరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న స్టార్టప్ కంపెనీ ఇప్ప టికే దీనికి సంబంధించిన ప్రక్రియను పూర్తి చేసింది. ఈ ఐపిఒలో ఎలాంటి ఆఫర్ ఫర్ సేల్ ఉండబోదని కంపెనీ వెల్లడించింది. పేమెంట్స్ కంపెనీ నిర్ణయం ప్రకారం మార్కెట్ రెగ్యులేటర్ సెబి వద్ద డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ (డిఆర్‌హెచ్‌పి)ని ఫైల్ చేయనుంది. ఐపిఒ ఆఫర్‌లో సెబీకి రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ (ఆర్‌హెచ్‌పి) ఫైల్ చేసే ముందు కొంతమంది పెట్టుబడిదారులకు రూ.176 కోట్ల వరకు ప్రీ-ఐపిఒ ప్లేస్‌మెంట్ కూడా ఉంటుందని తెలుస్తోంది. వాస్తవానికి కంపెనీ జులై 2021లో సెబి వద్ద ఐపిఒ కోసం దరఖాస్తు చేసినప్పుడు మార్కెట్ల నుంచి రూ.1,900 కోట్లను సమీకరించాలని నిర్ణయించినట్లు ప్రకటించింది. అయితే ప్రస్తుతం మాత్రం దీనికి దాదాపు సగానికి కుదించింది. గతంలో ఐపిఒ మొత్తంలో రూ.400 కోట్లు ఆఫర్ ఫర్ సేల్ ఉన్నట్లు ప్రకటించిన విషయం విదితమే. కంపెనీ గత ఆర్థిక సంవత్సరం కంటే నష్టాలను తగ్గించుకుంటూ ఆర్థిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకుంటోంది. 2023లో స్టార్టప్ నికర నష్టం 2022లో రూ.128.1 కోట్ల నుంచి 35శాతం తగ్గి రూ.83.8 కోట్లకు తగ్గింది. ఇదే సమయంలో కంపెనీ ఖర్చులు సైతం తగ్గాయి. చెల్లింపు గేట్‌వే ఛార్జీలు, మొత్తం ఖర్చులకు అతిపెద్ద సహకారి. ఇవి గత ఆర్థిక సంవత్సరంలో రూ.227.6 కోట్ల నుంచి 31శాతం పడిపోయి రూ.156.6 కోట్లకు పడిపోయాయి. స్టార్టప్ నష్టాలు తగ్గినప్పటికీ, దాని ఆదాయం 2023లో దాదాపు ఫ్లాట్‌గా ఉంది.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.